శ్రీ

ఆంధ్రసాహిత్య పరిషత్పత్రిక

విశ్వావసు

ఆశ్వయుజ-పుష్యములు

సంపుటము ౫౪ సంచిక ౪-౫

దేశభాషలందు తెలుగు లెస్స.

Journal of the Telugu Academy

KAKINADA

Vol. 54 Parts 4-5

ఆంధ్ర సాహిత్య పరిషత్తు

వ్యవస్థాపకులు:

శ్రీ జయంతి రామయ్యగారు

ప్రతిష్ఠాపకులు:

శ్రీ శ్రీ శ్రీ రావు వేంకటకుమార మహీపతి సూర్యారావు బహద్దరువారు సి. బి. ఇ., డి. లిట్, పిఠాపురము మహారాజావారు

శ్రీ శ్రీ శ్రీ శ్రీ వేంకటగిరి మహారాజావారు

శ్రీ శ్రీ శ్రీ బొబ్బిలి మహారాజావారు

ఉద్ధారకులు:

శ్రీ రాజా వేంకటాద్రి అప్పారావు బహద్దరువారు,
జమీందారు, ఉయ్యూరు ఎస్టేటు

శ్రీ

ఆంధ్రసాహిత్య పరిషత్పత్రిక

విశ్వావసు ఆశ్వయుజ - పుష్యములు

సంపుటము 54: : : సంచికలు 4-5

సంపాదకుఁడు : శ్రీ కుందూరి ఈశ్వరదత్తు

విషయసూచిక

పుటలు

1. సంపాదకీయము. i-ii
2. లక్షణసార సంగ్రహము. లింగముగుంట తిమ్మకవి
   శ్రీ టేకుమళ్ల కామేశ్వరరావుగారు (సంపాదకుఁడు) 1-48
3. షట్స్థలల రగళె పాలకురికి సోమనాథుడు 49-55
   శ్రీ బండారు తమ్మయ్యగారు (సంపాదకుఁడు)
4. విజయనగర సామ్రాజ్యమును బరిపాలించిన కడపటిసంగమ వంశరాజులలోని ప్రౌఢ దేవరాయల కాలమందలి మతవాఙ్మయము వివాదములు-
   శ్రీ బి. శ్రీనివాసరావుగారు. (అనువాదకులు
   శ్రీ బండారు తమ్మయ్యగారు) 55-62
5. రాజరాజు నందంపూడి శాసనము (సంపాదకుఁడు)
   శ్రీ కుందూరి ఈశ్వరదత్తు 63-86

6. గ్రంథ సమీక్షలు–గ్రంథములు– i—xiii

1 సంక్రాంతి 2 గోడకూచి 3 కవిశిరోభూషణము
4 రమణీయము 5 వసుచరిత్రము 6 విజయనగర
సంస్థానము ఆంధ్రవాఙ్మయము 7 కుమార
సంభవము.

7. అనుబంధములు:

(1) సాహిత్య చింతామణి 113-118

(2) వాసవదత్తాపరిణయము 10?-116



కీ॥ శే॥ శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి

సంపాదకీయము.

భారతమహా ప్రధాని లాల్ బహదూర్-శాస్త్రి

నిర్యాణము

నిర్ధనుఁడై జనించి, నీతి నియమములకుఁగట్టువడి, నిర్మలహృదయుఁడై, దేశసేవానిరతుఁడై, భారతమహాప్రధాన పదవి నధిష్ఠించి, నిష్కళంక చిత్తుఁడై, భారతపాకిస్థాను దేశాలమధ్య ప్రభవించిన దుష్కరసమస్యా పరిష్కారమునకు నిశ్చితోద్యోగుఁడై నిర్యాణమును గాంచిన నిరాడంబర జీవికి, మా జోహార్లు.

పత్రికాప్రచురణము.

పత్రికాసంపాదకుని సామర్థ్యము-ముద్రాపకుల సహకారము, సాహిత్యవేత్తల సాహాయ్యము మూఁడునుగలసివచ్చినగాని పత్రికా నిర్వహణము దుర్లభము. పై మూఁడిటిలో నేది మృగ్యమైనను కష్టమే మూఁడును మృగ్యమైనచో వచ్చు ముప్పు చెప్పనలవి కాదు. సాహిత్య పత్రికల నిర్వహించుట యొకనితరముగాదు. తప్పులు కుప్పలుగాఁ బడుచున్నవి. క్షమాపణ.

లాల్ బహదూర్ శాస్త్రిగారి ప్రతికృతి ఫలకము అడిగినవెంటనే పంపించిన ఆంధ్రప్రభా పత్రికాసంపాదకులకు మా నమస్కృతి. అట్లే. మద్రాసుమెయిల్ పత్రికలోని మహాభారతమునుగూర్చి వ్రాసిన వ్యాసము కోరినవెంటనే పంపించినందులకు పత్రికాసంపాదకులకు నమస్కారములు.

FORM IV (See Rule 8)

Statement about ownership and other particulars about the journal Andhra Sahitya Parishat Patrika.

1. Place of publication	...	Ramaraopet, Kakinada.
2. Date of its publication	...	Bi-monthly
3. Printer's Name	...	J. Gopalam
Nationality	...	Indian. Republic Press
Address	...	Main Road, Kakinada.
4. Publisher's Name	...	Andhra Sahitya Parishat
Nationality	...	
Address	...	Ramaraopet, Kakinada.
5. Editor's Name	...	K. Iswaradutt
Nationality	...	Indian
Address	...	Gandhinagar, Kakinada.
6. Name and addresses of individuals who own the newspaper and partners or shareholders holding more than one per cent	...	Andhra sahitya Parishat. No Partners

I, K. ISWARADUTT hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief.

K. ISWARADUTT
For Andhra Sahitya Parishat.

లక్షణసారసంగ్రహము

అను

(సులక్షణసారము)

[గత సంచిక తరువాయి]

సీ॥ శ్రీ వైష్ణవహితుండఁ జిక్కయ భట్టరు
శిష్యుఁడ గవితావిశేష శేష
తులితసర్వార్యపౌత్రుఁడ, లక్ష్మణయకుఁ ది
మ్మాంబకు సుతుఁడ, వీరనకు, మార
నకు, రామకవివర్యునకు ననుజన్ముఁడ;
నా రామకవి చెప్పినట్టి మహిత
మత్స్యపురాణ, వామనపురాణాది స
త్కృతులకెల్ల లేఖకుఁడ, వృద్ధ

గీ॥ కుంతికాతీరలింగమగుంటనామ
పట్టణస్థితికుఁడ, సౌభాగ్యయుతుఁడ,
వాదిశాఖాప్రవర్తన నమరువాఁడఁ,
కాశ్యపసగోత్రుఁడను, దిమ్మకవిని నేను.

క॥ లక్షణశాస్త్రము లెల్లఁ బ
రీక్షించుటఁ గొంతకొంత యెఱిఁగినవాఁడన్,
లాక్షణికానుగ్రహిత సు
లక్షణసారంబొనర్తు లక్ష్యము లమరన్.

తే॥గీ॥ కొందఱెంచు లక్షణములు కొందఱెంచ,
రందఱును నెంచినవి కొన్ని, యరుదియునవియు
దొరయఁగాఁగూర్చి కవిసమ్మతులను వ్రాయు
దొకటికొక్కటి సంస్కృతాంధ్రోక్తు లెనయ.

తే।గీ। "గ్రంథసామగ్రిగూర్పుటఁ బ్రతిపదము న
కన్నిలక్షణములు వ్రాయుఁ" డనిన నందు
గ్రంథవిస్తార మగుఁ గానఁ గవిత సూక్ష్మ
మెన్నిటను బొందుపడు నన్నియే లిఖింతు. 5

1. అవతారిక

సాహిత్యరత్నాకరే-

శ్లో॥ ఛందోజ్ఞానమిదం పురాత్రిణయనాల్లేభే శుభం నందిరాట్
తస్మాత్ప్రాప సనత్కుమారక? స్తతోఽగస్త్య స్తతో వాక్పతిః
తస్మాద్దేవపతి స్తతః ఫణిపతి స్తస్యానుజః పింగళ
స్తచ్ఛిష్యైర్మునిభి ర్మహాత్మభిరిదం భూమౌ ప్రతిష్ఠాపితమ్. 6

ఆంధ్రభాషాయామ్ అథర్వణఛందసి-

ఆ। వె। ఇందుమౌళివలన నందిగాంచిన ఛంద
మెలమిఁ జదివి రొకరివలన నొకరు
లలి సనత్కుమార కలశజ జీవ వృ
త్రారి శేష పింగళాఖ్యు లోలి. 7

అథాథావసే (?) -

క॥ గంగాధర విపులకృపా
పాంగ సుధాహ పవి విద్ధపావనదేహున్
పింగళనాగేంద్రుని ముని
పుంగవసన్నుతుని సుకవిపూజ్యునిఁ దలఁతున్. 8

2. గణసంఖ్యా.

కవికంఠపాశే-

తతో మ్యారస్తథ జ్నాభ్యాగణాస్స (స్తేసు) ప్రకీర్తితాః 9

---

6. ఆనందరంగరాట్ఛందములో 22వ పద్యమునకు పిమ్మట నున్నది

7. ఆ. రం. ఛం. లో ఆ 1 ప 23

కవిరాజగజాంకుశే-

క॥ ఒనరగ మ, య, ర, స, త, భ, జ, న
లనఁగవి యెనిమిది గణంబులని సత్కృపతో
నెనసినమతిఁ బింగళునకు
మనసిజ (తను) మథనుఁ డాగమంబులఁ దెలిపెన్. 10

3. గణోత్పత్తి :

చమత్కార చంద్రికాయామ్-
మయరసతభజన సంజ్ఞాః ప్రసూతాః 11
ఆంధ్ర భాషాయామ్-ఉత్తమగండ ఛందసి-

ఆ॥వె॥ చంద్రసూర్యవహ్ని చక్షుఁడౌ రుద్రుని
మూఁడుకన్నులందు మూఁడుగురువు
లుదయమయ్యెదాన నొప్పారె మగణంబు
అందు సప్తగణము లవతరించె. 12

కావ్యచింతామణి— తాతంభట్టు.

క॥ మగణము వలనన్ యగణము
యగణమువలనన్ జనించె నారగణమ్మా
రగణమువలనన్ సగణము
సగణంబునను తగణంబు జననంబయ్యెన్. 13

క॥ తావలన జగణ మయ్యెన్
జావలనన్ భగణమయ్యె ఛందోగతి నా
భావలన నగణ మయ్యెను
భావింపగ జనకజన్యభావము గాఁగన్. 14

---

10. సులక్షణసారములో 246వ పద్యము
12. సు. సా. లో 245వ పద్యము- ఇది భీమకవికృత మని ఇతర ప్రతులలో
చెప్పబడినది పొరపాటనవచ్చును
13. సు. సా. లో 247 వది
14. సు. సా. లో 248 వది

క॥ అది గాన తల్లిదండ్రుల
కొడుకును వైరమ్మటంచు నొనరఁగ సుకవుల్
కొడుకక బంధుగణంబుల
గదియింతుకురసలు దక్కఁగావ్య ముఖములన్. 15

కవిసర్వగారుడే-

సీ॥ జయవిజయంబులు శంఖ మహాశంఖ
ములనంగఁ బగటిజాల్వేలయుచుండు
రాత్రి జితాత్రిమయై రామసుప్తపత్రిసు
ప్తంబులునయనుం బరగుచుండు
నీయెనిమిది జాలఁబాయక మగణాది
గా జనించె గణాష్టకంబు వరుస
నేజామునను గావ్యఁ డెలమిగబ్బంబును
విదళింపఁబూను నవేళయందు

తే॥ నుద్భవంబై నగణము ప్రయోగమునకు
శుద్ధిగాఁగూర్ప కురక విజ్ఞోదుపడఁగ
గణము గాహించిమాద్బ్ర విశారికికవి
పద్యమొల్లఁడు బ్రతుకాశపడఁడు వాఁడు. 16

4. గణానాం గురులఘుసంజ్ఞా.

వృత్తరత్నాకరే-

ఆదిమధ్యావసానేషు యరతా యాంతి లాఘవమ్,
భజసా గౌరవంయాంతి మనౌతు గురులాఘవమ్. 17

ఆంధ్రభాషాయాం-నోకర్ణచ్ఛందసి-

---

15. సు. సా. లో 249 పది

16. సు. సా. లో 261 పది- ఆనందరంగరాట్ఛందములో ఆ 1 ప 15- 'లిగాఁడు' అనిగాక 'లిగాడి' (=వెనుకఁబడిన వాఁడు) అను నర్థము తూర్పుగోదావరి జిల్లాలో వాడుకలో గలదు.

17. ఆ. రం. ఛం. లో- ఆ 1 శ్లో 30

క॥ మొదల నడుమఁ దుదిఁ లఘువులు
వదలవు యరతలకు, వానివరుసనె భజసల్
విదితంబులు గురువులు తా
మొదలనడుమ మసలకెసఁగు, మొగి గురులఘువుల్. 18

విన్నకోట పెద్దిరాజు-

క॥ గురులఘువులు గలమగు; లఘు
గురులు, గురులఘువులు నెన్నికొన వహములగున్,
గురులఘువులు త్రితయములై
మురువుననవి మగణ నగణము లనఁగఁ బరగున్. 19

ఆ॥వె॥ మగణరచన నాది మధ్యాంతలఘువులు
గలిగెనేని యరత గణములయ్యె;
నగణరచన మొదల నడుమను మఱిగుర్వు
లుండెనేని భ జ స లొప్పుమిగులు. 20

5. ఫ లి తా ర్థ ము

క॥ గల గురులఘువులవియె న
నలకు తటభయల కాది నడుమచేర బకా
వలన తలకు కడసుఖముల
నిల హవలకునిల్పు గణములన్నియు రామా! 21

గణాలు కల్పించే విధము-

'గ' ఇది గురువు. ఇవి రెండైతే 'గా' గణం.

'ల' ఇవి రెండైతే లలం.

వగణం । ◡ . ఇది లగ మనిపించికొనును. హగణం ◡ । .
ఇదె గల మనిపించికొనును.

---

19. విన్నకోట పెద్దిరాజు కావ్యాలంకారచూడామణి ఉ 7 ప 19

20. కా. చూ. ఉ 7 ప 20

21. ఇది తప్పుల పద్యము- కాని రామసంబుద్ధిచేత లింగమకుంట తిమ్మకవికృత మని
రుజువగు చున్నది

ఇంక ప్రధాన గణాలకు-

మగణం	∪ ∪ ∪	జగణం	| ∪ |
యగణం	| ∪ ∪	భగణం	∪ | |
రగణం	∪ | ∪	సగణం	| | ∪
తగణం	∪ ∪ |	నగణం	| | |

6. ఇంక అక్షరజాతులకువచ్చెగణాలకు ప్రస్తారము-

అనంత ఛందస్సు-

క॥ చాలుగను ర్వరగురులిడి
లాలితముగ గురువుక్రింద లఘువు వెలుపలన్
ఓలి సమంబును దాపలి
వ్రాలునకు గురువుల నిలుపఁ బ్రస్తారమగున్. 22

క॥ ద్విత్రి చతుర్గురు భవముల
ధాత్రీధవ! రెండుదక్క తక్కినగణముల్
మిత్రేంద్ర చంద్రు లనఁదగు
మాత్రాదిగణంబు మొదలమాత్ర నిలుపగన్. 23

ఇందుకు టీక * (—   )

ఇందుకు పద్యము-

క॥ గల, నగణము లినుఁడింద్రుఁడు
నల, నగ, సల, భర, త; లింక నగగ, సవ, సలా
భల, భగురు, మలఘు, నవ, సహా,
తల, రల, నవ, నలల, రగురు, తగ నింద్రుఁ డజా! 24

---

22. ఇది అచ్చుపడ్డ సులక్షణసారములో లేదు- అ. రం. ఛం. ఆ 1 ప 55
23. అనంతుని ఛందోదర్పణము ఆ 1 ప 18- సు. సా. లో ప 30
* కొన్ని యక్షరములు బొత్తిగాఁ దెలియుటలేదు- కాన కాపీ చేయబడలేదు
24. ఇది కూడ అనంతుని ఛందములోనిదె- సు-సా-లో ప 21

సూర్యగణాలు, ఇంద్రగణాలు, చంద్రగణాలు. *
వీనికి నుదాహరణములు-

సీ॥ కమలనాభాసగం గంబు; కమఠరూప
నహ, మనురాంతిక నాగనలల ,
మద్రిధర భలంబు, భద్రియశాయన్న
భగురు. వంభోజాక్ష మగణలఘువు
భువనేశ్వరాయన్న నవ, మధువిధ్వంస
సహము, పీతాంబర సంజ్ఞ తలము
కైటభారి రలంబు, గజవరదాయన్న
నవ, మహేశ యనవా నలలమయ్యె

గీ॥ రగణగురువు దేవరాజాయనంగాం బ
ద్మావతీయనంగ దగణగురువు
నరహరీయనంగ, నరహరి, నరసింహ,
నాగనొప్పు నగము నలము, సలము. 25

7. మగణాది గణ లక్షణాలు.

(1) మగణస్య-

వాదాంగ చూడామణి-

చ॥ వరగ ధరాధిదైవతము, పచ్చని కాంతియు, శూద్రజాతియున్
నరయబుధుండు శద్గ్రహము, హాటకవర్ణ మతంబు తత్ఫలం
బురుశుభ, మెన్నగా హరిణ యోనియు వృశ్చికరాశి, నిర్జరే
శ్వర వరతారదైత్యగణ సంగతమున్ మగణంబు శంకరా! 26

---

* ఈ మూడురకముల గణములు వరుసగాం జెప్పఁబడినవి_అవసరమని కాపీచేయఁ బడలేదు

25- అనంతుని ఛందము అ 1 ప 17

26- అ-నం-ఛం- అ 2 ప 8 సు-సా-లో 250 ప

కాశ్యపస గోత్రం, జననం జయనామ యామలో మొదటి జామున. భీమన మతం గ్రహం కుజుఁడన్నాఁడు. అంటే నేమి? 'బహులనా మనుగ్రహైర్వ్యాయ' ప్రమాణమని యెఱింగితి.

ప్రయోగసరణికి గణయోగ ఫలాలు-

చమత్కార చంద్రికాయాం-

క్షేమంసర్వగురుర్ధత్తే మగణోభూమి దైవతః 30

సాహిత్యచంద్రోదయే-

సౌమ్యోపి మగణః క్రూరః క్రూరమ్ గణ ముపాశ్రితః
క్రూరగ్రహ సమాయుక్త శ్శత్రుదేశే బుధోయథా,
నరపతిః బుధః పాపయుతః పాపీక్షీణచంద్రోఽన్యథామతః 31

శ్రీధర ఛందసి-

క॥ మగణం బెప్పుడు శుభకర
ము గు, నైనను గ్రూరగణము నది డాసినచో
దెగి చంపు, బుధుఁడు క్రూరుం
డగుగ్రహమును గదిసి క్రూరుడై చనుమాడ్కిన్. 32

అలంకారచూడామణి.

కర్తుః కారయితుశ్చైవ మగణోబుధ కర్తృకః
నగణేన సమాయుక్త సర్వకాలఫలప్రదః 33

30- అ-రం-ఛం- అ 2 శం 10

31- అ-రం-ఛం- 2 శం 11- తాళపత్రి ప్రతిలో నరపతి యను పదసంపుటి యధికముగాఁ గలదు

32- అ-రం-ఛం- అ 2 ప 12- సు.సా-లో 296 పద్యము: ఇది భీమనఛందములోనిది యని చెప్పఁబడినది

33- -రం-ఛం- అ 2 శం 13

కవిరాజ గజాంకుశే-

మగణంబు పద్యముఖమున
నగణముతోఁగూర్చి చెప్పఁజనుఁ గృతియొంకున్
దగఁ బద్యమందుఁ గర్తకు
నగణితముగ నర్థసిద్ధులగు సత్యముగన్. 34

కావ్యచింతామణి-తాతంబట్లు-

క॥ జగతిన్ గణములకెల్లను
మగణము కారణముగాన మగణముగదియ
న్నిగురించు గణము లెల్లను
దగ శుభ మొనరించు నెడు తగులదు దానన్ 35

ఉత్తమగండఛందసి-

క॥ రసలంజెప్పిన శుభమగు
జసలంజెప్పినను జయము సయ్యన వచ్చున్
నసలం జెప్పిన మేలగు
మసలంజెప్పినను గర్వమండల మేలున్. 36

మగణ, నగణ ప్రయోగస్య లక్షణం-

రఘువంశే కాళిదాసోక్తం-
'వాగర్థావివసం పృక్తౌ' ఇతి. 37

34- అ-రం-ఛం- అ 2 ప 14- సు-సా-లో 290 ప ; కాని ఇది శ్రీధరుని ఛందస్సు లోనిదని చెప్పఁబడినది

35- అ-రం-ఛం- అ 2 ప 15- సు-సా-లో 291 ప

36- సు-సా- 316వ పద్యమునకును, దీనికినిఁ జాల భేదము గలదు- అచ్చట భీముని కర్తగాఁ జెప్పబడినాఁడు

37- అ-రం-ఛం- అ 2 ఖం 17

ఆదిపర్వణ్యాదౌ శబ్దశాసనేనోక్తం-
'శ్రీవాణీగిరిజాశ్చిరాయదధతే' ఇతి. 3
ఏవం మగణ లక్షణం

(2) అథ యగణస్య.

వాదాంగ చూడామణి-

చ॥ జలమధి దైవమున్ రజతసన్నిభ కాంతి కులంబు విప్రుఁడున్
ఫలముధనంబు తద్గ్రహము భార్గవుఁ డాతనివర్ణ మెన్నఁగా
దెలుపు జలంబు ధారకము తెల్లముగా ధనురాశి యోనియుఁ
బలుముఖ మగ్గణంబునునౌ యగణంబు కీశ్వరా! 3

కవిసర్పగారుడే-

మ॥ అలరన్ దైవము వారి, బ్రాహ్మ్యము కులంబౌ, వన్నె తె
ల్పర్థమా
ఫలమౌ, యోని ప్లవంగ, మాగణము చెప్పన్ వానరంబౌ గ్రహ
బలశుక్రుండు రసంబు దాఁ గరుణ పూర్వాషాఢ నక్షత్రము
మ్ముల్ఁ గోదండము రాశినా యగణ మొప్పన్ గోవిద
స్తుత్యమై. 4

టీక. ఉదక మధి దేవత, వర్ణం తెలుపు, కులం బ్రాహ్మ్యం, ఫల
ధనం, గ్రహం శుక్రుడు, నక్షత్రం పూర్వాషాఢ, ధనూ రాశి
వానర యోని, మనుష్య యోని, కరుణ రసం, అగ్ని వైశ్
గోత్రం, జననం విజయనామయామం రెండో జామున.

ఆదిప్రయోగ సరణి-
చమత్కార చంద్రికాయాం-
కరోత్యర్థానాదిలఘు ర్యగణో వారి దైవతమ్. 4

38- అ-రం-చం- అ 2 పం 17
39- అ-రం-చం- అ2 ప 22- తాళపత్ర ప్రతిలో భేదముగా నుండుటయే గాక
అఖరుచరణములో గణములుకూడ తగ్గినవి- కావున సంస్కరించితిని
40- అ-రం-చం- అ 2 ప 23- సు-ప్రా-లో 251 ప
41-అ-రం-చం- అ 2 పం 24

సాహిత్య రత్నాకరే-

పరికృత్యాయగణో నిత్యం శ్రీకరః కథ్యతే బుధైః
సఏవ వికృతిం యాతి సగణోనుగతో యది. 42

ఆంధ్రభాషాయాం-

గోకర్ణ ఛందసి-

క॥ నయలం జెప్పిన శుభమగు
జయలం జెప్పినను బలికి జయకీర్తులగున్
రయలం జెప్పిన నెంతయుఁ
బ్రియమగు మఱి మయలఁ జెప్ప బెంపొనరించున్. 43

ఉత్తమగండ ఛందసి-

క॥ నభఁ జెప్పిన విభవంబగు
రభసంబునఁ జెప్ప చేటు రయలం జెప్పన్
శుభమగు నయలం జెప్పిన
నుభయము వర్ధిల్లునందు రుత్తమగండా! 44

(3) శ్రీరగణస్య.

పాదాంగ చూడామణి-

చ॥ జ్వలనుఁడధీశు డాకులము క్షత్రియు డుప్పవంబు కాంతి పెం
పలరగ్రహంబు భూతనయుఁ డాతఁడర క్తపువన్నె పావకా
ఖ్యలలిత తార దైత్యగణ మయ్యుజమోనియు మేష రాశి యూ
ఫలము భయప్రదంబు రగణంబున కున్ దిదశేంద్రవందితా! 45

---

42. అ-రం-చం- ఆ 2 సం. 25
43. అ-రం-చం- ఆ 2 ప 26. సు-సా- 317 ప. తాళపత్ర ప్రతిలో నయలం అని ప్రారంభించుచుండఁగా నై పుస్తకముల ననుసరించి నయలం అని మార్చితిని
44. సు-సా- 318 ప- ఇది భిన్నముగానున్నది
45. అ-రం-చం- ఆ 2 ప 30

కవిసర్పగారుడే-

మ॥ అనలుం డీశుఁడు రాశి మేషము గ్రహం బా భౌముఁడా తారసం
పరిణతిఁ గృత్తిక, దైత్యమాగణము వైరాజ్యంబు వంశంబు మే
కనెఱిఁ యోని. ఫలము శ్రీరసము శృంగారంబు, తత్కాంతికో
కనదచ్ఛచ్ఛవిమించు నారగణ మేకాలంబు నొప్పుఁ
భువిఁ. 46

టీక- అగ్ని అధిదేవత, క్షత్రియకులం, కాంతియెఱుపు, గ్రహము అంగారకుండు, అతనివన్నె యెఱుపు, నక్షత్రం కృత్తిక రాక్షసగణం, మేషరాశి, ఫలం శ్రీ, శృంగారరసం, కౌశికసగోత్రం, జననం శంఖగామయూనం మూడవది.

భిన్నమతాలు - శనిగ్రహమన్నారు. అందుకు పరిహారం ముందె వ్రాసినది.

ఆదిప్రయోగ సరణి-

సాహిత్యరత్నాకరే-

రోఽగ్ని మధ్యలఘు వృత్తిం (?) శ్రీతి. 47

చమత్కార చంద్రికాయాం-

శ్రీతి నాయా మధ్యలఘూ రగణో వహ్ని దైవతఇతి. ఇదం సత్యం. గణ యోగ విశేషాని చాది కరిగ్రహస్య (శ్రీ)కరమిత శాస్త్రం 48

టీక- గ్రహాలున్ను, అధిదేవతలున్ను మిశ్రిత్వం, గణాలుం కూడినపుడు రగణం మంచిది. ఎటువలెనంటె-

సాహిత్య చంద్రోదయే-

రగణ శ్రీకరః పుంసాం యగణాన్మృతోయని
గద్యపద్య ప్రబంధానాం తత్రోదాహరణం కృతిః 49

---

46. అ. రం. ఛం. ఆ 2. ప 31. సు. సా. లో 252 టీ.

48. అ. రం. ఛం. ఆ 2. సం 32

49- అ రం ఛం ఆ 2 సంఖ్య 33

ఆంధ్రభాషాయామ్-

శ్రీధర ఛందసి-

క. పొగడందు పద్యముఖమున
రగణము యగణంబుగూడి రాగిల్లిన నీ
జగమంతయు నేలెడి వాఁ
డగుఁ గృతిపతి విభవయుక్తుఁడగుఁగవి వరుడుర్. 50

రగణ సగణ యోగఫల విశేషం-

సాహిత్యచంద్రోదయే-

అనలానిల సంయోగం కరోతి విభ్రమందిరే
మహానలభయం తత్రభీమ జ్వాలా సమాకులమ్. 51

కవికంఠపాశే -

మారుత పూర్వేవ హన్యాద్వహ్ని
భయం శుభోయుతోస్యేషామ్. 52

ఆంధ్రభాషాయామ్-

అసిధర్వణఛంధ-

కం. అనలానిల సంయోగం
బనుపమ కీలాకరాళమగు వహ్నిభయం
బొనరించుఁ గర్తృ గృహమున
ననుమానము లేదు దీన నండ్రు గవీంద్రుల్. 53

50- ఇది అథర్వణునిదని అ రం ఛం అ 2 ప 34 లో చెప్పచుండె సు పా లో 298 ప.

51 అ రం ఛం అ 2 సంఖ్య 36.

52 అ రం ఛం అ 2 సం 38

53 అ రఁఛం అ 2 ప 40 సు పా లో 300 ప.

(4) శ్రీ స గ ణ స్య

వాదాంగచూడామణి:-

చ. అనిలుఁడధీశుఁడున్, కువలయంబది కాంతి, కులంబు హీనమున్
జనుగ్రహమాశనైశ్చరుఁడు, చాలఁగ నల్పగు వెన్న, తౌలయా
దనరగ రాశి, స్వాతియగుఁదార, ఫలంబుక్షయంబు, దానవం
బౌనరగణంబు, నామహిష యోని యగున్ సగణానకీశ్వరా! 54

కవిసర్పగారుడే-

మ. అనిలుండీశుఁడు స్వాతి తార రుచి శ్వేతాభావమెన్నన్ గ్రహం
బినజుండౌ తులరాశి హైన్యము కులంబే పార క్షీణంబు దా
మును లబ్ధంబు భయంబు తద్రసము, కార్పోతెమ్మయిన్
యోని యెం
దును దైన్యంబు గణంబునా సగణ మెందున్ గిర్తి ప్రాచుర్యమై. 55

టీ.క:-అధిపతి వాయువు, స్వాతినక్షత్రం, ఛాయనల్పు, గ్రహం శని, హీనకులం, క్షీణఫలం, భయరసం, మహిష యోని, రాక్షస గణం, గౌతమసగోత్రం, జననం హాశంఖ నామయామం నాలవది.

ఈ మనమతం- బుధుఁడన్నాడు. అందుకు పరిహారం ముందె వ్రాసినది.

ఆదిప్రయోగ ఫల విశేషమ్-

సాహిత్యరత్నాకరమ్-

'వాయుగణేశ్రమః' ఇతి. 56

---

54 అరం చం ఆ2 ప2 ప42సు సా॰లో 253

55 అ రం చం ఆ 2 ప 43.

59 కొంత చెడిపోయినది. కాని అ ర2 చం ఆ2 పం 44లో పూర్తిగానున్నది.

సాహిత్య చంద్రోదయే-

జేశభ్రమం సౌఖ్యగురితి వివమస్తు (?) 57

అయితే నేమిగణకూటవిశేషం అరయదగును.

లక్షణాదినికాయమ్-

సర్వదా నిత్యసుగణస్సుయోగివాది (?)

కథమ్ శ్రేయఃకరిష్యతీతి. 58

సాహిత్యచంద్రోదయే

సగణస్సర్వ సౌభాగ్యదాయక స్సర్వతథా...కవిరాక్షససే 59

అనంతపదవిన్యాస చాతుర్యంపరసం కవేః

బుధోయది సమీపస్థోన దుర్జన (స్స) పురోయది. 60

కవిసర్పగారు దే-

సీ. సగణమగణములు పొసంగిన విభవంబు

రసగణంబు లెసయ ప్రబలు గీడు

రగణయగణయుతము రాజ్యప్రదంబగు

భయము లిరువురకును భయముపిమును. 61

సాహిత్రి చంద్రోదయమున-

సౌమ్యగ్రహాధిష్ఠిత త్వాత్సగణ శ్శుభదాయకః

మిత్రామిత్రగ్రహై స్సార్ధం సౌరిశ్శుభఫల ప్రదః

శుభగ్రహాసితేందు జ్యోపాపామందార భాసు-రాః

బుధావాసాయుతే పాపిక్షీణ చంద్రస్సదా శుభః ఇతి. 62

---

60 అ రం చం అ 2 ప 45 సు పా లో 319 ప.

61 అ.రం-ఛం- అ 2 ప 46 సు-సా-ప 319

62 అ-రం-ఛం- అ 2 సం 47

ఛప్పన్నే-

నగణం కానిచయితే నేమి గురుశుక్రగ్రహ వృద్ధగణాలు సమీపాన నున్నను వెనుక కుజగ్రహాధిష్ఠిత గణం లేకున్నా మంచిదని ఎరిగేది. 63

ఆంధ్రభాషాయాం-

అధర్వణ ఛందసి-

క. మునుకొని పద్యముఖంబున
నలిగణం బిడ్డనాయురారోగ్యంబుల్
గొనసాగు దాని ముందట
ననలగణంబిడినఁబతికి నలజడి సేయుఁ. 64

ఇందుకు చెల్లుబడియున్నది.

సాహిత్య చంద్రోదయే-

సగణచ్ఛందసి క్షేమోరగణస్య పురస్థితోయనిత 65

అత్రోదాహరణమ్-సార్వభౌమకవి:-

అవలంబస్వహేరంబమిత్యాహ. 66

వృత్తరత్నాకరే- కేదారకవిః-

సుఖసంతాన సిద్ధ్యర్థమిత్యాహ. 67

(5) త గ ణ స్య

వాదాంగ చూడామణౌ-

చ. నెఱయనభంబు దైవమతినీలము కాంతియు క్షత్రజాతి గీ
ర్వరుఁడుగ్రహంబుఁ గాంచనము వర్ణమతండు,ఫలంబు చెప్ప నై
శ్వర్యము తారపుష్యమియు వాలిన కర్కటరాశి మేషవా
నిరవగురౌాని దేవగణమీతగణంబున కిందు శేఖరా! 68

---

63. కర్త పేరున్నది. కాని తెలుగులో నుండుటచే ననుమానింప దగియున్నది.
64- అ. రం. ఛం. ఆ 2 సంఖ్య 50. సు. సా. లో. 303 ప.
65- అ. రం. ఛం. ఆ 2. సం 49.
66- అ. రం. ఛం. ఆ 2. సం 51.
67- అ. రం. ఛం. ఆ 2. సం 52.
68. అ. రం. ఛం. ఆ 2 ప. 55. మూడవచరణములోని మొదటి గణము తప్పుగా నున్నది.

కవిసర్పగారుడే-

మ. అమరన్ మిన్నధిదైవముక్కులము బ్రాహ్మాభాగణంబెన్న దై
వము జీవుండుగ్రహంబు, వల్పుపచి, మైశ్వర్యాబులబ్ధాంబు, మే
షము దా యోని,రసంబు శాంత మలనక్షత్రంబు పుష్యంబు రా
శి మహిన్ గర్కటకంబు నాఁదగణము త్సేకంబ ఘక్ జెప్పమైె 69

భీమన-

క. మగణంబు శూద్రకులజుఁడు
భగణం బైశ్వర్యజాతి, బ్రాహ్మణ జాతుల్
నగణము, తగణము, యగణము;
జగణము నృపజాతి, యంత్యజులు రసగణముల్ 70

వ. అధిదేవత ఆకాశం, నీలవర్ణం, బ్రాహ్మణజాతి, గ్రహం బృహస్పతి, అతండు కాంచనవర్ణం, ఫలమైశ్వర్యం, పుష్యమీ నక్షత్రం, కర్కటరాశి, మేషయోని, దేవగణం, శాంతరసం, వసిష్ఠగోత్రం, జననం రామనాడు ఏడవజాము.
భీమనగ్రహం రాహుడన్నాడు. పరిహారంబు మునుపె వ్రాసినది. 71

ప్రయోగసరణి-

సాహిత్యరత్నాకరే-

తో హృ (?) రంత్యలఘు సుఖముఖమితి (?) 72

అలంకార చూడామణి:-

గగ నేశూన్యమితి. 73

కవికంఠపాశే:-

వ్యోమశూన్యం హి (?) తనుత యితి 74

69_ ఆ. రం. ఛం. ఆ. 2 ప 56. సు. సా. 254 ప.

70 _ ఆ. సా. ప. వారి కవిజానాశ్రియము సంజ్ఞా. ప 28

ఆంధ్రభాషవలన విశేషంగలదు. 75

సాహిత్యరత్నాకరే:-

నిత్యం భగణ సాన్నిధ్యాత్త్వరాభీష్ట ఫలప్రదః,
కర్తుః కారయితాశ్చైవ తగణోవ్యోము దేవతః 76

ఇత్యత్రోదాహరణం :-

అమరుక కావ్యే:-

జ్యాకృష్టబద్ధ కటకాముఖపాణి పద్మమితి 77

ఆంధ్రభాషాయామ్

ఉత్తమగండ ఛందసి:-

క. తగణము తొల్తఁ బిమ్మట
భగణము గదియంగ నిల్పి పద్యము హృద్యం
బుగ రచియించినఁ గర్తకు
నగణితముగ నొదవు నాయురైశ్వర్యంబుల్. 78

వ. ఇటువలె శుభగ్రహం కూడినను తనగుణం విడువనేరదని కొం
దరన్నారు. 79

కవితనయకర్తృకత్వాత్ ప్రకృత్యా (?) హాని దస్యగణః,
యథాహలాండుః శ్రీగంధయోగేనకిం సుగంధోభవతి ఇతి.

శ్రీగంధంతో గూడినా వుల్లికూడినా తన మునుపటి గుణం
విడువ నేరదు అనుట. 80

అంటేనేమి- తగణానికి అధిదేవత గగనం ఆ గగనం నిత్య
విభువు; గానతగణం మంచిది. 81

75- ఈవచనము స్థలము మారినట్లుగాఁ దోచుచున్నది.

76.- అ. రం. ఛం. ఆ 2 ఛం 57.

77- అ. రం. ఛం. ఆ 2 ఛం. 62.

78- అ. రం. ఛం. ఆ 2 ప. 58.

గీ. లలితముగ మంచిదని భువి వెలసినట్లు
గణములకు లక్ష్యముల వెల్లగాని వనిన
తగణజగణంబులకు వ్రాసెదను మహాక
వీంద్రయోగలక్ష్యంబులు వెతకి నేను. 82

చమత్కారచంద్రికా:-
ఈశత్వమంత్యమ లఘుస్తగణో వ్యోమ దైవతః 83

సాహిత్యచంద్రోదయే:-
తగణస్సర్వసౌభాగ్యదాయక స్సర్వదాభవేత్. 84

తాతంభట్లు:-

క. తగణంబున కధిదేవత
గగనంబది శూన్యమనుచు గాదని పలుకన్
దగ దది, మిక్కిలి మంచిది,
గగనంబది నిత్యవిభువు గావున, దెలియన్. 85

ద్వితీయస్కంధే:

ఉ. సర్వఫల ప్రదాతయును, సర్వశరణ్యుఁడు, సర్వశక్తియున్
సర్వజగత్ప్రసిద్ధుఁడును, సర్వగుణాఢ్యుఁడునైన చక్రి యీ
సర్వశరీరు లుర్విగత సంజ్ఞలఁ జెంది విశీర్ణమానులై
పర్వెడుచో నభంబుగతి బ్రహ్మము దాఁ జెడకుండు నెప్పుడున్ 86

వ. మరిన్ని:-

నానాలంకారేషు:- 87

పదవాక్య ప్రమాణజ్ఞైర్మహాకవిభిస్తద్గ్రంథాదౌ. 88

83. అ. రం. ఛం. ఆ 2 సంఖ్య 59.
84. అ రం. ఛం. ఆ 2 సంఖ్య 60.
85. అ. రం. ఛం. ఆ 2 సంఖ్య 61. కు. సా. 307 ప.

తగణాశ్చ్వభరుత ఇత్యంగీ కృతోఽథ వేత్. ఇం
శబ్దశాస్త్ర వాక్యం, మీమాంస ప్రమాణాం, తర్క-శాస్త్రం.
ఈమూడు తెరగులవారిచేత-సమర్థులైన వారిచేతననుట. 89
ఉదాహరణాని వక్ష్యామి-
కుమారసంభవే:-
అస్త్యుత్తరస్యాం దిశీతి-కాళిదాసవచనం. 90
తర్క-భాషాయామ్:
బాలోఽపి యో న్యాయనయే ప్రవేశమితి. 91
కృష్ణభట్ట కృష్ణజయే:
పాయాదపాయా త్పరమస్య పుంస ఇతి. 92
కుసుమాయుధ వ్యాకరణే:
యేనాక్షర సమామ్నాయ మితి. 93
మంత్రి మహార్ణవే:
ఓంకార పంజర శుకీమితి. 94
శంకరాచార్య మంత్రదర్పణే:
ఆధార పద్మవనఖేలన రాజహంస మితి. 95
పృథ్వీధరాచార్య సాహసాంక కావ్యే:
అన్యాత్సవో యస్య నిసర్గవక్రి, యితి పరిమేళ (?) 96

---

90. ఆ. రం. ఛం. ఆ 2 సంఖ్య 63.
91. ఆ. రం. ఛం. ఆ 2 సం 64
92. ,, ,, ,, 65
93. ,, ,, ,, 66
94. ,, ,, ,, 67
95. ,, ,, ,, 68

(6) జగణస్య

వాదాంగ చూడామణి:

చ. రవియధిదైవ మాదివసరాట్కులమున్, గురువింద కాంతియున్
రవిగ్రహ మెన్నఁగా నతఁడు రక్తపువర్ణము సింహరాశి ను
ద్భవమగు, రోగమాఫలము, తారకయుత్తర, ధేనుయోని, మా
నవగణమున్ దలంప జగణంబునకున్ ద్రిదశేంద్రవందితా! 97

కవిసర్పగారుడే:

మ. అరుణుండేలిక, చాయ రక్తిమ, రసంబా వీర, మాయన్వయం
బురునైరాజ్యము, రాశిసింహము, గ్రహంబుష్ణాంశు, వత్తారయు
త్తర, రోగంబు ఫలంబు, యోనియిరవొందం ధేను, వమ్మానవం
బరుదారంగ గణంబునా జగణ మింపారున్ జగత్ప్రిద్ధమై 98

వ. అధిదైవత సూర్యుఁడు, క్షత్రియ కులం, రక్త వర్ణం, గ్రహోపి
సూర్యఏవ, సోపి రక్తవర్ణః, సింహరాశి, ఫలంరోగం, ఉత్తరా
నక్షత్రం, ధేనుయోని, మనుష్యగణం, వీరరసం, భార్గవగోత్రం
జననం శ్రీరామనామ యానం, షట్సంజ్ఞా. 99

ఆది ప్రయోగ సరణి :

చమత్కార చంద్రికాయాం:

రుజాకరో మధ్యగురుర్జగణో భానుదైవతః. 100

సాహిత్య రత్నాకరే:

మధ్యే గురుర్జోరుజః 101

---

97 అ. రం. ఛం. ఆ 2 ప 71

98- అ. రం. ఛం. ఆ 2 ప 72. సు. సా. ప 225

100. ,, ,, 73

101 అ. రం. ఛం. ఆ 1 ప 74

కవి కంఠపాశే:

భానుర్దుఃఖకర ఇతి. 102

కుమార సంభవే:

చతుర్ముఖముఖా ఇత్యాద్యావర్ణా జగణేఽపిచ
బ్రహ్మనామాంకితత్వేన కావ్యాదావతి శోభనమితిచ. 103

వర్ణోపిజగణశ్చైవ బ్రహ్మనామాంకనే వేదా
బ్రహ్మనామ చకారాక్షర సంయుక్తం
చన్‌జగణా ప్యాదాప్రయోగ శుభకరమ్. 104

ఇందుకు లక్ష్యం- వామననామ శకున గ్రంథే:

విరించి నారాయణ శంకరేభ్య ఇతి
నను గణ సామర్థ్య మజా త్వా
ఏవంచోద్యమా కృత్వా, ఉచ్యతేఖలు. 105

వ. ఓయి! జగణ సామర్థ్యం బెరుఁగఁబలికె ననుట. 106

సాహిత్య రత్నాలయే:

జగణస్సూర్య దైవత్యో రుజం హంతి సదోషకృత్
గణానాముత్తమో జ్ఞేయో గ్రహాణాం భాస్కరో యదా. 107

తథామను: ఆరోగ్యం భాస్కరా దిచ్ఛేత్. 108

కావచింతామణి - తాతంభట్లు:

క. అవివేకులు జగణంబును
భువి రోగము సేయుననుచుఁ బోనాడుకురా
కవివరులున్ శబ్దార్థము
వివరింపరు తమరుయుక్తి విదితముగాఁగన్. 109

---

102. ఆ. రం' ఛం. అ 2. ప 75

103. ఆ. రం. ఛం. అ 2 ప 76

104. ఆ. రం. ఛం. అ 2 ప 77

107. ఆ. రం ఛం. అ 2 ప 78

109. ఆ. రం' ఛం. అ 2 ప 79

మరిన్ని- మహాకవి ప్రబంధోదాహరణాన్ వక్ష్యామి. 110

మాఘకావ్యే:

శ్రియఃపతి శ్రీమతీతి. 111

భారవే:

శ్రియః కురుణా మధివస్యేతి. 112

ఉత్తర రామాయణే:

అలం కవిభ్యః ఇతి. 113

కాల నిధానే:

శ్రియః కరారోపిత రత్నముద్రికేతి. 114

మణిదర్పణే:

దివాకరం నమస్కృత్య ఇతి. 115

చప్పన్నే:

ప్రణమ్య లోకకర్తార మితి. 116

భోజరాజీయే:

సునీతిశాస్త్రం, సం (?) వైద్యం ఇతి. 117

గణితశాస్త్రే:

త్రిలోకరాజేంద్ర కిరీటకోటి ఇతి. 118

---

111. అ. రజి. ఛం అ 2 ప 81

112- అ. రం. ఛం అ 2 ప 82

113- అ. రం. ఛం అ 2 ప 83

114- అ. రం. ఛం అ 2 ప 84

115- అ. రం. ఛం అ 2 ప 85

116- అ. రం. ఛం అ 2 ప 86

118- అ. రం. ఛని అ 2 ప 87

వీరార్య లక్షణాది నికాయమ్:
ప్రణమ్య విద్వజ్జన పారిజాతమ్. 119
సూర్య సిద్ధాంతే:
అచింత్యా వ్యక్త రూపమితి. 120

(7) భ గ ణ-స్య

వాదాంగ చూడామణౌ.

ఉ. చంద్రుఁడధీశ్వరుం డమృతసారము కాంతియు, విట్కులంబు,శ
చ్ఛంద్రుఁడె తద్గ్రహంబతని చాయయుఁ దెల్పు, వృషంబు
రాశి,భో
గీంద్రసుయోని, దేవగణ, మీప్సిత సౌఖ్యము తత్ఫలంబునన్
జంద్రనితార యెన్నఁగను జంద్రధరాభగణానకెన్నఁగన్. 121

కవిసర్పగారుడే:

మ. పతి చంద్రుం, డహియోని, రాశి వృష, మూ వంశంబుదై
వత మెన్నంగణమూ ఫలంబు సుఖమూ,వర్ణంబు శ్వేతంబు, సం
యుత నక్షత్రము చెప్పఁగా మృగశిరం బుద్యద్గ్రహంబా నిశా
పతి, హాస్యంబు రసంబునాభగణమొప్పన్మించె సన్మూర్తియై.
122

టీక. చంద్రుఁడధిదేవత, వర్ణం తెల్పు, ఉచ్ఛకులం, గ్రహంచంద్రుడు
అతని వర్ణం తెల్పు, వృషభ రాశి, సర్పయోని, దైవగణం,
ఫలం సుఖం నక్షత్రం మృగశిర, హాస్యరసం, అంగీరసగోత్రం
జననం సుప్రామం ఒకపరి. 123

---

119 అ- రం- ఛం_ అ 2 ప 88

121 అ. రం. ఛం. అ. 2 ప 92. సు. సా. లా 256 ప.

122 అ రం. ఛం. అ. 2 ప 93

ఆది ప్రయోగ సరణి:-

సాహిత్యరత్నాకరే:-

దివకరముఖగ్రహాణామ్

ఇనశశివర్తకస్యరజని గుణం. 124

ఆంధ్రభాషాయామ్:-

కవిసర్పగారుడే:-

ఆ.వె. చంద్రుఁడేగ్రహంబు సరసనిల్చినవాని

వర్ణమై శుభాశుభంబు లిచ్చు

భగణము మగణంబు నొగినిలం దత్ఫలం

బిచ్చుదనకు చంద్రుఁడధీశుఁడగుట. 125

అధర్వణ ఛందసి:-

యగణంబు గడిసి చంపును

రగణములోఁగూడి ఘోరరణ మొనరించున్

భగణమిక నొక్కచిత్రము

మగణములోఁగూడ కాలమానము పతికిన్. 126

వ. భగణం ప్రత్యేకం కాని సకలశుభముల నీయజాలినందుకు లక్ష్యం. 127

శ్రీమద్రామాయణ యుద్ధకాండ శేషేలంకాదహనము కట్టు కథ—అవతరిస్తున్న శుభమపేక్షించి భగణానకు చంద్రుడ అధిపతిన్ని, గ్రహముంగన్న అయ్యలభట్టు భగణ ప్రయోగం చేసినాఁడు. 128

124 ఆ. రం. ఛం. అ. 2 ప 94

122 ఆ. రం. ఛం. ఆ 2 ప 95

ఉ. శ్రీనుతమూర్తియైన రఘుశేఖరు తేజముఁబోలె పర్వుచున్
భానుసహస్రమండల విభాసి సమగ్రతర ప్రకాశుఁడై
మానుగమింటికోనారయ మంటలు దిక్కుల గ్రమ్మనుగ్రవై
శ్వానరుడేపుతోనసగెవానరరోషసముద్రుఁడో యనన్. 12

(8) నగణస్య

వాదాంగచూడామణౌ:-

చ. గుణములకెల్ల నాకరము కోరి కృతీంద్రుని డాసియున్న దు
ర్గుణగణ దోషమున్ జెరుచు కోరినవస్తువినూత్నరత్న భూ
షణములనిచ్చుఁగావునఁ లసత్కవిశేఖరుఁ బెంచు సర్వ ల
క్షణములఁగల్గి యొప్పుబుధ సన్నుతమైననగణంబుశంకరా! 130

కవిసర్పగారుడే:-

మ. పరమాత్మం డధినాయకుండుజయసౌభాగ్యైకసామ్రాజ్యపూ
జ్యరమాసంతతులీగిలబ్ధిమునిజోపాంతస్థదుష్టాక్షరో
త్కరదోషాఢ్యగుణౌఘధూర్తగుణముల్ ఖండించుటల్ చాల యొ
వ్వరికిన్ గాదనరాదు నానగణమవ్యాజస్థితిన్ బొల్పగున్. 131

ఉత్తమగండచ్ఛందసి:-

క. శుభసుఖ మక్షయ ధనకన
కభవైశ్వర్యములంజేయుం గ్రమమునన్ గార్య
ప్రభులకు, కవులకు గృతులను
మభజసనయరత గణాలిమల్లియరేచా! 132

టీక—పరమాత్మ అధిదేవత అన్నారు, గాని నగణం సర్వ
శుభదం. కనుక మిగిలిన కవీశ్వరులు యెన్ని వ్రాసినవారు కారు.

---

130 అ. రం. ఛం. అ 2 ప 98

131 అ. రం. ఛం. అ 2 ప 99. సు. సా. ప 257

132 మల్లియరేచన కవి జనాశ్రయములోనిది గాని ఉత్తమగండ ఛందస్సులోనిది కాదని సంశోధన విశదపఱచుచున్నది.

భీమనమతం — ఫలం ధనం. గ్రహం జీవుఁడు. కులం బ్రాహ్మణం. ధవళవర్ణం,

కవిసర్పగారుడము—బసవనమతము—జననం ప్రసుప్తయామం ఎనిమిదవది. 133

ఆదిప్రయోగసరణి:-

చమత్కార చంద్రికాయామ్:-

ధనాకరస్సర్వలఘుర్నగణో బ్రాహ్మదైవతః 134

సాహిత్యచంద్రోదయే:-

నగణస్యసమీపస్థో దుర్గుణశ్శుభదోభవేత్,

అయఃకాంచనతామేతి స్పర్శాత్స్పర్శవేదినమ్. 135

ఆంధ్రభాషాయాం:-

(భీమ)న్నచ్ఛందసి:-

క. ఏగణము గదియునగణం

బాగణము సమస్తమంగళావ్యాప్తంబై

రాగిల్లునినుము పరసము

యోగంబై పసిండివన్నెనూనిన భంగిన్. 136

ఉత్తమగండ చ్ఛందసి:-

క. చందనతరు సంగతింబిచు

మందంబులు పరిమళించు మాడ్కినమందా

నందకరమైన నగణము

పొందున దుష్టగణవర్ణములు ప్రియమొసగున్ 137

---

134 అ. రం. ఛం. పం 101

135 అ. రం. ఛం. పం. 102

136 అ. రం. ఛం. పం. 104. సు. సా. ప 315

137 అ. రం. ఛం. ఆ 2 ప 105 సు. సా. 415 ప

కవికంఠపాశే:-

పర్వతానాం యథా మేరుః, సురానాం శంకరోయథా
మృగానాంచయథాసింహః, గణానాం నగణస్తథా. 138

ఆంధ్రభాషాయాం-అథర్వణచ్ఛంధసి :-

గీ. పర్వతములందు మేరువ్రభాతియగుచు
సర్వసురలందు శంకరచందమగుచు
నరయమృగములయంద సింహంబుకరణి
గణములందెల్ల నగణంబు గరిమనెగడు. 139

నగణ ప్రయోగలక్ష్యాలు:-

నలోదయంబున:-'హృదయ సదసీ' యనుటను
శివభద్రింబున:- 'ప్రణమ సదసీ' యనుటకును జెల్లు
చుండును. 140

ప్రబంధపరమేశ్వరుండు అరణ్య పర్వశేషప్రారంభకాలంబున
శుభమపేక్షించి నగణ ప్రయోగం చేసినాడు.

చ. స్ఫురదరుణాంశురాగరుచిఁ బొంపిరివోవనిరస్తనీరదా
వరణములై దశత్కమల వైభవ జృంభణముల్లసిల్ల ను
ద్ధురతర హంస సారసమధువ్రత నిస్వనముల్ చెలంగఁగాఁ
గరము వెలింగె వాసరముఖంబులు శారదవేళఁజూడఁగన్ 141

(8) అ క్ష ర ఫ ల ము లు

కవిసర్పగారుడే:-

క. శివుసద్యోజాతాది
ప్రవిమల ముఖపంచకమునఁ గ్రమమునను సము
ద్భవమై అ ఇ ఉ ఎ ఓ
లావిమర్త్యతిసవియు సేఁబడై వర్తిల్లున్. 142

138 ఆ. ఛం. ఛం. అ 2 ప 103

139 అ. ఛం. ఛం. అ 2 ప 106 సు. పా. 314

142. అ. ఛం. ఛం. అ 2 ప 117.

క. ఆదులు పదియాఱు సంగ
కాదులు తానిరువదియును నైదునసంగా
యాదులు తొమ్మిదియనఁగా
నీదెస నక్షరములమరు నేఁబదియనఁ జనున్. 143

ఇందుకువివరం—ఆదులు 16. అం అః అనువీనికి రుద్రుండు అధిదేవత- కాన అం అను అక్షరం విడువగానిల్చినవి పదిహేను- కాదులు 25. యాదులు ళతోఁగూడి దొమ్మిదిన్ని. క్షకారము- కకార షకార సంయుక్తంబై భిన్నదైవతంబును ప్రత్యేక ఫలంబునగుట, క్షతోఁగూడియాదులు. 10. వెరసి అక్షరాలు 50. 444

ఈఅక్షరాలకు:-

క. ఫలములు, గ్రహములు, వర్ణం
బులు నధిపాలకులును, బలములు నన్వయముల్
దెలిపి యిడవలయు గవితలు
పలికెడు వర్ణంబు లైదుపదులకు మొదలన్. 145

క. వైవిధముఫలంబు, రక్తిమ
వర్ణంబు బీజమనిలంబు గ్రహం
బాతనికి కులము బ్రాహ్మ్యము (1)
ఖ్యాతిగ విష్ణుండు పతి అకారంబునకున్ 146

క. పవనము బీజము దేవత
ల వనిగ్రహంబినుఁడు బ్రాహ్మ్యమన్వయము రుచి
ప్రవణము గౌరవము, హర్ష
మవిరళఫలజాల మొసఁగు ఆ అక్షరమునకున్ (2) 147

క. ఇనుఁడ గ్రహ, మవని బీజము,
తనురుచి శ్యామంబు, తుష్టిదంబు ఫలంబా,
జననము బ్రాహ్మ్యము, కాముఁడు
గనుగొన నధినాయకుండు ఇ కారంబునకున్ (3) 148

క. అనలము బీజము, రవిగ్రహ
మనుపమ రుచిపీత, మన్వయము బ్రాహ్మ్యము, తు
ష్టినయంబు ఫలము, దేవత
యెనయఁగ శ్రీయెంచిచూడ ఈ మాతృకకుఁ. (4) 149

క. ఇలబీజము, నీలమురుచి,
ఫలంబు కామదము, గ్రహము భానుండు, బ్రాహ్మ్యం
బల రెడికుల, మధిదేవత
కలిత స్థితికాళితా ఉ కారంబునకుఁ. (5) 150

క. ధరబీజము, శ్యామరుచి,
తరణిగ్రహము, ఫలము కామదము, బ్రాహ్మ్యందా
వరవంశం, బధిదేవత,
యురుతరముగ దేవమాత ఊ మాతృకకున్ (6) 151

క. నీరము, బీజము, వర్ణము
గౌరము, బ్రాహ్మ్యంబు కులము, గ్రహమర్కుండు, కౌ
మారి తలంప నధిదేవత,
యారయ సుతహాని ఋ నకు నార్యజనోక్తిన్. (7) 152

క. సలిలము బీజము, బ్రాహ్మ్యము
కుల, మినుఁడుగ్రహంబు, పుత్రికుల నాశముదా
ఫలము, రుచియంజనము, స
ట్టిలఁదావారాహిదేవి ౠ మాతృకకున్. (8) 153

క. గాలియు బీజము ఛాయా
పాలుడుగ్రిహ, మన్వయంబు బాహ్స్యము, ఫలముల్
బొలతి సుఖము వసంతుం
డేలిక, సితంబు ఛాయ ఎ మాతృకకున్ (9) 154

క. ఇనుడుగ్రిహ మగ్నిబీజము
జననము బాహ్స్యంబు రుచిల సన్గార మలం
సునవాక్కడి ఫలంబగు
నెనయ దర్పకుఁడు భర్త ఏ మాతృకకున్. (10) 155

క. ఘనవిధిబీజ, మరయగ
నినుఁడుగ్రిహం, బమర వైద్యవినులు, బాహ్స్యం
బనఘకులము, రుచిర క్తిమ,
తనయ వినాశకము ఫలము తప్పదు ఐ కున్. (11) 156

క. గగనమణిగ్రిహము, బీజము
గగనము, బాహ్స్యంబు కులము గౌరమువర్ణం
బగు, ఫలము పుత్రినాశక
మగుతలపోయగను వసువులధిపులు ఓ కున్. (12) 157

క. ధరణియుబీజము దుర్గయు
పరిపాలిని, యినుఁడుగ్రిహము, బాహ్స్యము వంశం
బరయుగ గౌరము వర్ణం,
బురుతర మోక్షదము ఫలము ఓ మాతృకకున్. (13) 158

క. సలిలము బిజము, బాహ్స్యము
కులము, విభూతిదము ఫలము కుముదారిగ్రిహం
బలము తెనుకాంతి గౌరం
బలరెడి చాముండదేవి ఔ మాతృకకున్ (14) 159

---

157. వాల్గర చరణము యతిస్థానమునరి గాలేదు.

క. అంబుజ మిత్రుఁడు గ్రహము, కు
లంబది బ్రాహ్మ్యంబు, మనుఫలము ధైర్యము, రా
గంబు వర్ణము, బీజం
బంబరమా హరుఁడు కర్త అమ్ మాతృకకున్ (15) 160

క. అనలము బీజము, బ్రాహ్మ్యము
జననము, భౌముండు గ్రహము. శతధృతి నాథుం,
డనుపమ రుచికాళిమ,
ఘనలక్ష్మియు ఫలమగున్ గకారంబునకున్. (16) 161

క. తెలుపురుచి, కులము బ్రాహ్మ్యము
నిలింపుఁడగు భానుఁడొండె నృపుఁ డు గ్రహము మం
గళుఁడగ్ని బీజమగు శ్రీ
కలిమియు తత్ఫలమగున్ ఖ కారంబునకున్. (17) 162

క. ధరబీజము, కుల మగ్రజ
మరయగ శోణంబు వర్ణమగ్నిజుండు గడు గ్రహం
బురు నిత్యఫలము శ్రీదము
కరివరదుఁడధీశ్వరుండు గ కారంబునకున్. (18) 163

క. బీజంబుదకము, గణపతి
రాజు, ఫలము కలిమి, కులము బ్రాహ్మ్యము, తెలుపై
రాజిల్లువన్నె, గ్రహము
భూజన్ముండగు ఘకారమున కెందటయున్, (19) 164

క. నలువుఅవు గ్రహము భౌముఁడు,
ఫలంబు శ్రీదంబు, కులము బ్రాహ్మ్యము, వ్యోమం
బలరంగ బీజము, పతి వేం
కటరంగ నృసింహుఁడా జ్ఞకారంబునకున్ (20) 165

---

165 నలువుఅవు (నలువు + ఉఅవు), సౌందర్యము అధికము

క. అసగ బీజము. గ్రహమా
శశిజుఁడు, కులము.........యశో
నాశము, పతి వామనుఁడు చ్రి
కాశిత రుచిమేచకము, చ కారంబునకున్. (21) 166

క. నారోగము ఫల, మధిపతి
యారయసేనాని, బీజమగ్ని, వలుపు కా
వీర రుచి, కులము బ్రాహ్మం
బారుచిర గ్రహము బుధుఁడు ఛ అక్షరమునకున్. (22) 167

క. గాము బుధుడు, రక్తిమ రుచి
యామయ నాశకము ఫలద, మగ్రజకులం,
బామహి బీజము, దేవత
హైమవతి, జ కారమునకు నాగమ ఫణితిన్. (23) 168

క. మృతిఫల, ముదకము బీజము,
సితేశరము వన్నె, గ్రహము శీతకరజుఁడా
పతిభైరవుఁ డగ్రజము
న్నతకులము ఝ కారమునకు నాశోభిల్లన్. (24) 169

క. జినుదధి నాథుఁడు, బీజము
ఘనపదము, సితంబువన్నె, గ్రహమిందుజుఁడా,
జననము బ్రాహ్మము, మరణము
మును ఫలమగునా ఞ కారమునకుఁ దలంపన్. (25) 170

క. కరువలి బీజము, దానవ
గురుండు గ్రహం బగ్రజంబు కులమగు బాధా
కరము ఫలస్థితి యగు, యం
గరుచి మెఱుపు, యముఁడు పతి ట కారంబునకున్. (26) 171

క. కులమగ్రజంబు, ఖేదము
ఫలము, తెలుపు ఛాయ, గ్రహము భార్గవుం, డీశుం
డల నిర్గతి, తనురుచి పిం
గళమగు తలపింపగా ఠ కారంబునకున్. (27) 17

క. శుభదంబు ఫలము, బ్రాహ్మ్యాం
బభిజన్మము, గ్రహము శుక్రుఁడగు, పీతము, పై
ప్రిథబీజము నుర్వీశుఁడు
ప్రిభుండు డ కారమునకు విపశ్చిదనుజ్ఞన్. (28) 17

క. బీజంబు ధనము, ఫలదము
తేజోనాశకము, నల్పుదృఢరుచి, బ్రాహ్మ్యం
బాజననము, గ్రహము శని
రాజీవాసనుఁడు, పతి ఢా క్షరంబునకై నన్. (29) 17

క. గగనము బీజము, వర్ణం
బగురక్తము, కులము బ్రాహ్మ్యమధిదేవతదా
నగువాణి, గ్రహము శుక్రుఁడు
నగణిత లాభంబు ఫలము ణా క్షరమునకున్ (30) 17

క. కరువలి బీజము, భుజగే
శ్వరుఁడధిపతి, గ్రహము గురువు, క్షాత్రము కుల, మం
గ రుచియు గౌర, మవిఘ్నో
త్కరహర్షము ఫలము దా త కారంబునకున్. (31) 1

క. వైశ్రిరాజ్యము కులమధిపతి
మారుతభుగ్భుజుఁడు, గ్రహమమరగురుఁడు, ఫలం
బారణము, కాంతి శుక్లా
కారము, బీజంబు శుచి థ కారంబునకున్. (32) 1

క. ఇలబీజము, రుచిశ్యామము,
ఫలంబు ధృతి, గ్రహము గురుఁడు బాహుజమరయన్
గులమగు, నధినాథుఁడు దా
నలరఁగ నందీశ్వరుండు దా క్షరమునకున్, (33) 178

క. తెలుపై నట్టి గ్రహం, బధి
పాలుఁడు భాస్కరుఁడు, కులము బాహుజ, ఫలం
బోలి ధృతి, జలము బీజము,
క్రాలెడు రుచి, పీఠమగు ధ కారంబునకున్ (34) 179

క. గౌరము వర్ణము, వంశము
వైరాజ్యము, గురుడు గ్రహము వరుణీశుఁడగున్
భూరి పరితాపము ఫలము
నారయ బీజంబు ... నా క్షరమునకున్ (35) 180

క , , (36) 181

క. అనిలము బీజము, గ్రహమగు
శని, విఘ్నేశ్వరుఁడు భర్త, శూద్రము కులమా
తనురుచి గౌరము, ఫలముగ
ననుపడు రత్నప్రదంబు ఫా క్షరమునకున్. (37) 182

క. ఆరోగ్యదంబు ఫలమా,
గౌరమురుచి, బీజమవని, గ్రహమరయంగా
సౌరి, పతులమర వైద్యులు
నారాజాన్వయము బాక్షరమునకున్. (38) 183

క. ఆతోయము బీజంబగు,
ఖ్యాతిగ దైవంబు భద్రకాళి, కులముదో
ర్జాతము, శనిగ్రహము, శుభం
బాతతఫలమెలుపువన్నె భా క్షరమునకున్. (39) 184

---

181 'పూ'కు సంబంధించిన పద్యము మూలములోనె లేదు.

క, ఆభర్త కాలరుద్రుండు,
క్షోభఫలము గ్రహమర్కజుండు శ్యామంబా
శోభయు జననము తాగ్రం
బాభపదము బీజమరయ మాతృకమునకుఁ. (40) 185

క. వెన్నెల రాయండు గ్రహము,
వన్నె తెలుపు, ఫలము లక్ష్మి, వైశ్యంబు కులం
బెన్నఁగ కరువలి యేలిక
యన్నయ బీజంబుగాలి యా తృకమునకున్. (41) 186

క. సిరిసైదోడు గ్రహం, బం
గరుచి యెఱుపు, బీజమగ్ని, తాత్రముకులమా
వరుఁడు కృశానుడు, దాగా
కరణంబు ఫలంబగున్ ర కారంబునకున్. (42) 187

క. అంగరుచి నల్పు, చితమా
తంగుఁడు (?) పతి ఫలము జాడ్యము,శని గ్రహమా
రంగుబీజము ధరసే
కాంగ కులము వైశ్యమాలకారంబునకున్.

క. వైరాగ్యం బన్వయ మగు
నారోగ్యాయుష్యముల్ ఫలావళి. శ్వేతం
బౌరుచి, పతివరుణుఁడు, కవ
తారిగ్రహము, బీజ మొప్పు వా తృకమునకున్.4(44) 189

క. పరిపాలిని కమల, నభం
(బరయఁగ) బీజము, శశిగ్రహము, వన్నియ బం
గరురుచి, విభూతిఫలవై
ఖరి, వైశ్యంబన్వయము శ కారంబునకుఁ. (45) 190

క. కమలారిగ్రహము, దైవము
ఖమణి, ఫలము భేద, మాశుగము బీజము, ర
క్తిమ చాయ, కులము వైశ్యము,
క్రమముగ నూహింప ష కారంబునకున్. (46) 191

క. పవనాప్తుఁడు దాబీజము,
దేవియువాణి- రుచిమెఱుపు, గ్రహము విధుడు- మూ
డవ కులము కులము, సంపద,
కవఁగూడుట ఫలము, దా స కారంబునకున్. (47) 192

క. వరుఁడీశానుఁడు, రజనీ
వరుఁడు గ్రహము, ముక్తి ఫలము, వసుమతి సుశ్రీ
కర విజయము, రుచిగౌరము
గరిమ కులము వైశ్యమగు హ కారంబునకున్. (48) 193

క. నలినారి గ్రహము, జాడ్యము
ఫలమగు, భూతములు పతులు, ప్రిథగౌరము, న
తుహ-లమును శౌద్రము, బీజం
బలరంగా జీవనంబు శా క్షరమునకున్. (49) 194

క. నరసింహుండధి నాథుం,
డరయగ్రహము రుద్రు, డన్వయము శౌద్రము, తె
ల్పురుతను రుచి, ఫలము శుభం
బరుదుగ బీజంబు మిన్ను క్ష కారంబునకున్, (50) 195

9. సంయుక్తాక్షర ప్రయోగము

తే. గీ. మొదలసంయుక్త వర్ణంబు గదిసెనేని
మఱువ కారెంటికిని గ్రహమైత్రివలయు
నిదివిచారింపరేని గృతీశ్వరుండు
పిడుగు మొత్తినగతిఁగూలు బిట్ట బిట్టు. 196

---

192 రెండవ చరణములో యతిస్థానము సరిగా లేదు.

196 సు. సా. లో. 242 ప

క. పొందెడిచోఁగి యానుకూల్యము
బొందంగఁ గూర్చి తగం బ్రయోగింప సుకృతీ
సందర్భింప గణాక్షర
బృందంబిరువురకుఁ జాలఁ బ్రీతి యొనర్చున్. 197

క. తలపోసి గద్య పద్యా
దుల గణముల్ గ్రహములకు నుందొరయుడు మైత్రిల్
గలుగఁగఁ జెప్పిన హస్తా
మలకముగాదె ఫలంబు మహి నిరువురకున్. 198

ఉ. లక్షణమెంచి కైత మొదలన్ సుగణాక్షరముల్ ఘటింప రెం
డక్కర నేలు నేలగలయంతయు, సూరెల రాచచేసి కాం
బ్లా (?)క్కట కొల్వగా మెఱసి యోజయ నిచ్చలుఁ బిచ్చ
లించు దా
పెక్కడి గబ్బముల్ వెలయు నెల్లరు మెచ్చ(చునందు)
రెప్పుడున్. 199

కవి కంఠపాశే:-

అక్షరే పరిశుద్ధేతు నాయకో భావ ఉచ్యతే 200

చమత్కార చంద్రికాయామ్:-

న్యస్తాః కావ్యముఖే వర్ణా స్తత్తద్దైవ మూర్తయః
కర్తుః కారయితుః శ్రోతుః కల్పయంతి శుభాశుభమ్. 201

10. అక్షర గ్రహాలకు ఫలితార్థము.

తే. గీ. అదులకు రవి, కాదులకవనిజుండు,
చాదులకు బుధుఁడు, కవి టాదులకును
తాదులకును గురుండు, శని పాదులకును
యాదులకునెల్ల శశియుగ్రహములు రామ! 202

---

198 సు. సా. లో 244 ప

200. అ. రం ఛం. ప 129

201. అ. రం ఛం. సం. 130 సు. సా. లో. 228 ప.

11. అక్షరాణాం వర్ణవివేకః

అలంకార సంగ్రహే :-

ద్విజాయితేః పంచదశ పూజ్యాః కచటవర్గజాః
నృపానప్యయాస్తు పరవా వర్ణా ద్వాదశ సంస్కృతాః
యలహాశ్చసా వైశ్యకులజాః పూజితాశ్చషట్,
క్షకరా శూద్రకులజా స్త్రయోవర్ణాః ప్రకీర్తితాః 203

ఆంధ్రభాషాయామ్:-

అథర్వణచ్ఛందసి:-

క. వసుధామరులకుఁ గచటలు
వసుధాపతులకును దపరవలు, వైశ్యులకున్
యసహాలశషలును, శూద్రుల
కసమున క్షకరలుం జెప్పనగుఁ బద్యాలిన్. 204

కవిసర్పగారుడే:-

సీ. కాదిత్రివర్గవర్ణాదికి మౌక్తిక
వజ్రభూషలు తెల్పు వస్త్రచయము
తపవర్గ రవవర్ణ తతి కబ్జరాగంబు
తొడవులు వలువలు లోగరుచాయ
యలశషసహ బీజములకగు పుష్యరా
గా భరణములు పీతాంబరములు
క్షకరమ్ములకు నీలాలసొమ్ములు కారు
కొనుసీలివన్నెల కోకలెల్ల

తే. వరుస నీవాల్గు తెఱఁగుల వర్ణములకు
ననుభవంబగు దివ్యంబు నానబాలు
నాజ్యమును గమ్మదేనియ యాసవంబు
దీనిఁదెలియు కేగతిఁ గవియానుజగతి 205

203 అ. రం. ఛం. సం 128

204 అ. రం. ఛం. సం 126 ప సు. సా. లో. 239 ప.

205 అ. రం. ఛం. సం 133 సు. సా. లో. 133 ప.

అనంతచ్ఛందసి:-

క. ఆదులు వర్గత్రియమును
భూదేవతలు, తపవర్గములు రవలున్ క్షా
త్రీయుతులు, యలశష సహ
లాదట నూరుజులు. శేషరాఖ్యలు శూద్రుల్. 206

42. తత్త్వాక్షర:

వాదాంగచూడామణౌ:-

క. పరఁగఁగ అ ఆ ఏలును
వరుసఁ గచటతపయషలు ధ్రువంబుగఁ బడయున్
ధరబవన బీజములు గో
వరవాహన! సకలలోక వందితచరణా! 207

క. క్రమమున ఇ ఈ ఐ లును
రమణ ఖ ఛ ఠ థ ఫ రసలును రాజిలఁబడయున్
విమలముగ నగ్నిబీజము
లమరఁగఁ దలపింప శంబరాంతక హరణా! 208

క. మన్నగ ఉ ఊ ఓలును నా
మెన్నగ గజడదబలహాలు నీకదియునునౌ
బన్నగ భూబీజంబులు
పన్నగవరశయన బాణ ! పన్నగ భరణా! 209

క. ఆరయ ఋ ౠ ఔలును
సారపు ఘ ఝ ఢ ధ భ వళలు సరవిఁ బడియున్
దోరపు జలబీజంబులు
ఘోరాసురపురవిదార! గోధ్వజ కలితా! 210

---

206 ఆ. రం. ఛం అ 2 ప127

207 సు. సా. లో 209 ప

208 సు. సా. లో. 210 ప

209 సు, సా. లో 211 ప

210 సు. సా. లో 212 ప కాని ప్రారంభ పదము భిన్నము గానున్నది.

క. ౡ ౡా అం జ ఞ ణ నవలు
పలు విధములై వెలుంగు శక్తులు పదియున్
గలుగ గగన బీజముల నా౯
దెల్లముగా మాద్రివాది దివిజస్తుత్యా! 211

ఇది ప్రస్తరించు లక్షణములు:—
అ ఇ ఉ ఋ ౡ య అయినవర్ణాల కిందను అ విడిచి ఆదులు పదిన్ని, కాదులు, యాదులు వ్రాస్తే యేర్పడును. ఇందులో అనలానిలవర్ణ సంయోగం పద్యాదిని రాకుండ బరిహరింపవలెను. 212

ఇందుకు ఫలాలు—
ఆంధ్రభాషాయాం:—
అధర్వణచ్ఛందసి:—

గీ. గగన బీజంబు పేదతీకంబు; వగపు
వాయు బీజంబు; మృతిఁజేయు వహ్ని బీజ;
మంబు బీజంబు సంతోష; మవని బీజ
మఖిలసంపత్కరంబు పద్యాదియందు. 213

13. అమృతాక్షర వివేక:

కవికంఠ పాశే:—
అకచటతపయశ వర్గాదమృతం ప్రోక్తం విషాణి దీర్ఘాణి. 214
ఆంధ్రభాషాయాం:— 215
అధర్వణచ్ఛందసి:—

క. అమృతాక్షరములు హ్రస్వము
లమరంగ దీర్ఘములు విఫలము లనబడు వీనిఁ
గ్రమమున అకచట తపయశ
సముదయమునఁ దెలిసి నిల్పఁజను పద్యాదిన్. 216

---

211 సు. సా. లో 213
214 ఆ. ఛం. ఛం ఆ 2 ప 137
216 సు. సా. లో 215 ప

దీర్ఘాలు విషాలైనందుకు లక్ష్యం:—

వేములవాడ భీమన్న:—

క. కూరడుగము, కాయడుగము
ఆరంగా నల్లి పచ్చడని యడుగము మా
పేరామీద పోకడిగినన్
బారమ్మున (?) వేసినట్టి బ్రాహ్మఁడు దెల్లెఁ. 217

క. వినబడుదీర్ఘము విషమగు
ననియు నిజమ్మగును సంయుతాక్షర మైనన్,
మునుపటి గుణములు విడివడి
తనరన్, వేరొక్క గుణము దాల్చును రామా! 218

విశ్వేశ్వరచ్ఛందః-

క. శ్రీకారము ప్రథమంబున
ప్రకటముగనున్నఁ జాలు బహుదోషములన్
వేకుంచి శుభములొసగును
ప్రకృతము నినుము సోకు పరుసము బోలెఁ. 219

టీక:- శ్రీకారంబెటువలె నంటె—శవర్ణ, రేఫ, ఈకారములు కూడగా శ్రీకారమాయెను. అందు శవర్ణరేఫలకుగ్రహం చంద్రుడు. కనుక ఈకారానకు గ్రహంసూర్యుడు. వారిద్దరి కన్యోన్యమైత్రి. కనుక శవర్ణ ఈకారముల కధి దేవత లక్ష్మి. రేఫకు అగ్నిదేవత. అయితేనేమి అగ్నిలక్ష్మి ప్రదుండు. ఇందుకుసమ్మతి. 220

చమత్కార చంద్రికాయాం: (   ) 221

---

217 మూలములో 'పోకడిగిన' అనియున్నది.

218 అ. రం. ఛంఅ 2 ప 140 లో సంబోధనమాత్రము లేదు.

219. ఈ ఇది లక్షణసారములోనిది యని, అ. రం. ఛం. అ 2. ప 145 గా నుదహరింపబడినది. అచ్చొరపాటని తెలియవచ్చుచున్నది. ఇట్లే ఈపద్యము సాలక్షణసారములోఁగూడ నుదహరింపబడినది.

220 అ. రం. ఛం లో. 142 క్రింది వచనము

221 ఉదాహరణ ఈయ మరచినాడు. కాని అ.రం. ఛం అ 2 సం 143 గా నున్నది

కవికంఠపాశే:—

క. పంచమ వర్గాక్షరముల
నెంచింపక నేశ్వ మిత్వమిడి కృతి మొదలన్
నుంచిన కృతిపతి మిక్కిలి
సంచలితైశ్వర్యుఁడగుచు జడుగతిఁదిరుగున్. 222

క. చొక్కపు పయి శాక్షరములు
తక్కిన వర్ణములయందు తలకట్టత్వం
బక్కజముగఁ గొమ్ము దీర్ఘము
మక్కువతో నియ్యఁబతికి మంగళమమరున్ 223

గోకర్ణచ్ఛందసి:-ఋషిప్రోక్తే—
లక్ష్మీ ర్భిదో......... చ్ఛేద్దుతాశనాత్ 224

వ. అనుట అగ్నియు లక్ష్మీప్రదుఁడైన దేవర అనిన్ని శ్రీకారం
లక్ష్మీస్వరూపమనిన్ని ఎరుగవలెను. 225

14. అ క్ష రా ణాం గ త యః

కవికంఠపాశే:-దైవన్యతిర్యగ్గౌరవద దావర్ణః (?) తత్క్రమమ్.
లఘువో దేహ (?) కచటతపాఅథనరాదిభూ ఇతి. 226

ఆంధ్రభాషాయామ్:-

అథర్వణే:-

క. సురవర తిర్య గ్గిరవ
వరగతులగు భూసురాది వర్గాక్షరముల్
గురులఘువులు నరసురగతు
లరిరాయ విఘాల; సోమయవనీపాలా! 227

---

222 కవికంఠపాశము సంస్కృత రచన. కావున నీపద్యము దేనిలోదో?

224 ఆ. రం. ఛం ఆ 2 సం 148, 149 లలో వేరువేరుగా చెప్పఁబడిన భాగమం తయు నిచ్చట ఒకటిగాఁ జెప్పబడినది. కాబట్టి యిదియె సరియైనదిగా భావించవచ్చును.

225 ఆ. రం. ఛం. ఆ 2 సం 144

227 ఇది అథర్వణ కృతము కాదు. ఈసంబోధనలు శ్రీధర ఛందస్సు (క్రీ.శ.1350) లోనివి యని తెలియుచున్నది.

కవిసర్పగారుడే:-

సీ. నణమజఙ హీనంబగు వర్గకం
చకములఁగల్గు నక్షరములెల్ల
నిరయంగఁగుఱుచలై నిర్జర గతులగు
నిరుదలై యుండిన నృగతులగును
న ఋఋా ళ ళా ఙ ఞ ణ మలు రేఫవిహీన
యాద్యష్టకమును దిర్యక్క్రమంబు
లగుగాని రేఫ యధోగతి యగు నింక
బ్రత్యేకదళము తేర్పడఁగ వరుస
తే. గీ సురనృగత్యక్షరంబులు శుభములొసగు)
మధ్యఫలద తిర్యగ్గత మాత్రకాళి
నిరయగత వర్ణమొక్కటి నెరయఁగాదు
బ్రౌఢకవులు రచించు కబ్బముల మొదల, 228

అల్పప్రాణవర్గాః

అల్పప్రాణ వర్గాణాం ప్రథమతృతీయా అంతస్థాశ్చాల్పప్రాణాః
యథాతృతీయాస్తథాపంచమా ఇతరేసర్వే మహాప్రాణాః 229

అథర్వణచ్ఛందసి:-

క. అల్పప్రాణములతిమృదు
జల్పోచితవచన పఙ్క్తి ఝ భ ఘ ధ ఠ మలొ
నల్పకఠోరాక్షరము బ
వల్పొటగునవి మహాయుత ప్రాణంబుల్. 230

అక్షరాణాంగద్యపద్యేన తత్స్థాన ప్రయోగ నిషిద్ధా. 231

సాహిత్యరత్నాకర:

మల్పప్రుదరిసంస్థాశ్చక నరహాచటే (?)
కలహదాయకా॥ చతుర్థకీతి॥ 232

---

228 అ. రం. ఛం. అ 3 ప 149 మూలములో పోయిన కొంతభాగమును అ. రం ఛం. లోని పద్యమునుండెత్తి కుండలీ కరణములోఁ జూపించితిని.

229 అ. రం. ఛం. అ 2 సం 152   230 అ. రం. ఛం. అ 2 క 153

15 విషమాక్షర విచారము 233

ఆంధ్రోక్త మగండచ్ఛందసి:-

క. అకచట హలపంగ నేనును
బ్రకటితముగ బుతుల గిరులఁబడు నొక్కంటన్
నికటముఁగ గూర్చి పద్యము
సుకవులు పత్రిభులకే రసభదము లగుటన్. 224

అనంతచ్ఛందసి:-

క. పురశర రసగిరి రుద్రుల
సరయు న క చటతపలిడుట యనుచిలిపయ్య
క్షరములు సరచఛ జంబులు
బరిహరణీయంబు లాదిఁ బంకజనాభా! 235

కవిసర్పగారుడే:-

క. సంగతిగఁ గృతుల స్త్రీపుం
లింగంబగు శబ్దములు మొదల లెస్సగు నిల్పన్
వెంగలి బుద్ధి నపుంసక
లింగంబగు శబ్దమిడిన లేవు సుఖంబుల్. 236

చ. రసగిరి రుద్రసంఖ్యలను రాదొన గూర్ప స్వరాదివర్ణముల్
వసుధహాకారమున్ క్షరట వర్ణచ వర్ణములన్ దలంపగా
నస జగడంబు వాగు లిడనైదగుచోట్ల హలాది వర్ణముల్
బొసగదు చెప్పనాది రసముల్ చజముల్ గడియింప వర్జ
ముల్. 237

అథర్వణే:-

క. ఇ ఈ బు బూ జ ఛ ఝ ఞ ట శ ధ ణ
ధలు, పపబభములు, సరణాలతతి, హాక్షసులుఁ

---

234 ఆ. రం. ఛం. ఆ 2 ప 155 సు. పా. ప 217

235 ఆ. రం. ఛం. ఆ 2 ప 157 సు. పా. ప 218

236 ఆ. రం. ఛం. ఆ 2 ప 160. సు. పా. లో 265 ప.

237 సు. పా. లో 219 ప.

నెలకొనఁబద్య ముఖంబున
నిలుపరు సత్కవులు శాస్త్రవిద్యము లరుటన్. 238

ఇందుకు ఆదికవిలక్ష్యములు—భీమన్న:-

చ. హనుమది సీతపోత వసుధాధిపుఁ డారయ రావణుండు ని
శ్చయముగ నేను రాఘవుఁడ, జాహ్నవి వారధి, మారుడంజనీ
ప్రియలినముంచు సింగన విభీషణుచా గుడిమెట్ట లంక నా
జయమును బోత రక్కసుని చావును నేడవనాఁడు సూడుఁడే. 239

టీక. 1 హకారం 5 సకారం 11 ధకారం

శరభాంకుడు:-

ఉ. చాపముగాన పర్వమును, చక్రిని బాణముగాఁగ నారిగాఁ
బాపవరేణ్యుఁ జేసి తలపక్ త్రిపురంబులఁ గాల్చవే మహా
దీపిత తీవ్రకోపమున దేవత లెల్లనుతింప నాఁటి విల్
పాకపు డిల్లిమీఁద టెగఁ జాపగ దే శరభాఁక లింగమా!

టీక-చకారం, 6హకారం, 11 కకారం. ఇట్లనఎరుంగవలెను.240

16 దేవతా వాచక భద్ర వాచకాలు

కవికంఠపాశే:-

దేవతా వాచకాశ్శబ్దాయేచ భద్రాది వాచకాః
తే సర్వేనైవ నింద్యాస్స్యుర్గణతో లిపితోఽపి వా, 241

సాహిత్య చూడామణౌ:-

అథసిద్ధి ప్రణవాది శ్రీచంద్ర సూర్య దీర్ఘాయుః
ఆరోగ్యకుశల వాశీసాగరమేఘాని మంగళాశ్శబ్దాః 242

ఆంధ్రకవిసర్పగారుడే:-

క. తరణీందు భద్రసాగర
గిరికుశలారోగ్య మేఘ కీస్తుత్యాయు

---

238 సు. సా. లో 220 ప   239 సు. సా. లో 239 ప
240 సు. సా. లో 224 ప

241 ఆ. రం. ఛం అ 2 ప 164
242 ఆ. రం. ఛం. అ 2 ప 165

స్ఫురదములు కీర్తి సుమనో
త్కరాది వాచకము లిడఁగఁదగుఁ బద్యాదిన్ 243

గీ. దేవతావాచకముల వర్తిల్లె నేని
భద్రవాచకములఁగూడి పరగెనేని
సగణ సంపర్కలబ్ధిఁ దగియె నేని
గూరిసంయుక్త లిపులైనఁ గూడు మొదల. 244

కావ్య చింతామణి— తాతంభట్లు—

క. నిరుపమ కావ్యాదిని సుర
వర భద్రాది ప్రశస్త వాచక పదముల్
బెరసిన దదుష్టగణా
క్షరదోషముల్ జయించిన సంపద నిచ్చున్. 245

అనంతచ్ఛందసి:-

క. తనరఁగ శుభ వాచకములు
ఘనమలరగ దేవవాచకంబులునై పే
ర్చిన గణములు వర్ణంబులు
ననింద్యములు కృతుల మొదల నహిపతి శయనా! 246

దేవతా వాచకంబులకు లక్ష్యములు—

ఏకావళియందు 'ప్రాలేయాచల కన్యకా' యనుట; కల్పవల్లరి యందు 'హేరులు (?) మవలంజేయును; మరియు ఉభయకవి మిత్రవిరాటపర్వన్యాదౌ [శ్రీ]యున' గౌరీనాబర'గు చెల్వకు' యనుట గల్గియుండును. 247

భద్రతా వాచక లక్ష్యములు:-

కాళిదాసస్య శ్యామలా దండకాదౌ వ్యక్తం 'జయ మాతంగ తనయే జయ' ఇతి; నంది తిమ్మయ త్రిస్థలి దండకం 'విజయ నగరిన్ హేమకూటంబునన్ నిల్చి పంపా విరూపాక్షునిం గొల్చి' యనుట గల్గియుండు నిటున......... 24

243 ఆ. రం. ఛం. ఆ 2 ప 166 244 ఆ. రం. ఛం. ఆ. ప 2 167
245 ,, ,, 168 246 ,, ,, 169

(షట్పలద, రగళె

పాలకురికి సోమనాథ మహాకవి కృతము)

—(మందానిల:- మధురగతి రగడ

శ్రీమదనాది విముక్తం భక్తం
ప్రేమకళాపంయుక్తం ,,
ఉత్సాహ గుణాసక్తం ,,
కుత్సిత కర్మ వివిక్తం ,,
లోకాచార విరక్తం ,,
లోకానుగ్రహ శక్తం ,,
స్నిగ్ధ వచస్సం ప్రోక్తం ,,
జగ[1]ద్భరణ నిత్యాక్తం ,,
వేదాంతరహస్యాక్తం ,,
బోధాఖ్యా[2]శ్రయయుక్తం ,,
ధర్మారంభోద్యుక్తం ,,
అర్జిత భూరి వివిక్తం ,,
నిర్జిత మోహాద్రిక్తం ,,
మంగళతర సద్వ్యక్తిం ,,
అంగసుసంగ నివృత్తం ,,
ఆచారాశ్రిత చిత్తం ,,
శ్రీచరతోషిత విత్తం ,,

(లలితె)=ద్విరదగతి రగడ.

శ్రీలింగ నిష్ఠాగరిష్ఠ మాహేశ్వరం
శీలవ్రత క్రియాశ్రేష్ఠ ,,
ప్రారబ్ధపర్యంతకారి ,,

1. త్వతాస 2. ఖ్యశ్రీ

సారసజ్జన మనోధారి మాహేశ్వరం
ఉక్తిగమన ద్వితయ వంత ,,
యుక్తి పూర్వాంగ మితశాంత మాహేశ్వరం
వీరవ్రతం మహోదారి ,,
పారలౌకిక సుఖాకారి ,,
శ్రద్ధావరం సత్వశుద్ధ ,,
సిద్ధగురులింగ సన్నద్ధ ,,
తుష్టాంత రంగ గుణహీన ,,
కష్టకర్మ చయూవహీన మాహేశ్వరం
శస్త్రతర వర బుద్ధిహస్త ,,
అస్తిభావైక విశ్వస్థ ,,
అన్యచింతాతీత ధన్య ,,
సన్న్యాయ మార్గ జనమాన్య ,,
వీరాగ్ని సంగతి శివాత్మ ,,
నైక పతిదృష్టి వ్రతాత్మ ,,

ఉత్సాహ—తురగవల్లవరగడ

శ్రీశివాభిధాన లింగసావధాని సుప్రసాది
పాశమోచనార్పణ క్రియాభిమానిత ప్రసాది
ఇంద్రియాదిమిత సమస్తవస్తు భేదక ,,
బిందు నాదకాలకర్మ చక్రసాధక ,,
లింగముఖ నివేద్యమాన శబ్ద సేవక ,,
లింగతత్స్పర్శ సుఖసమర్పణ ప్రియ ,,
రస్యమాన సర్వవిధరస సౌఖ్యదర్శక ,,
దృశ్యమాన సద్వరూప సుఖసమర్పక ,,
దివ్యతర సుగంధసుఖ సమర్పణ ప్రియ ,,

భవ్యతర విశిష్ట సర్వగుణ గణాశ్రయ ప్రసాది
దేశిక ప్రసన్న భావ భాజనస్థల ,,
శ్రీశివాతిశయ కృపాసముద్ర భూతల ప్రసాది
చారు తర చరాభిమాన లింగ 1 లాలిత ,,
సారసార భూత పాద వారిలాలిత ,,
పావన ప్రసాద ఘనమహత్త్వ కోవిద ,,
కేవలావధాని గుణ నిరస్త దుర్మక ,,
శుద్ధసిద్ధ సుప్రసిద్ధ తత్త్వ సుఖమయ ,,
వేద్య మానసనుగుణ ప్రహరణ నిర్దయ ,,
సూతక భ్రమావికల్ప జాతనిగ్రహ ,,
వాత మిశ్రలక్షణ ప్రతీత నిగ్రహ ,,

(లలిత=త్వరదగతి రగడ.

శ్రీమన్నిరూఢ గాఢానుభవ దివ్యప్ర
భామయ నిరామయ ప్రాణలింగేశ్వరం
వ్యామోహదూరకలికామ సంహారవి
శ్రామవిద్యామయ ప్రాణలింగేశ్వరం
అంగలింగోద్భవస్థల పరిజ్ఞానపా
రంగత సుసంగత ప్రాణలింగేశ్వరం
అంగస్థలం జీవలింగం శివేశవి
ద్యాంగనాలింగిత ప్రాణలింగేశ్వరం
దేహోహమింద్రియాణ్యహమితి వికల్పనం

1 జాలిత

దోహసంహారక ప్రాణలింగేశ్వరం
సోహం శివోహం శివోహమితి నిత్యంస
మాహితోత్సారక ప్రాణలింగేశ్వరం
మంగళమనోహస్త సమ్యగ్ధరమహా
లింగస్వరూపక ప్రాణలింగేశ్వరం
భృంగచంపక పదాత్మజ్ఞానపారవ
శ్యంగతా లేపక ప్రాణలింగేశ్వరం
హృద్యశివయోగ నిశ్చలతరసమాధి నిర
వద్యాను భావయుతు ప్రాణలింగేశ్వరం
ద్వైతమిథ్యాకుమత-వాద 1 బృంద ధ్వాంత
శీతకర సురుచిర ప్రాణలింగేశ్వరం
స్ఫీతపరమాద్వైత సద్భక్తి ఘనరస
పోషితస్వసీపతి ప్రాణలింగేశ్వరం
సత్యవిజ్ఞానమయ సద్గురు కృపాలబ్ధ
తత్త్వమసితత్పర ప్రాణలింగేశ్వరం
కృత్యకర్మాకృత్యకర్మపాశచ్ఛేద
నాత్యధిక విద్వర ప్రాణలింగేశ్వరం
జీవద్విముక్తోభవిమ్మృతి శ్రుతిశతివ
చోవిశేషార్థక ప్రాణలింగేశ్వరం
వ్యావహారిక దృష్టి సత్యసద్భావమా
యావిలాసత్యయ ప్రాణలింగేశ్వరం
నిత్యంతరతిశోక మా త్మేతి పరముఖ్య
శ్రుత్యర్థ కీర్తిత ప్రాణలింగేశ్వరం
ప్రత్యక్షభూత నిర్మల జీవలింగవ్య
త్పత్తి సహ వర్తిత ప్రాణలింగేశ్వరం

---

1 వృంద

మందానిల=మధురగతి రగడ.

శ్రీపరమానందోదయ శరణం
వ్యాపిత ఘనమహిమానిధి ,,
నిజలీలా పరివర్తిత ,,
త్రిజగజ్జన సంకీర్తిత ,,
సర్వానుగ్రహనేత్రం ,,
సర్వవశైక కళత్రం ,,
నిర్భీకృత నిరావరణం ,,
గర్భీకృత పురహరణం ,,
స్వచ్ఛందాచార పరం శరణం
స్వచ్ఛతర జ్ఞాన తరం శరణం
పరమాకాశ శరీరం శరణం
పరతత్త్వైకాకారం ,,
స్వవినోదాదృత పిండం ,,
శివసుఖరత్న కరండం ,,
భక్తియశోన్విత భోగం ,,
త్యక్త మహామల భాగం ,,
స్వయమేవ స్వయశః ప్రియ శరణం
జయజయజయ శబ్దాశ్రయ శరణం

మందానిల=మధురగతి రగడ.

శ్రీమన్నిస్సంగం లింగైక్యం
వ్యోమాతీతాంగం ,,
సుమహాద్భావ కరం ,,
సమరసరూపధరం ,,
పరతర వస్తునిజం ,,

---

1 సర్వశైక

—: మంధానిల :—

పరిపూర్ణ నిరంజన లింగైక్యం
నష్టాష్టవిధార్చన ,,
షష్ఠబ్రహ్మార్ణవ ,,
నిశ్శేషం నిశ్చల ,,
నిశ్శబ్దం నిష్కల ,,
బహిరంతర శూన్యం ,,
ఇహపరలోకాన్యం ,,
స్తిమితోదధిసమశమ ,,
హిమశిఖ యోగశ్రిమ ,,
ఘనషట్స్థల బీజం ,,
వినమితగణరాజం ,,
సాక్షిదయాత్రిష్ఠతి ,,
సాక్షాద్రై పురపతి ,,

మ॥ నిరవద్యాకుల షడ్విధస్థలద దివ్యస్తోత్రము భక్తియిం
నిరుతం కేళ్దొడపెళ్దొడోదిదోడె తచ్ఛ్రబ్దార్థమం భక్తియిం
పిరదుం తాళ్దొడపేళ్దొడం పరమ సమ్యజ్ఞానమం మాళ్వనై
పుర సోమేశ్వరదేవనం బెనలిదేం చోద్యం మహాసాధ్యమే ?.

కం॥ అష్టోత్తర శతవిధదిం
దిష్టను షట్స్థలద సుప్రసంగ వనోరదం
స్పష్టతరోక్తి గళిందం
శిష్టశ్రీసోమనాథ సద్గుణయూథం.

— సంపూర్ణము. —

గత సంచికలోఁ బ్రకటిత మయిన "చెన్నబసవ రగడ" తో
పాటు సోమనాథుని లఘుకృతులందలి యీ షట్స్థలరగడకూడ మహ
బూబునగరోన్నత పాఠశాలాధ్యాపకులయిన శివ శ్రీ నాగలింగ శివ
యోగి గారి తాళపత్రి గ్రంథసంచయము నుండియే సేకరింపఁబడినది.
వీరశైవ విజ్ఞానము భక్త, మాహేశ్వర, ప్రసాది, ప్రాణలింగి, శరణ
ఐక్యస్థలములను షట్స్థలవిజ్ఞానముపై నాధారపడియున్నది. ఈషట్స్థల
ములను గూర్చినప్రామాణిక గ్రంథము శివయోగి శివాచార్యుఁడు,
రేణుకాచార్యుఁడు అగస్త్యమహర్షికి బోధించినట్లుగా సంస్కృతభా
షలో రచించిన సిద్ధాంతశిఖామణి. ఈషట్స్థలములే యవాంతర భేద
ములతో 101 ఏకోత్తరశతస్థలములయినవి. సోమనాథుని లఘుకృతు
లలో నీ షట్స్థల రగడకూడ నశ్రుతపూర్వ మయినది. మూలము
నందలి పాఠము లర్థసంగతికి ననువుగాని చోటుల నించుక సవరించి
మూలపాఠములను పుటలయడుగున 1. 2 మున్నగు గుఱుతులతో
నుదాహరించితిని. బండారు తమ్మయ్య
పరిషదధ్యక్షుఁడు.

విజయనగర సామ్రాజ్యమును బరిపాలించిన కడపటి సంగమ
వంశ రాజులలోని ప్రౌఢదేవరాయల (క్రీ. శ. 1419-1446) కాలమం
దలి మతవాఙ్మయము వివాదములు.

మైసూరురాష్ట్ర ఓరగాముక శాశాలా ప్రధాన చరిత్రోపన్యా
సకులు, వీరశైవేతిహాసప్రవీణ శ్రీ బి. వి. శ్రీనివాస రావుగారు,
M. A. M. R. A. S. (Ceylon). F. R. A. S. (London)
(ఆంగ్ల వ్యాస రచయిత)
శ్రీ బండారు తమ్మయ్య (అనువాద కర్త)

సంగమవంశ రాజులలోని ప్రౌఢ దేవరాయల కాలము నాటి
మతవాఙ్మయమును గూర్చియు, వివాదముల గూర్చియుఁ దెలియుటకు

ముఖ్యాధారము కన్నడమున రచింపఁబడిన ప్రౌఢ దేవరాయన మహా కావ్యము. ఇది వార్ధక షట్పది చ్ఛందమున నిరువది యొకటి సంధులుగ, 1118 పద్యములలో రచింపఁబడినది. దీని కర్త మలె మల్లేశప్ప శిష్యుఁడగు అద్రీశప్ప. ఇతనితండ్రి బిజాపూరు ప్రాంతమందలి కొల్లాపురముపరగణాకు దేశాయిగా నుండిన అన్నప్ప. అద్రీశప్పకు సిద్ధాద్రిప్యమహాకవి యను నామాంతరము గూడఁ గలదు. అతని కాలము క్రీ. శ. 1580. శ్రీ ఆర్. నరసింహాచార్యులుగారి కర్ణాటకవిచరిత్ర మూఁడవ భాగము (పుటలు 305-306). నాగవర్మ కృత కర్ణాటభాషా భూషణమునకు మైసూరురాష్ట్ర విద్యాశాఖాధికారి శ్రీ Lewis Rice దొరగారు రచించిన యుపోద్ఘాతము చూచునది. ఈ కావ్యమునుబట్టి ప్రౌఢదేవరాయలకు ముకుందపెద్ది యను కందాళ దొడ్డయాచార్యుఁ డనెడి శ్రీ వైష్ణవుఁడు రాజగురువుగా నుండినట్లు తెలియును. అతఁడు గాఢమయిన వైష్ణవ మతాభినివేశము గలవాఁడు. భారత పురాణమును దొమ్మిదినెలలు ప్రౌఢ రాయలకుఁ జదివివినిపించిన తరువాత ముకుంద పెద్దియు నాతనితోడి వైష్ణవకవులు మఱికొందఱు రాజు సమ్మతితో నా భారతపురాణగ్రంథమును విజయనగర రాజవీథులలో గౌరవపూర్వకముగా నూరేగించిరి. దీనికిఁ బోటీగఁ బ్రౌఢరాయల వీరశైవ మంత్రి యయిన జక్కణార్యుఁడు వీరశైవ మత వాఙ్మయ గ్రంథముల మహత్త్వమును బ్రకటింప నాయత్తపడెను. జక్కణార్యుఁడు కుమార శంఖనాథుని శిష్యుఁడు. ఈ శంఖనాథుఁడు వీరశైవమతమందలి యేకవింశతి గురుసంప్రదాయమునకుఁ జెందినవాఁడు. అతఁడు ఏకోత్తరశతస్థల మను గ్రంథమును రచించెను. అది పురాతనుల వచనములను గూర్చియు, ముఖ్యముగ ప్రభుదేవర వచనముల గూర్చియు వివరించు నుత్తమ గ్రంథము. దీని కాతఁడే వ్యాఖ్యానమునుగూడ విరచించెను.

ఈ గ్రంథము నాతఁడు కలుమఠ ప్రభుదేవర, చామరసారాధ్యుఁడు, కెరస్థల నాగిదేవుఁడు, వీరనారాధ్యుఁడు మున్నగు 101 విరక్తులతోఁ గలిసి యూరేగించి గౌరవింపసంకల్పించి, దానిని రాజవీధులం దొక రాత్రిభాగమున నూరేగించెను. ఈ 101 విరక్తులు భూమిపై నవతరించిన శివుని ప్రమథగణములకుఁ జెందినవారు. (ఇండియన్ ఆంటిక్వరి సంపుటము 57 మెయి 1928, సంచికలు 1-12, పుటలు 77-88,; శాంతలింగ దేశికులు (క్రీ.శ. 1672) రచించిన భైరవేశ్వర కావ్యకథా సూత్రరత్నాకరములో నిరువది యేడవ కథగాఁ బైని బేర్కొనిన యేకోత్తరశతస్థల గ్రంథముయొక్క యూరేగింపునుగూర్చి వర్ణించెను. ధార్వాడులోని మురుగ మఠము శ్రీ నిరంజన ప్రణవ మృత్యుంజయ మహాస్వాములు ప్రకటించిన, కలుమఠ ప్రభుదేవ విరచిత లింగలీలా విలాస చరిత్రము, పుట 10 చూచునది.

వైష్ణవగురువయిన ముకుంద పెద్ది శివశరణులుగావించిన పూర్వోదాహృత మహోత్సవమును దన యింటి మిద్దెపై నుండి విలోకించెను. ఆతఁడు రాజమంత్రి యగు జక్కణార్యుని యెదుట వీరశైవులు గావించిన యీ యుత్సవము శవముల యూరేగింపువలె నున్నదని ప్రసంగించెను. ఆ వైష్ణవగురుని యెత్తిపొడుపునకు జక్కణమంత్రి కోపగించి వైష్ణవుల భారతపురాణము నూరేగింపు, వాస్తవముగ నట్టి శవముల యూరేగింపుగాని, శివశరణుల యూరేగిం పట్టిదికాదని మాఱుపలికి శివశరణుల యుత్సవము శివభక్తియను మాతృమూర్తికి జన్మించిన ముక్తి పుత్రిక జన్మదినోత్సవ మని నమ్మఁ బలికెను.

అందుపయి ముకుందపెద్ది శివశరణుల వచనములను రాగపూర్వకముగ గానమొనరింపఁ జేయవలసినదని జక్కణామాత్యుని హెచ్చరించెను. జక్కణార్యుని యాజ్ఞపయి నంత గాయకులొక శివశరణవచనమును ముకుందపెద్ది వినుటకయి గానమొనర్చిరి. ఆ వచనముయొక్క

భావార్థమును వివరించుటకు దాను సమర్థుడనుగానని జక్కనార్యుండు ముకుందపెద్దినే దానిని వివరింపఁ గోరెను. ముకుందపెద్దియు బనవసి పాలకుం డగు మమకార రాయని యాస్థానమున మార్దంగికుండుగా నుండిన యల్లమ, యచ్చట నటిగానుండి యకాల మరణ మొందిన కామలతతోడి ప్రణయసంబంధిక గాథలో జరిగిన యాశాభంగమును దెలుపునదియే యీ వచనమనియు నది కేవలము కల్పితమని తన యభిప్రాయమనియుఁ దెలిపెను. ఈ వాక్యములు విని జక్కనమంత్రి శివశివాయని చెవులుమూసికొని కొన్నినాళ్ళయిన తరువాత వైష్ణవ గురునినోట శివశరణుల వచనములఁగూర్చి యిట్టి మాటలను దాను వినఁజాల ననియు, మాయామోహ పరబ్రహ్మముల విషయమై యాతడు పల్కినది పట్టియసత్యమనియు నుగ్గడించెను. దాని యథార్థమును నీవే వివరింపుమని ప్రౌఢరాయ లాజ్ఞాపింప జక్కనమంత్రి తన యభిప్రాయమును వెల్లడించెను. అదియే సర్వసమ్మతమని సభ్యులామోదించిరి. ప్రౌఢరాయ లమందానంద మంది త్రిశర పదక' రుద్రాక్ష కంకణ ప్రదానములతో జక్కన నుచిత రీతిని సత్కరింప నిశ్చయించెను. ముకుంద పెద్దియు జక్కనార్యుని యొక్క రాజనభిప్రాయమును మార్చికొనవలసినదనియు తానుచెప్పినదే యావచనము యొక్క నిజభావమనియు దానిప్రకారము శివశరణులుమాయామోహములకు వశ్యులని, వారామాయామోహములకు చిహ్నములని విశదమగుననియు వాదించెను. ఇందు మూలమున యథార్థము నిర్ణయమగు వఱకు ప్రౌఢ రాయలుతాను జక్కనమంత్రికిఁ జేయదలంచిన సత్కారము నాపివైచెను. అందుచే మంత్రిజక్కనార్యుని యెదుట రాజసమక్ష మందుండిన చామరసంయ్యముందుకువచ్చి వైష్ణవగురుండగు ముకుంద పెద్దికి సరియైన సమాధానములను దాను బదియైదు దినములలోఁ

నిచ్చెదనని చెప్పి యచ్చటినుండి వెడలిపోయెను. ముకుందపెద్దియుండనని యింటికి మరలెను. అనంతరము ప్రౌఢిరాయలు చామరసాదాధ్యులు వచ్చులోపలఁ దనకు శివశరణుల గాథలనుగొన్ని నివేదించి యానందము కలిగింపుమని జక్కన మంత్రిని ప్రార్థించెను. రాజునకు వైష్ణవము నెడఁగల మొగ్గునుదగ్గింపఁదలంచి జక్కనార్యుండు నందు కంగీకరించి ఈ దిగువఁ జేర్కొనిన శివశరణులగూర్చియు శైవవిషయములగూర్చియు నాతనికి నివేదించెను.

(1) ఘట్టివాలయ్య, (2) బంధహారిబ్రహ్మయ్య (3) కాళిదాసు (4) మయూర భాణకవులు (5) బాడవిపుత్రుఁడు మాధవరాయఁడు (6) కళాపథకుఁడు (7) కావవీరభూపాలుఁడు (8) దేవరదాసిమయ్య (9) అనలదేవి (10) పౌలస్త్యుఁడు (41) మాదన విజయరాయఁడు (12) పాదియాత్రికుఁడు (13) వీరసంగయ్య (14) శక్కనమార దేవయ్య (15) శంకరదాసిమయ్య (16 గురుభక్తుఁడు (17 అష్టావరణములు (18) వాక్కుత్తముఁడు (19) ఉరులింగదేవుఁడు (20) లింగధారిశులమహిమ (21) నగజేంద్రుడు (22) గుణగర్భుఁడు (23) కరికాలచోళుఁడు (24) ఉదకదానమహిమ (25) అన్నదానమహిమ (26) భిక్షావల్లపుని శిక్ష (27) దేవేంద్రకీర్తి దేవేంద్రవల్లభుఁడు (28) జలదానము (29) కన్యాదానము (30) కాలచంగ పెరుమాళ్ళు (31) దేవరాజ మలయరాజు (32) కలుకన్న చోళరాయలు (33) ఉద్భటయ్య (34) సోమన్న (35) గోల్దాభుఁడు (36) లింగాభిషేకమహిమ (37) చండాపాధి భక్తుఁడు (38) అగ్గణిహోన్నయ్య (39) కమలాదేవి (40) పవనవాచిచిరుపులియూరు (41) ధృతరాష్ట్రుఁడు (42) ధనశూరుఁడు (43) కామదహనుఁడు (44) శంబరాసురుఁడు (45) అనిరుద్ధుఁడు (46) పింగళాక్షుఁడు (47) కొంగోలియూరు (48) సోమవ్వ

(49) లింగార్చనసిద్ధరు (50) అమరనీతి (51) వీరసంగయ్య (52) దాళోహితరాయలు (53) సుకుమారుఁడు (54) కలికంబరాయలు (55) మానకంజారుఁడు (56) భుజబలరాయుఁడు (57) ఫణితమహాత్ముఁడు (58) భద్రనాయకుఁడు (59) అరిభక్తుఁడు (60) రుద్రాక్షమహిమ (61) చేరమరాయుఁడు (62) నంబెన్న (63) శివవంచి (64) ఓహిలయ్య (65) బాచరసు (66) కుమారపాలఘూర్జరరాయలు (67) ఉపవాసి బ్రహ్మచారి (68) సావకుఁడు (69) సిద్ధరామేశ్వరుఁడు (70) సారంగరాయుఁడు (71) కేశిరాజయ్య (72) ఘంటాకర్ణనాథుఁడు (73) ముంగయ అక్కరిసి (74) చేరచోళపాండ్యుఁడు (75) మాణిక్యవాసుఁడు (76) నాగమాంబిక (77) నలాయిదాలిభావుఁడు (78) రక్కసబ్రహ్మయ్య (79) మహాకాలయ్య (80) నిర్మలరత్తి (81) రాత్రిహరి (82) శిరియాళుఁడు (83) హలాయుధుఁడు (84) బసవరాజస లీలలు (85) గొల్లాతి (86) బసవేశదర్శనము (87) మందారమల్లయ్య (88) బసవన లీల (89) చెన్నమ్మ (90) చిత్రిద సంగయ్య,

ఈతొంబది శివశరణవచనములను రాజువినిన పిదప, వీరభద్రప్రసాదమున చామరసుతినయుంటనే ప్రభులింగలీల రచియించి తెచ్చి ప్రౌఢరాయలకు సమర్పించెను.

చామరసారాధ్యుల చరిత్రను సంగ్రహముగ బాలకులకు వివరింతము. ఇతఁడు సహజవీరశైవుఁడు. సిద్ధనంజేశుఁడితనిని వీరశైవాచారమార్గుఁడని, అన్యమత కోలాహలుఁడని సంభావించెను. వీరశైవాచార ధీరుఁడయిన యీతఁడు రాజసముఖమునఁ బలుమాఱులు వైష్ణవులతో వివదించి జయించెను. ప్రభులింగలీల కర్తలగు 101 విరక్తులలో నీతఁడొకఁడు: రెండవదేవరాయలమంత్రి, వీరశైవ పండితుఁడయి, కవియై జక్కన దండనాథుని యాదరమున నీతఁడు

రాజాస్థానమున ప్రాముఖ్యమునొందెను. ఆంధ్రమున విక్రమార్క చరిత్రము రచించిన జక్కన మహాకవి నాదరించిన సిద్ధనమంత్రి కీతఁడాశ్రయుఁడు.

ఈతఁడు రచించిన ప్రభులింగలీల శివుని ప్రమథగణ నాథులలో నొకని యవతారముగ నిరహంకార సుజ్ఞానదంపతులకు జనించి ప్రభులింగ, ప్రభు దేవ, గుహేశ్వర లింగనామములతో వర్తిల్లిన యల్లమ ప్రభుని చరిత్రమును వర్ణించును. నిరంజనుఁడగు వతని శక్తి మహిమలఁ బరీక్షించుటకయి పార్వతీ దేవి పరమేశ్వరునితోఁ బంత మొనర్చి తనయందలి తామసగుణమును, బలహాల దేశమందలి బనవసిపురమును బరిపాలించు మమకారప్రభునకు మోహినీ దేవి యను భార్యయందు మాయ యను తనయగా నవతరింపఁజేసెను.

అల్లముఁడీ సంగతులనెఱింగి మాయా దేవి కుతంత్రములకుఁ బన్నాగములకు నెంతమాత్రము లొంగక యనిమిషునివలన లింగము బడసి మాయను మాయలబెట్టి జయించి కల్యాణపట్టణమునకేగి యచ్చట బసవేశ్వరుఁడు నిర్మించిని శూన్యసింహాసనము నధిష్ఠించె. భక్తవర్యులతో మనుభవగోష్ఠులకయి బసవేశ్వరుఁడు కట్టించిన అనుభవమంటపమున కధ్యక్షుఁడయి అటుపిమ్మట శ్రీశైలమునకుఁ బోయి యచటి కదళీవనమున వసించి బసవేశ్వరునకు కొంత ముందుగా నచ్చట లింగైక్యమయ్యెను (Iadian Antiqary) 57 సంపుటము మొదలు 1928 సంచికలు 1-12 పుటలు 77, 85, మైసూరు రాష్ట్ర విద్యాశాఖధికారులు Levis Rice M.R.A.S. దొరగారు నాగవర్మ కృతకర్ణాటక భాషాభూషణమునకు రచించిన యవతారికముఁ జిత్తగించునది.

గురురాజచరిత్ర సంధి 13, 27, వ పద్యము, శ్రీకంఠయ్య యం. యస్. బసవలింగయ్య యం ఆర్. శ్రీనివాసమూర్తి గార్లు ప్రకటించిన ప్రభులింగ లీలాసంగ్రహము అవతారిక, Indian Asstivuary సంపుటము 57 పుట 78, 88, రైసు దొరగారి కర్ణాటక వాఙ్మయ చరిత్రకూడఁ జూచునది

ముకుందపెద్ది ప్రభులింగలీల యథార్థమును సరిగా జెప్పజాల నందున దానిని సత్యసమ్మతముగ వివరింపుమని ప్రౌఢదేవరాయలు జక్కనమంత్రి కాదేశించెను. అతఁడు దానిని విశదముగ వివరింప నాతయుసంతసించి చామరసయ్యనభినందించి ప్రౌఢదేవరాయలాతనికి వస్త్రవాహనాదులతో నైదుగ్రామముల గ్రహారములుగ నొసంగుటయే గాక జక్కనమంత్రికి త్రిశరనవకములను, రుద్రకంకణమును నొసఁగి సత్కరించెను అటుతరువాత ప్రౌఢరాయలువీరశైవమత వేదాంతము నసిశి విశిష్టుఁడయి 101 విరక్తులకుఁ బ్రధానశిష్యుఁడయి వీరశైవదీక్ష నొంది వీరశైవచక్రవర్తియై వెలుఁగొందెను. రాజమహేంద్రవరము నందలి ఆంధ్రేతిహాసపరిశోధకమండలివారి పత్రిక సంపుటము 24 సం॥ 1956-58 పుటలు 101, 103 చూడుఁడు.

ప్రౌఢదేవరాయల యనుమతితో ప్రభులింగలీల విశేషముగ గౌరవింపఁబడి కలువుర ప్రభుదేవర, చామరసయ్య, జక్కనమంత్రి మున్నగు వీరశైవులచే రాజవీథులందూరేగింపఁబడెను.

కన్నడకోటి షోలాపురము, ధార్వారునందు జేసిల్ మిషను వారి యాధ్వర్యమున చెన్నప్ప ఉత్తంగిగారు ప్రకటించిన సిద్ధరామ సాహిత్యసంగ్రహము అనుగ్రంథమునొక్క 51, 52, 65 పుటలు చూడుఁడు. జక్కనార్యుని ప్రార్థనమువలన ప్రౌఢరాయలు చామర సయ్యను ప్రధానమంత్రిగా గ్రహించెను.

జక్కనమంత్రి రాజకీయముల విడనాడి వీరశైవమతవిషయ ముల యందు విశిష్టుడయ్యెను చామరసునను రాజకీయముల నుపదే శించుచుఁ బిదప లింగైక్యమందెను. సిద్ధాంతీశ మహాకవి విరచితమయి సిద్ధాంతిసుబ్రహ్మణ్యశాస్త్రిగారిచేఁ బరిష్కృతమయి, శ్రీరంగ పట్టణ మున శ్రీఆదినారాయణ శ్రేష్ఠిగారిచేఁ బ్రకటితమయి 1914 సం॥లో బళ్ళారి కన్నడబుక్‌డిపో వారిచే ముద్రింపఁబడిన ప్రౌఢరాయన కావ్యము పుటలు 11, 12, 18, 301 చూడుఁడు.

రాజరాజు నందంపూడి శాసనము

మూలము

మొ ద టి ప త్ర ము

1. (శ్రీ)ధామ్నః పురుషో త్తమస్య మహతో నారాయణస్య ప్రభో
న్నాభీ పంకరుహా ద్బ(భూ)వ
2. జగత స్స్రష్టా స్వయంభూ స్తతః । జజ్ఞే మానససూను రత్రి
రితి య స్తస్మా న్మునే రత్రిత స్సోమో వం(శ)
3. కర స్సుధాంసు(శు) రుదిత శ్శ్రీకంఠచూడామణిః ॥ తస్మా
దాసీ త్సుధా సూ తే ర్బుధో బుధనుత స్తతః । జాతః
4. పురూరవా నామ చక్రవ ర్తీ సవిక్రమః ॥ (2) తస్మా దాయు
రాయుషో నహుషః । నహుషా ద్యయాతి చక్రవ
5. ర్తీ వంశకర్తా । తతః ప్రాచీశః ప్రాచీశా త్సైన్యయాతి
(ః) । సైన్యయాతే ర్హయపతి ర్హయ
6. పతే స్సా(ర్వ)భౌమః । సార్వభౌమా జ్జయసేనః । జయ
సేనా న్మహాభౌమః । మహాభౌమా
7. దైశానకః । ఐశానకా త్క్రోధానసః । క్రోధానసా ద్దేవకిః ।
దేవకే రిచుకః । రిచుకా దృక్షకః । ఋ
8. క్షకా న్మతివరః । సత్రయాగయాజీ సరస్వతీనదీనాథః । తతః
కాత్యాయనః । కాత్యాయనా న్నీలః ।
9. నీలా ద్దుష్యంతః । తత్సుతః । ఆయ్యార్య । గంగాయమునా తీరే
యదవచ్ఛిన్నమ్ నిఖాయ యూపా న్క్రిమశః । క్ర
10. త్వా తథా న్వ(శ్వ)మేధా న్నామ మహాకర్మా భరత ఇతి
రూ లభత4 (3) తతో భరతా ద్భూమన్యుః । భూమన్యో
స్సుహోత్రః ।

---

1. తిః । హా. 2. ర్ఋభుకః । ఋభుకా. 3. పరస్వత్రియాగ. 4. త.

11. సు(హో)త్రా ద్ధస్తీ । హస్తినో విరోచనః । విరోచనా దజ
మీళః అజమీళా త్సంవరణః । సంవర(ణ)స్య

రెండవ పత్రము, మొదటి పుట.

12. తపనసుతాయా స్తపత్యా శ్చ సుధన్వా । సుధన్వనః పరిక్షిత్ ।
పరిక్షితో భీమసేనః । భీమసేనా త్ప్రదీ
13. పనః । ప్రదీపనాశ్శంతనుః । శంతనో ర్విచిత్రవీర్య్యః । విచిత్ర
వీర్య్యా త్పాండురాజః ॥ పుత్రా స్తస్య చ ధ
14. ర్మ్మజభీమార్జ్జున నకులసహదేవాః । పంచేంద్రియవత్ పంచ
స్య ర్విషయగ్రాహిణ స్తత్ర ॥ (4) విత్రం॥
15. (యే) నాదాహి విజిత్య శా (ఖా) ండవ మగ్నౌ గాండీవినా
వజ్రిణం యుద్ధే పాశుపతాస్త్రము(ం ధకరిపో శ్చాలాభిదై
16. (త్యా)న్యహూరినింద్రాద్ధాఽసనమధ్యరోహి జయినా యత్రా-
లికే యాదికా స్మృత్వా స్వైర మగారి
17. (వం)శవిపివచ్ఛేదః కురూణాంవిభోః॥ (5) తతోఽర్జ్జునా దభిమ
న్యుః । అభిమన్యో (ః) పరిక్షిత్ (1)
18. పరిక్షితో జనమేజయః । జనమేజయాత్ క్షేముకః । క్షేముకా
న్నరవాహనః । నరవా
19. హనా శ్చ తానీకం । శతానీకా దుదయనః॥ తతః పరంతత్ప్ర
భృతి ష్వవ చ్ఛిన్నసంతానే ష్వయోధ్యాసింహా
20. సనాశీనే ష్వేకా(న్నా)ఠిషష్టి చక్రవ ర్తిషు గతేషు తద్వం
శ్యో విజయాదిత్యో నామ రాజావిజిగీషయా దక్షి
21. (ణా)పథం గ(త్వా) త్రిలోచనపల్లవ మధిక్షిప్య దైవదుర్విపా
యా లోకాంతర మగమత్ । తస్మి న్నంకులేపు

---

5. చ్ఛ. 6. హూన్ । ఇంద్రా. 7. చ్ఛ. 8. ష్వేకోన.

22. (రోహి)తేన సా(ర్ధ మ)ంతవర్తి త్రీన్ తస్య మహాదేవీ ము
వేము నా మాగ్రిహార ముపగమ్య తద్వాస్తవ్యేన

రెండవ పత్రిము, రెండవపుట.

23. విష్ణుభట్టసోమయాజినా దుహిత్రి (తృ) నిర్విశేష మభిరక్షి
తా సతీ విష్ణువర్ధన న్నామ ప్రిసూయ। తస్యచ కు
24. మారకస్య మానవ్యసగోత్రి హారీతీ పుత్రిద్విపతుగోత్రిక్రిమో
చితాని కర్మాణి కారయిత్వా తమ వర్ధయత్। సచమ
25. (తా)విది) తవృత్తాంత స్స న్నిర్గత్య చలుక్యగిరా నందా
భగవతీం గౌరీ మారాధ్య కుమారనారాయణ మాతృగణా
సం త్త9(ప్ప్య)
26. (శ్వే)తాతపత్రైక శంఖపంచ మహాశబ్దపాలికే (త) నప్రి
ఢక్కా-వరాహలాంఛనపింఛకుంతసింహా(హా)సన
27. మకరతోరణ కనకదండ గంగా యము (నా) దీని స్వకుల క
మాగతాని (ని)క్షిప్తా నీవ తత్ప్రాంబా10
28. జ్యచి(హ్నా)ని సమాదాయ కదంబగంగాదిభూమిపా న్నిర్జిత
సేతునర్మదా మధ్యం సార్ధ
29. సప్తలక్షం దక్షిణాపథం పాలయామాస॥ శ్లోకం (కః)। తస్యా
ద్విజయాదిత్యో విష్ణు
30. వర్ధనభూపతేః। పల్లవాన్వయజాతాయా మహాదేవ్యాశ
నందనః॥ (6). తత్సుతః పొలకేశివల్లభః। తత్పుత్రిః
31. కీర్తివర్మా। తస్య తనయః [స్వస్తి। శ్రీమతాం సక
భువనస స్తూయమాన మానవ్యసగోత్రాణా(ం) హా

---

9. సంత. 10 త్సామ్రి.

32. రీతీపుత్రాణాం కౌశికీవరప్రసాదలబ్ధరాజ్యానాం మాతృగణపరి
పాలితానాం స్వామిమహాసేనపా
33. దానుధ్యాతానాం భగవన్నారాయణప్రసాద సమాసాదిత వర
వరాహలాంఛనే క్షణక్షణవశీకృతా రా(తి)

మూఁడవ పత్రము, మొకటి పుట.

34. మండలానా మశ్వమేధావభృత (థ) స్నాన పవిత్రీకృతవ
పుషాం చాలుక్యానాం కుల మలంకరిష్ణో స్సత్యాశ్రి
35. యవల్లభేంద్రస్య భ్రాతా కుబ్జవిష్ణువర్ధనో ష్టాదశ వర్షాణి
వేంగీదేశమపాలయత్ । తదాత్మజో జయసింహ (హ)
36. వల్లభ(ః)11త్రయ స్త్రింశతం। తదనుజేంద్రరాజ స్సప్తదినాని।
తత్సుతో విష్ణువర్ధనో నవ॥ తత్సూను మ్మంగియు
37. వరాజః పంచవింశతిం । తత్పుత్రో జయసింహ (హ) వల్లభ
స్త్రయోదశ । తదవరజః కొక్కిలి షణ్మాసాన్ । తస్య
38. జ్యేష్ఠో భ్రాతా విష్ణువర్ధన స్తముచ్చాట్య సప్తత్రింశతం ।
తత్పుత్రో విజయాదిత్యభట్టారకో ష్టాద
39. శ । తద12నుజో విష్ణువర్ధన ష్షట్త్రింశతం ! తత్సూను ర్వి
జయాదిత్య నరేంద్ర మృగరాజ శ్చాష్టా
40. చత్వారింశతం । తత్సుతః కలివిష్ణువర్ధనో ద్వ్యర్ధవర్షం । త
త్సుతో గుణగ విజయాదిత్య
41. శ్చతు శ్చత్వారింశతం । తద్భ్రాతు ర్విక్రమాదిత్య భూపతే
స్తనయ శ్చాలుక్యభీమ స్త్రింశతం । తత్సుతః కొల్ల
42. భిగండవిజయాదిత్యః షణ్మాసాన్ । తత్సూను రమ్మరాజ స్సప్త
షాణి । తత్సుతం విజయాదిత్యం బా

---

11. ధిత్రయ. 12. తత్తనుజో.

43. ల ముచ్చాట్య తావద్వో మాస మేకం । తం జిత్వా యుధి
చాలుక్యభీమ తనయో విక్రమాదిత్య ఏకాద
44. శ మాసాన్ । తత్తా 13 డపరాజసుతో యుద్ధమల్ల స్స 14
స్త వర్షాణి । తం యుద్ధమల్లం పరిహృత్య దే

మూఁడవపత్రము రెండవపుట.

45. శాత్ప్రష్ఠేత్వత రేపా మపి శాత్రవాణాం । తస్మా దమ్మరాజా
నుజ రాజభీమో భీమ స్సమా ద్వాదశ రక్షతి స్మ॥ (7)
46. తతస్సను ర్విజనతారాతి రమ్మరాజో నృపాగ్రణీః । పంచ
వింశతి వర్షాణి వేంగీభువ మపాలయత్॥ (8) ద్వైమాతు
47. గోమ్మనృపతే ర్ధాజననృపో రాజభీమనృపతనయః । విద్యా
కలాపచతురః। చ 15 తురంతధరా మశాత్సమా స్త్రి
48. త్రః (9) అనుదావాణ్ణవా ద్దా16 సీ ద్దైవసుశ్రేష్టయా
తతః । సప్త వింశతివర్షాణి వేంగీమహీ రనాయకా॥ (10)
49. అత్రాంతరే దానవేంద్రమాను శ్రీశక్తివర్మా సురరా
ట్సద్ధమా। య శ్శౌర్య్యశక్త్యా వినిహత్య
50. శత్రూ స్స ద్వాదశాబ్దా స్సమరక్ష దుర్వీం॥ (11) తత
స్తదనుజో వీరో విమలాదిత్యభూపతిః॥ మ
51. హీమండలసామ్రాజ్యసామ్రాజ్యలక్ష్మ్య ముదా దధాత్॥ (72)
తేజో యదీయ మఖిలక్షితిపాలమాలిమాలా స్వభా
52. దమలరత్నరుచిచ్ఛలేన। పాతిస్మసప్తసమాస్సకలాం ధరిత్రీం
భీమప్రతాపమహితో బిరుదాంక భీమః (1?)
53. తస్మా ద్విమలాదిత్యాద్రవికులలక్ష్మ్యాశ్చకుందవమహాదేవ్యాః
17నిజగుణవశీకృతాఖిలరాజన్యో రాజరాజవిభు ర

---

13. తతస్తాపద. 14. స. 15 చతురశ్చతురంత 16 దా 17 కుందవాదేవ్యాః.

54. జని॥ (14)యస్సోమవంశతిలకః । శకవత్సరేషు వేదాంబు-
రాశి నిధివర్త్తిషు సింహగే ర్కే। కృష్ణద్వితీయదినసో త్త
55. రభాద్రికాయాం వారే గురో ర్వణిజలగ్నవరే భిషిక్త॥
(15) ఇంద్రో యథా దివ ముదారయశ 19 స్తథోర్వీం-
శౌర్య్యేణ

నాలుగవ పత్రము, మొదటిపుట.

56. శ(శ్వ)దఖిలా మభిరక్షితుం యః । శ్రీవిష్ణువర్ధననృపో
మకుటంపరార్ధ్యం మూర్ధ్నా దధాన్మణిమయూఖవి
57. భాసితాశం॥ (16) సంరక్షతి క్షితితలం క్షతితారివర్గ్గే
మార్గ్గేన యేన నయశాలిని మానవేన 19॥ ప్రీతాః
58. ప్రజా (నిజపవి)త్రచరిత్రగోత్రైః పవిత్రాలయంతికలికాలకలంక
పకః (కం) 20 సన్మార్గేన 21 కులం కలాగమ
59. (ప)రిజ్ఞానేన (కుర్వ)న్ ధియం దీనానాథజనార్థితార్థ
నివహత్యాగేనలక్ష్మీంస్థి(స్థి)రాం । సంపూర్ణామలచంద్రికా
60. (విశ)దయా కీర్త్యా జగద్దీప్తయా యో దిక్చక్ర మలంకరోతి
సుతరాం చాలుక్యచూడామణిః (18)22 యస్యస్ఫారభుజా
61. కృపాణదళితా రాతీభకుంభస్థల (ప్రోన్ముక్తా)మలవృత్తమౌక్తి
కచయ స్సంగ్రామరంగాంతరే॥ ధత్తే వీ(ర)

---

18 శాస్త్ర 19 శ్రీమచ్చళుక్య వంశశ్రీ । భూమణిమార్గ రాజశేఖరవ...; భార. ఆ. ప. 8. 1) 20. ఘనదురితానుబంధ కలికాలజదోషతుషారసంహతిందవయుదయు ప్రభావమునఁదప్వఁగద్రోసిజగజ్జనానురంజకు... (భార. ఆ. 1. 5.) 21 సన్మార్గేణ.
22. ఆశ్రితపోషణంబున ననంతవిలాసమునన్ మనీషి విద్యాశ్రమతత్త్వ వి త్త్వమున దానగుణాభిరతిన్ సమస్తవర్ణాశ్రమధర్మరక్షణమహామహిమన్ మహినొప్పు సర్వలోకాశ్రయుఁడావిరాజనిభుఁడత్యకలంక చరిత్ర సంపదన్ (భార. ఆ. ప. 1. 6)

62. రసక్రియాభినయనప్రస్తావనా లక్షితాం వీరశ్రీర (చి)తాంజలి ప్రవిసరత్పుష్పాపహారశ్రీ

63. యః23 (19)24 పిత్రౌ స్వర్ణాంశగురూ బభూవతురలం యస్య స్ఫురత్తేజసా సూర్యార్ణ చంద్రమసా నిరస్తతమసా.

64. (దే) కా జగచ్చక్షుషీ। దంష్ట్రాకోటినము ద్ధృతాఖిలమహీ చక్రం మహాక్రీడయా విష్ణో రాదివరాహరూపము

65. భవ ద్యచ్చాపనే లాంఛనమ్॥ (20) ససర్వ్వలోకాశ్రయ శ్రీవిష్ణువర్ధ్ధనమహారాజాధిరాజో రాజపరమేశ్వర॥ పర

66. మభట్టారకః॥ పరమమాహేశ్వరః। పరమబ్రహ్మణ్యః శ్రీరాజ రాజదేవో రెండేఱులనడిమి విషయనివా

67. సినో రాష్ట్రకూటప్రముఖాన్ కుటుంబినః సమాహూయ మంత్రిపురోహిత సేనాపతిహై25 వరాజదౌవారిక

68. ప్రధానసమక్ష మిత్థమాజ్ఞాపయతి యథా26॥ హారీతిగోత్రో హారి మూర్త్తి రాపస్తంభ 27 ద్విజశ్రేష్ఠవిభు.

నాలుగవపత్రము రెండవపుట.

69. న్నిర్ణీతః సదా పురోడాశపవిత్రవక్త్రో విద్వానభూ త్కంచెన సోమయాజిః (21) తస్య శ్రీమా

70. న్ హిమకరకరప్రస్ఫురత్కీర్త్తిరాశే రాసీత్సూనుః సకల విదుషా మంచితః కంచెనా

71. ర్య్యః। యమ్ మన్యంతే యమ మరిగణాః కామధేనుం కవీంద్రాః క్రీడారామం పరమసుహృదో (జీ)

---

23. యమ్. 24. భూరో రాజముఖోపలబ్ధ విజయప్రముదాశ్రిత బాహు దండ (భార. ఆ.ప. 1. 161) 25. యువరాజ 26. మంత్రిపురోహిత సేనాపతిదండనాయకదౌవారిక మహాప్రధానానంత సామంతవిలాసిని పరివృతుండయి (భార. ఆ. ప. 1. 8. వచనము) 17. స్తంబ.

72. విత్తం బంధువర్గాః (22) తస్యాత్మజో మహాత్మా సమజని శో
[28]చాంజనేయ ఇతి విదితః । ప్రజ్ఞాజితవాచస్ప
73. తి రకలంకాశంకనామాత్యః (23) తస్యచ సుధర్మ్మాపత్న్యాః
గుణశాలిన్యాశ్చ సామెకాంబాయాః॥ అథ
74. (వ) దను (శ్రీ) తజగదుపకారిణో నారాయణ స్తనయః (24)
యః సంస్కృతకర్ణ్ణాట ప్రాకృతపైశాచి
75. కాంధ్రభాషాసు । కవిరాజశేఖర ఇతి ప్రథితః సుకవిత్వవిభవేన
(25) కవీన్మనీషాలవ
76. దుర్విదగ్ధాన్ మనోహరాభి ర్నిజసూక్తిభి ర్య్యః ।
కుర్వ న్నఖర్వా న్పటుభి ర్బిభర్తి । [29]కవిభవజాంకుశనా
77. మ సార్థ్రకమ్॥ (26) తస్మై సకలజగభిమతగుణశా (లి) నే సర
స్వతీకర్ణ్ణాసతంసా యాష్టాదశావధారణచక్రి
78. సత్రిణే నేసీ న్నినారాయణాయ భవిద్విషయే నందమపూణ్డి
నామ గ్రామోగ్రహారీకృత్య సోమగ్రి
79. హణనిమిత్తే ధారాపూర్వకమస్మాభిస్సర్వకరపరిహారేణదత్త
మితి [30] విదితమస్తువః అస్య సీమా
80. నః॥ పూర్వతః ఇయ్యూరియుంబిల్లెమ పెద్దపూణ్డియుంబోలగరు
సునపల్లమున కొణ్డియగుంట

అయిదవ పత్రము

81. సకుమసమా। ఆగ్నేయతః ఇయ్యూరియు బిల్లెమపెద్దపూ
ణ్డియు నెరపులయుం బోలగరు(గ)
82. సునముయ్యలికుట్రి సీమా దక్షిణతః ఇయ్యూరియు నెరపుల
యుంబోలగరుసున తాడ్లత్రే


---

28. శా. 29. బిభర్తి. 30. దత్త ఇతి.


మొదటి పత్రము




రెండవ పత్రము రెండవపుట




మూడవ పత్రము మొదటి పుట




నాల్గవ పత్రము మొదటి పుట



నాల్గవ పల్లెము రెండవ పుట



అ ఱు ద వ ప త్రి ము



ముద్రిక



83. వ సీమా నైరృత్యతః ఇయ్యూరియు నెరపులయు ముందరవ
నయుంబొలగరుసున ముయ్యలికు
84. టిసీమా పశ్చిమతః ఇయ్యూరియు ముందరమునయు మ
కుటితియుంబొలగరుసునముయ్యలి
85. కుట్రసీమా। వాయవ్యతః ఇయ్యూరియు మడకుటితియు బిల్ల
పెద్దపూణ్డియుం బొలగరు సున
86. ముయ్యలికుట్రన గొల్ల జేవ సీమా॥ ఉత్తరతః ఇయ్యూరియు
బిల్లెమపెద్దపూణ్డియుం బొలగరు
87. సున(యే)లువగడ్డయ సీమా ॥ ఐశాన్యతః ఇయ్యూరియు
బిల్లెమపెద్ద పూణ్డియుంబొలగర
88. సున మట్టితోడితాటియొద్ద చింతయ సీమా॥ అస్యోపరి న కేన
ద్బాధా కరణీయా॥ యః క
89. రోతి స పంచమహాపాతకయుక్తో భవతి॥ తథా చోక్తం భ
వతా వ్యాసేన॥ స్వదత్తం పరదత్తం వా యో
90. హరేత వసుంధరాంషష్టిం వర్ష సహస్రాణివిష్టాయాం జాయ
క్రిమిః॥ (27) బహుభి ర్వసుధాదత్తాబహు
91. భిశ్చానుపాలితా । యస్య యస్య యదా భూమి స్తస్య తస
తదా ఫలమ్ (28) ఇతి॥ ఆజ్ఞప్తిః రస్య,
92. కటకాధ31 రాజః కావ్యానాం కర్త్తా నన్నియభట్టో లేఖక
గండా చార్య్యః॥ ద్వాత్రింశ త్తమే విజ
93. య రాజ్యవర్షేవర్ధ(మా)నే కృత మిదం శాసన[32]

31. కాధిరాజః 32. శాసనమ్

శా స న వృ త్తాం త ము

ఈ శాసనమాంధ్రచారిత్ర సారస్వత నిర్మాణములకు సంబంధించిన శాసనరాజము. శాసనదాత శ్రీమదాంధ్ర మహాభారతమును రచింపఁజేసిన రాజరాజు. శాసనరచయిత ప్రథమాంధ్ర కావ్యకర్తయగు నన్నయభట్టు. శాసన ప్రతిగ్రహీత మహాభారత రచనావిధానమునందు నన్నయభట్టునకు సహాయుఁడైన నన్నినారాయణుఁడు. శాసనదత్తగ్రామము నేఁటి తూర్పుగోదావరి మండలములోని కోనసీమయందలి నందంపూడిగ్రామము. నన్నయభట్టు శ్రీమదాంధ్ర భారత ప్రారంభమునందీ నన్నినారాయణుఁడగు నారాయణభట్టు నిట్లు ప్రశంసించియున్నాఁడు!

ఉ. పాయక పాకశాసనికి భారతఘోరరణమునందు నా
    రాయణునట్లు దానును ధరామరవంశవిభూషణుండు నా
    రాయణభట్టు వాఙ్మయధురంధరుఁ డుందన కిష్టుఁడున్ సహా
    ధ్యాయుఁడునైన వాఁడభిమతంబుగఁ దోడయి నిర్వహింపఁగన్

ఈకవి హారీతస గోత్రుఁడు; ఆపస్తంభసూత్రుఁడు; తల్లి సామెకాంబ; తండ్రి అకలంకశంకనామాత్యుఁడు; పితామహుఁడు కంచెనార్యుఁడు; ప్రపితామహుఁడు కంచెన సోమయాజి. శాసనములోనీ కవినారాయణుఁడనియు, నన్నినారాయణుఁడనియుఁ బేర్కొనఁబడినాఁడు. కన్నడభాషలో నన్ని శబ్దమునకు సత్యము. ప్రియము ప్రేమ యర్థము (Truth, love, affection. Kittel) ఇతఁడు సంస్కృత కర్ణాట ప్రాకృతపైశాచి కాంధ్రభాషా ప్రవీణుఁడు. కవిరాజశేఖర, కవీభవజ్రాంకుశాష్టాదశావధారణ చక్రవర్తి, సరస్వతీకర్ణావతంసేత్యాది బిరుదాంకితుఁడు.

ఈశాసన పత్త్రము లైదు. రేకుల పొడవు 10 1/4 అంగుళములు వెడల్పు 5 అంగుళములు. ఆద్యంత పత్త్రములకు లోపలి

ప్రక్కనుమూత్రిమే అక్షరములు లిఖింపఁబడినవి. మిగిలిన మూం
రేకుల రెండుప్రక్కల నక్షరములు చెక్కఁబడినవి. రేకుల యొర
ఎత్తుగా జేయఁబడుటచే నక్షరములు చెడిపోక స్పష్టముగానున్న
రేకుల కెడమభాగమున గుండ్రని బిల్లులు పొడవఁబడి, వానిగుం
రేకులకొకరాగి కంకణము గుచ్చబడియున్నది. ఈ కంకణ
అరంగుళము దళమును. అయిదన్నర అంగుళముల వ్యాస రేఖయ
గలది. దీనిజేర్చి 2 2/4 అంగుళముల వ్యాసరేఖగల యొకగుండ్
రాజ ముద్రికయున్నది. ఈముద్రికనడుమ భాగమున 'శ్రీత్రిభువనా
కుశ' యని పెద్దయక్షరములు చెక్కఁబడియున్నవి. ఈయక్షరము
నెగువభాగమున దక్షిణాముఖమైయున్న యొకవరాహము, దానిపై
సూర్యచంద్రులు, ఆసూర్యచంద్రుల కిరుప్రక్కల రెండుచామరవ
లునుగలవు. వరాహమునకు ముందు వెనుకల శంఖమును, డమరుక
నున్నవి. ఈఅక్షరముల దిగువభాగమున నంకుశమును, దానిక్రిం
వికసించిన పద్మము, (కాడతోసహితము) సింహాసనమును గలవు.

తొలుత నీశాసనమున బరిష్కరించి ప్రకటించిన వా
జార్మణ్యదేశవిద్వాంసులైన కీల్హారన్ (Kielhorn) దొరగారు. ఇయ్య
ఎపిగ్రాఫియా ఇండికా నాల్గవసంపుటములో నలుబదినాల్గవ సంఖ్య
బ్రకటింపబడినది. (Epigraphia Indica. Vol. IV No 43) వీరుమన
చిరస్మరణీయులుపూజ్య పాదులు. తరువాత ఆంధ్రసాహిత్యపరిషత్తు
పకులగు శ్రీజయంతిరామయ్య పంతులుగారు ఆంధ్రసాహిత్యపరిష
త్త్రిక ప్రథమసంపుటము ప్రథమసంచికలో యథామాతృకము
బ్రతిబింబములతో నాంధ్రభాగమున కర్థవివరణమునిచ్చి ప్రకటించి
ఆయర్థవివరము దోషభూయిష్ఠమని, శ్రీ గిడుగు రామమూ
పంతులుగారు రాజమహేంద్రవర ఐతిహాసమండలివారు ప్రకటిం

చాళుక్యసంచికలో రాజరాజుకాలమందున్న తెనుగు భాషయను వ్యాసమున విమర్శించియున్నారు.

శాసనకాలము

ఈశాసనమునందు రాజరాజపట్టాభిషేకకాలము చెప్పఁబడినది. అయ్యది శకసంవత్సరములు 944 సూర్యుఁడు సింహరాశి యందుండఁగా బహుళద్వితీయా గురువారము ఉత్తరాభాద్ర నక్షత్రయుక్తతులా లగ్నకాలము.

'యస్సోమవంశ తిలకః శకవత్సరేషు
వేదాంబురాశినిధి వర్తిషు సింహగేర్కే
కృష్ణద్వితీయ దివసోత్తర భాద్రికాయాం
వారేగ్గురోర్వణిజలగ్నవరేభిషిక్తః.

ఆంగ్లమానమున క్రీ. శ. 1022 ఆగష్టు 16 వ తేదీయైనది. (16-8-1022) పైశ్లోకములో వేదము (నాల్గువేదములు) అంబురాశి (నాల్గుసముద్రములు) నిధి (నవనిధులు) అంకానాం వామనోగతిః అను సూత్రము ప్రకారము 944 అగు సంఖ్యయగుచున్నది. చాళుక్యులకాలమున సౌరమానమే యెక్కువ ప్రచారమునందుండెను. వణిజలగ్న మనఁగా తులాలగ్నము శాసనాంతమున "ద్వాత్రింశత్తమే విజయ రాజ్యవర్షేవర్ధమానే కృతమిదం శాసనం" అని వ్రాయఁబడుటచే నీ శాసనము రాజనరేంద్రుని ముప్పదిరెండవ విజయరాజ్య సంవత్సరము దొసంగబడెనని తెలియుచున్నది. నఁఅగా శా.శ (975 క్రీ.శ. 1053) సంవత్సరమగుచున్నది. ఆసంవత్సరము చంద్రగ్రహణము మార్గశిర పౌర్ణమి యగును. ఆంగ్లమానమున 28-11-1053 దినమగుచున్నది.

శాసనరచనము-లేఖనము

"కావ్యానాం కర్తా నన్నియభట్టో లేఖకో గండాచార్యః"

అని శాసనాంతమున రచింపఁబడుటచే శాసనమును రచించిన వాఁడు నన్నియభట్టనియుఁ జెక్కినవాఁడు గండాచార్యుఁడనియు దెలియుచున్నది. ఈగండాచార్యుఁడే రాజరాజు కోరుమిల్లి శాసనమును జెక్కినవాఁడు. కోరుమిల్లి శాసనకర్త బేతన భట్టు. ఈశాసనములోని మొదటి యేబది రెండుపంక్తులును, కోరుమిల్లిశాసనములోని మొదటి యేబది పంక్తులు చాలవఱకు సమానముగానున్నవి. మొదటిమూఁడు ఇరువదియవ,శ్లోకములు కోరుమిల్లి శాసనములోని శ్లోకములు నొక్కటియేపదునైదవ శ్లోకము కొంచెము భేదముతోనున్నది. ముఖ్యముగా నీశాసనములోని అరువదియైదవ పంక్తినుండి ఎనుబదియెనిమిదవ పంక్తి వఱకు, కడపటినాల్గు పంక్తులును నన్నియభట్టురచన.

ఈశాసనలిపిలో మొదటి నలువదితొమ్మిది పంక్తులకును తరువాత పంక్తులకును భేదముగపడుచున్నది. దీనినిబట్టి కీల్హారన్ పండితుఁడు ఈ శాసనము వేఱువేఱు కాలములందుఁ జెక్కఁబడియుండునని యూహించియున్నారు. ఈలిపిభేదము కాలభేదముకంటె లేఖకభేదము ననుసరించి సంభవించెయుండెనని శ్రీరామయ్యపంతులుగారి యభిప్రాయము. ప్రాచీనకాలమున శాసనములోని వంశావతార భాగముల ప్రతిరూపములు (నమూనాలు) ముందుగనే చెక్కించియుంచుకొని దానకాలమునఁ దరువాయి పూర్తిచేయు నాచారముండెను, ఆవిధముననే మొదటినలువది తొమ్మిదిపంక్తులు తొలుత చెక్కఁబడియుండి దానసమయమునమిగిలిన భాగము లిఖింపఁబడియుండును. ఈ రెండవభాగము గండాచార్యుల లిఖించిన కోరుమిల్లి శాసనపు లిపిని బోలియున్నది. గండాచార్యుఁడు లిఖించినది యీభాగము మాత్రమె.

ఆంధ్రమహాభారతము పరభృతము.

ఆంధ్రమహాభారతమును రచించినవాఁడు నన్నియభట్టు. అనిబాధనమునకుఁ తోడ్పడినవాఁడు నన్నినారాయణుఁడు. తత్కృతి రచనమున కానతిచ్చినవాఁడు వేఁగీదేశాధీశ్వరుఁడు రాజనారాయణాఖ్యుఁడగు రాజరాజనరేంద్రుఁడు. ఈ రాజరాజు విష్ణువర్ధనుఁడు సత్యాశ్రయకులశేఖరుఁడు చాళుక్యాన్వయపయోధి చంద్రుఁడు. వేంగీభూవల్లభుఁడు. పైవిషయములనుబట్టి యితఁడు చళుక్యవంశతిలకుఁడు సత్యాశ్రయకుల శేఖరుఁడు. విష్ణువర్ధనుఁడు, రాజరాజను నామధేయములుగలవాఁడని తెలియుచున్నది.

వాతాపి పశ్చిమచాళుక్యరాజ్య మేలిన శ్రీసత్యాశ్రయపృథ్వీవల్లభ శ్రీ రెండవ పులకేశి మహారాజు బలపరాక్రమసంపన్నుఁడై క్రీ.శ 611 సంవత్సరమున దక్షిణాపథము నందలి తూర్పుభాగముపై దండెత్తి వేంగీకళింగములనాక్రమించి, తన తమ్ముఁడైన కుబ్జవిష్ణువర్ధనుని దనకు ప్రతినిధిగా నియమించి స్వదేశమునకు వెడలిపోయెను. తర్వాత విష్ణువర్ధనుఁడు స్వతంత్రుఁడై తూర్పున చాళుక్యవంశ రాజ్యస్థాపకుఁడాయెను.

తూర్పుచాళుక్యప్రభువులు విష్ణువర్ధననామధేయమును దాల్చిరి. అనఁగా పైపదములు రాజరాజు పశ్చిమ చాళుక్యరాజవంశమునకు జెందినవాఁడని స్ఫురింపఁజేయుచున్నది. ఈ బాదామి చాళుక్యులు కర్ణాటకులు.

చాళుక్య - ద్రవిడవంశసమ్మేళనము.

తూర్పుచాళుక్య ప్రభువులలో రాజరాజ నామమును ధరించిన వారిలోనితఁడే ప్రథముఁడు. ఈతనితండ్రి విమలాదిత్యుఁడు చోళదేశ ప్రభువగు ప్రథమ రాజరాజు కుమార్తెయగు కుందవాంబను వివాహ

మాడెను. వీరిసంతానమె రాజరాజు. రాజరాజునకు మాతామహుని నామము సంక్రమించినది. రాజరాజు తనమేనమామయగు రాజేంద్ర చోళుని కుమార్తెయైన అమ్మంగదేవిని బరిణయమాడెను. రాజరాజు అమ్మంగదేవుల కుమారుఁడు కులోత్తుంగచోళుఁడను రాజేంద్ర చోడుఁడు. ఈపేరు రాజేంద్రచోడునను మాతామహుఁడగు రాజేంద్ర చోళునివలన సంక్రమించినది. ఈరాజేంద్రచోడుఁడు తనమేనమామయగు రాజేంద్రదేవుని కుమార్తెయైన మధురాంతకిని పెండ్లియాడెను. అనఁగా రాజరాజు తల్లి, భార్య, కోడలు, ద్రవిడరాచకుమార్తెలు.

సూర్యచంద్రవంశ సమ్మేళనము

బాదామి చాళుక్యులు తాముచంద్రవంశజులమని చెప్పకొనలేదు. వేంగీ చాళుక్యులు రాజరాజుతండ్రియైన విమలాదిత్యుని తరమునుండి చంద్రవంశజులమని వ్రాయించుకొనిరి. ప్రప్రథమమున నీవిషయము విమలాదిత్యుని రణస్తిపూండిశాసనములో నుద్ఘాటింపఁబడినది. నందంపూడిశాసనములో స్పష్టముచేయఁబడినది.

చోళదేశముపై మహాభారత ప్రభావము

చోళరాజ్యమేలిన పల్లవులకాలమునుండియు ద్రావిడ సారస్వతముపై, సంస్కృతిపై, మహాభారతప్రభావము సుప్రతిష్ఠమైయుండెను. తొమ్మిదవశతాబ్దమునమున్న మూఁడవపల్లవ నందివర్మకాలమున పెరుందేవనారను తమిళకవి భారతవెంబయను తమిళప్రబంధమును రచించెను. ఈకావ్యము మహాభారతమునకు దమిళభాషలో మొదటియనువాదము. ఈగ్రంథములో పండ్రెండువేల పద్యములుండెననియు నిప్పుడెనిమిదివందలు లభ్యమైనవనియు నవి ముద్రణరూపమునుదాల్చియుండెననియును దెలియుచున్నది. ఈగ్రంథములోని యుద్యోగపర్వమున మూఁడవ నందివర్మ పల్లవరాజు తెల్లారుయుద్ధ

ములో నతఁడు పాండ్యరాజును గెల్చినవిషయము ప్రస్తుతింపఁబడెను. తమిళసంఘకాలమున భారతము పదిన పేరుందేవనారనుకవియుండె నట. ఆపేరునుబట్టియే యతఁడు మహాభారతమును దమిళభాషలో రచించియుండెనని యూహింపనగును. కాని యీభారతము పదిన పెరుందేవనారును,నందివర్మ సమకాలికుఁడైన పెరుందేవనారు నొక్క-రే యనియుఁ దమిళభాషాసారస్వతవేత్తల యభిప్రాయము.ఏదియెట్లున్నను ద్రవిడభాషలోఁ తొమ్మిదవశతాబ్దమున మహాభారతము భాషాంతరీకరింపఁబడినని స్పష్టము. పై విషయము మద్రాసు మెయిల్ ఆంగ్లదినపత్రిక యందొక తమిళవిద్వాంసుఁడు "తమిళ సారస్వతమునందు మహాభారతస్థానము" అను వ్యాసమున వ్రాసియున్నాడు.

Among the extent Tamil renderings of the Mahabharata, the oldest is the Bharata Venba of Perundevanar, a poet of the 9th century A.D. as referred to above. Here also the bulk of the poem has been lost. According to tradition the work contained about 12000 stanzas but we have now about 800 only. This poet lived during the time of Nandivarma Pallava III whose victory in the famous Tellaru battle against his enemies iucluding the Pandya ruler is mentioned in a stanza in the Bharata Venba already referred to- "Ma: habharata in Tamil literature by A V'S. The Madras Mail (11-7-65)

శ్రీమీనాక్షీసుందరము పిళ్లగారు వారునూతనముగా ప్రచురించిన తమిళభాషాసారస్వత చరిత్రములోనిట్లు వ్రాసియున్నారు. 'మహాభారతము (తమిళ్) కవులదృష్టినాకర్షించుటసహజముమూఁడవ పల్లవనందివర్మకాలమున పెరుందేవనార్ మహాభారతమును వెంప వృత్తములలో గద్యపద్యాత్మకముగ, సంస్కృత, పదభూయిష్ఠముగ మొదట రచించియుండెను."

"Mahabharatam naturally attracts the attention of the poets. The earlier work by Perundevanar in the age of

the Pallavaking Nandivarma III was written in venpa metre intens persed with prose, abounding in Sanskrit words" Page 158 A History of Tamil Literature by T. P. Meenakshi sundaram 1965

శ్రీ మీనాక్షిసుందరము పిళ్లగారు అణ్ణామలై విశ్వవిద్యాలయ ద్రావిడభాషాశాఖాధ్యక్షులు. ఇప్పుడు మధుర విశ్వవిద్యాలయోపాధ్యక్షులుగా నియమింపఁబడియున్నారు.

ద్రావిడ శిల్పకళపై మహాభారత ప్రభావము

తమిళ సారస్వతముపై మహాభారతప్రభావము నిరూపించి పిదప, శిల్పకళపై సహితమద్దాని ప్రతిష్ఠిత మెట్లు ప్రకాశించెనో వి రింపనగును. పల్లవరాజులు కవులు, విద్యాపోషకులు, మాత్రమేగా శిల్పకళాభిమానులు. వీరి కాలమున దక్షిణదేశములో పెక్కు దేవా యములు నిర్మింపఁబడెను. వానిలో మహాబలిపురములోని (మామి పురము) యేడురథములు సుప్రసిద్ధములు. ఈరథములు మహామ మొనటినందివర్మ పల్లవరాజు కాలమునాటివి. ఈరథములో కొ పెద్దపాషాణములుదొల్చి కట్టబడినవి. వానిలో నైదింటికి ధర్మరా భీమ, అర్జున, సహదేవ, ద్రౌపది యను నామకరణములు చేయఁబ నవి. ద్రవిడదేశములో మహాభారత ప్రభావము నుగ్గడించు శ్రీమీనాక్షీసుందరముగారు తమిళ సారస్వత చరిత్రలోఁ నిట్లువ్రా యున్నారు.

(A History of Tamil Literature P. 8 The Rathas or Temples in Mahabalipuram are also called after the Pandav

ద్రావిడదేశమున మహాభారత పఠనమునకై

బ్రాహ్మణవృత్తులు-భారత పఠనము.

పల్లవరాజైన విజయనందివర్మ మహాభారతపఠనమునకై యొ బ్రాహ్మణునికి వృత్తినేర్పఱచినట్లు దక్షిణదేశపుశాసన సంపుట లలోని యొక శాసనమునుబట్టి తెలియుచున్నది. (S.I.I- Vol

Part V No. 99.) అట్లే చోళరాజైన రాజకేసరి పరిపాలనకాలమున నొక శాసనములో నాత్రేయగోత్రుఁడును, వైఖానససూత్రుఁడునునగు సింగనందిన్వరూపభట్టను బ్రాహ్మణునకు "ఇరయిలి భరతప్పంగు" గా నొక భూమిని నిత్యము మహాభారతపురాణ పఠనమునకు దాన మిచ్చెననియుఁ జెప్పఁబడినది (No 63 of 1897. S. I. I VI No 12) అట్లే పెక్కుదాహరణములు గలవు.

సాహిత్యము-సమకాలిక పరిస్థితులకు దర్పణము.

సాహిత్యమూ పూర్వదేశ సమకాలిక రాజకీయ మత, సాంఘిక, పరిస్థితులకు దర్పణము. రాజరాజు మహాభారతమును భాషాంతరీకరించుటకు నన్నియభట్టును నియోగించుటకుఁ గల కారణములు వివరింపఁబడినవి. అతని మాతృదేశము ద్రవిడరాష్ట్రము. మాతృభాష ద్రవిడభాష. అతఁడు రాజ్యాధిపుఁడగుటకుఁ బూర్వము మాతృదేశము యొక్క సారస్వతశిల్పములపైనఁ మహాభారతాభిమానము దెలుసుకొన్నవాఁడు. అదియట్లుండ వంశాభిమానము దీనికిఁ దోడయ్యెను. తాను చంద్రవంశపురాజు, పాండవులు నట్లె.

కావుననే ఆంధ్రమహాభారతావతారికలో నీ క్రింది గద్యపద్యములయందలి ప్రత్యక్షరము రాజరాజుపై భారత ప్రభావమును ప్రస్ఫుటమును జేయుచున్నవి.

చం. విమలమతిం బురాణములు వింటి ననేకము లర్థ ధర్మ శా
  స్త్రముల తెఱంగెఱింగితిను దాత్త రసాన్విత కావ్యనాటక
  క్రమములు పెక్కుసూచితి జగత్పరి పూజ్యములైన యీశ్వరా
  గమముల యందు నిల్చితిఁ బ్రకాశముగా హృదయంబుభక్తితోన్

వ. అయినను నాకు ననరతంబును శ్రీమహాభారతము నందలి యభి
  ప్రాయము విన నభిలాష పెద్దయైయుండు.

మ॥ ఇవియేకాన్ సతతంబు నాయెడ! గరంబిష్టంబులైయుండుఁబా
  యవుభూదేవకులాభితర్పణ మహీయఃప్రీతియున్ భారత

శ్రీవణాసక్తియుఁ బార్వతీపతి పదాబ్జధ్యాన పూజామహో
త్సవమున్ సంతతదానశీలతయు శశ్వత్సాధు సాంగత్యమున్.

వ. మఱి యదియనుగాక.

చం. హిమకరుఁదొట్టి పూరు భరతేశకురు ప్రభు పాండుభూపతుల్
క్రమమున వంశకర్తలనఁగా మహినొప్పిన యస్మదీయ వం
శమునఁ బ్రసిద్ధులై విమలసద్గుణశోభితులైన పాండవో
త్తముల చరిత్రి నాకు సతతంబు వినంగ నభీష్టమెంతయున్.

క. జనసుత కృష్ణద్వైపా
యనముని వృషభాభిహిత మహాభారత బ
ద్ధ నిరూపితార్థ మేర్పడఁ
దెనుఁగున రచింపు మధిక ధీయుక్తిమెయిన్.

క. బహుబాషల బహువిధముల
బహుజనముల వలన వినుచు భారత బద్ధ
స్పృహలగు వారికి నెప్పుడు
బహుయాగముల ఫలంబు పరమార్థమగున్

అర్థవివరణము

(1) అ ఏవార్థకము: నడుము + అ = నడుమ; ముయ్యలికుట్రి+ అ=ముయ్యలికుట్రి; తాడ్లతేవు+ అ తాడ్లతేవ; ఏఱు గడ్డ+అ=ఏఱువగడ్డయు, చింత + అ–చింతయు; గడ్డ+ అ=గడ్డయు.

(2) అగ్రహారము: బ్రాహ్మణపోషణమునకై యొసంగఁబడి గ్రామము

(3) ఆజ్ఞప్తి=దూతకుఁడు, దానవివరములగూర్చి రాజాజ్ఞను సామ తాధి రాజులకుఁ దెలియఁజేయునుద్యోగి.

(4) ఇ =ఇ+ఊరు=ఇయ్యూరు. ఈయూరు = ఈయూరు +

ఇయ్యార్యరి + ఉ=ఇయ్యార్యరియు; నిర్దేశకార్థకము

(5) ఉ - సముచ్చయార్థకము; ఇయ్యార్యరి + ఉ=ఇయ్యార్యరియుం, బిల్లెమపెద్దపూణ్ణి + ఉ=బిల్లెమ పెద్దపూణియు. ఇయ్యార్యరియును, బిల్లెమపెద్దపూణియునని యర్థము.

(6) ఊరు=గ్రామము, ఊరప్రాచీనరూపము

(7) ఏరు. ఏరువు=నది; రెండేఱులనడిమి సీను=రెండునదుల మధ్య ప్రదేశము. ఏఱువ గడ్డ=నదియొడ్డు.

(8) ఒద్ద. ఓద్ద=, సమీపము; తాటియొద్ద= తాటి సమీపము.

(9) కటకాధీశ=కటకాధీశ, కటకేశ, కటకరాజ పదములు, రాజశిబిరపర్యవేక్షకుఁడను నర్థమున శాసనములందుఁ బ్రయోగింపఁబడినవి (Superintendemf of the royal camp)

(10) కుటింబినులు=వ్యవసాయ వృత్తిచే జీవించుగృహస్థులు, భూదానములు వారిసమక్షమున జేయుటసంప్రదాయము.

(11) కుఱ్ఱు=గ్రామనామాంత ప్రత్యయము, కుఱ్ఱు+తి+కుఱ్ఱి, మడకుఱు +తి= మడకుఱుతి

(12) గడ్డ= ఒడ్డు, ఏఱువగడ్డ=ఏటియొడ్డు.

(13) చింత = చింతచెట్టు, తింత్రిణీవృక్షము.

(14) తాడు= తాటిచెట్టు, తాళవృక్షము, తాడు+ఇ=తాటి.

(15) తోడ=తృతీయావిభక్తి, కూడ యని యర్థము మఱ్ఱితోడి= మఱ్ఱిచెట్టుతో కలిసి, కూడుకొని.

(16) దౌవారికుఁడు=ద్వారపాలకుఁడు, పడిహారి, పంచ ప్రధానులలో నొకఁడు.

(17) ధారాపూర్వకము=ఉదకపూర్వకము, దానము, ఉదకధారలతో నిచ్చుట సాంప్రదాయము.

(18) నెరపులు= నెరపులు+అ= నెరపుల+యు = నెరపులయు,

ఇదిగ్రామనామమని శాసనపరిశోధకులు శ్రీ కల్హారన్ పండితుఁడు పరిగణించియున్నాఁడు.

ఇది నెర + పొల, అనఁగా, నెర = సమీపమార్గము; పోల = త్రోవయని యర్థము స్ఫురించును, విచారణీయము.

(19) పురోహితుఁడు = శుభాశుభ వైదికకర్మలను జేయించి. మేలు కీడులను దెలుపు ఆచార్యుఁడు (సూ.ని) పంచ ప్రధానులలో నొకఁడు.

(20) పూఁడు = గ్రామ నామాంత్య ప్రత్యయము.

పూణ్డు - పూండు - పూఁడు

బిల్లెమ పెద్దపూణ్డు + ఇ = బిల్లెమపెద్దపూణ్డి.

(21) మంత్రి = ప్రధాని, సచివుఁడు, పంచ ప్రధానులలో నొకఁడు

(22) యువరాజు = పట్టాభిషేకమున కర్హతగల ప్రభుకుమారుఁడు పంచ ప్రధానులలో నొకఁడు.

(23) రాష్ట్రకూటులు = రట్టగుళ్లు పదమునకు సంస్కృతీకరణము (చూడుడు "రెడ్డి పదోత్పత్తి" రెడ్డిసంచిక) కొంతభూమిని గుత్తముగాఁగొని దానిసర్వసత్త్వముల ననుభవించువారు, మాన్యగాండ్రు.

(24) రెండేఱుల నడిమి విషయము = రెండు + ఏరులు = నడుము + విషయము తూర్పుగోదావరిమండలములలోని గౌతమీ వైనతేయనదీ మధ్య దేశము. ఇయ్యది పృథ్వీశ్వరుని పిఠాపుర శాసనములో సింధుయుగ్మాంతర దేశమని వ్రాయఁబడినది. ఇప్పటి కోనసీమ.

(25) తేవు = నద్యాదులందు మనుష్యులు దిగుట కనువుగా నేర్పఱచిన దారి. (సూ.ని) గొల్లతేవు, తాళ్లతేవు, అనఁగా ఆయాతేవులకుఁ బేళ్ళు.

(26) సర్వకరపరిహారము=(కరము=పన్ను)సకలమైన పన్నులు విడువఁబడినది. ప్రాచీనకాలమున. దేవాలయములకు బ్రాహ్మణులకు నిచ్చెడు భూధానములు సర్వకరపరివర్జితములు.

(27) సేనాపతి=దండనాయకుఁడు, పంచప్రధానులలో నొకఁడు. మంత్రిపురోహిత దౌవారిక, యువరాజ, సేనాపతులు పంచ ప్రధానులు. దానసమయమున ప్రభువు వీరిసమక్షమున దానమొసంగుట సాంప్రదాయము.

నా రా య ణ భ ట్టు - క ర్ణా ట భా ష

నందంపూడి శాసనమునుబట్టి నారాయణభట్టు సంస్కృతాంధ్రకర్ణాట ప్రాకృతపైశాచికభాషలయందు కవిత్వము చెప్పఁగలవాఁడై కవిరాజశేఖర బిరుదమునుగాంచి యుండెనని దెలియుచున్నది. ఇతఁడు రచించిన గ్రంథములెవ్వియో తెలియదు. కాని ఆంధ్రమహాభారత రచనాకాలమునకుఁ బూర్వము కర్ణాటకభాషలోఁ బంపకవి విక్రమార్జున విజయమను భారతగ్రంథమును రచించియుండెననియు నాగ్రంథమునుండి నన్నయ ఎన్నియో యనుసరణములు గావించి యుండెననియు శ్రీనిడుదవోలు వేంకటరావుగారు వారు రచించిన "తెనుఁగు కవులచరిత్ర" "ఆంధ్రకర్ణాట సారస్వతములు-పరస్పర సంబంధములు" అను గ్రంథములలో నిరూపించియున్నారు. అనఁగా నారాయణ, నన్నయభట్టులకుఁ గర్ణాటభారతమునుగూర్చి తెలిసియుండెననియు మనమూహింపనగును. ద్రవిడ కర్ణాటభాషలలో మహాభారతము వెలయుటచే నాంధ్రములో సహితము రచింపఁబడుటకు హేతువు, ఆనాటి ప్రభువునకు ద్రవిడభాషాసంస్కృతి సంపర్కములు, కవులకు కర్ణాటభాషా సంపర్కమును గల్గుటయే. ఇయ్యదియే "బహుభాషల, బహువిధముల" నను పద్యభావము.

ఇతఁడు త్రైలోక్యమల్లుని ప్రధానియా?

నారాయణభట్టు కూతురు కుపమయను నామె దాక్షారామ భీమేశ్వరస్వామికి నఖండదీపమునకై లోహపు దివియ యొసంగి దాని నిలో "చక్రవర్తి త్రైలోక్యమల్లదేవర ప్రధానినారాయణభట్టు కుం తులు కుపమ పెట్టిన అఖణ్డవర్తి లోహపు దివియ'' యని వ్రాయించెను. తొలుత నీశాసనమును ప్రకటించిన శ్రీలక్ష్మణరావుగారు శాసనము లోని నారాయణభట్టు, నందంపూడిశాసనములోని నారాయణభట్టు నొక్కఁ-డేయని వ్రాసియున్నారు. దీనిని శ్రీనేలటూరి వెంకటరమణయ్య గారును బలపరచియున్నారు. కాని శ్రీచాగంటి శేషయ్యగారు "ఆంధ్ర కవి తరంగిణి"లో నారాయణభట్టునుగూర్చి వ్రాయుచు నీవిషయము నిరాధారమైనదని నిరూపించియున్నారు. (ఆంధ్రకవితరంగిణి మొదటి సంపుటము-పుటలు 187-189)

సామ్రాజ్యచిహ్నము-పాలికేతనము

శాసనములో శ్వేతాతపత్రము, శంఖము, పంచమహాశబ్దములు పాలికేతనము, ఢక్కా, వరాహలాంఛనము, పింఛము, కుంతము, సింహాసనము, మకరతోరణము, కనకదండము, గంగ, యమునలు సామ్రాజ్యచిహ్నములుగాఁ జెప్పఁబడినవి. పైవానిలోఁ బాలికేతన మనునది యొకవిశేషచిహ్నము. పాలికేతనమనఁగా 'పూలదండ, వస్త్రము, నెమలి, పద్మము హంస, గరుత్మంతుడు, సింహము, ఎద్దు, ఏనుగ, చక్రము, అను చిహ్నములుగల కేతనములు పదివిధములు. ఒక్కొక్క విధమునకు నూటఎనిమిది చొప్పున నొక దానివెనుక నొక టిగాఁ బదివరుసలు నిలువఁబెట్టినచో వేయిపై నెనుబది కేతనము లగును ఈ గుంపునకు పాలిధ్వజ మనిపేరు. ప్రతిదిక్కున నొక పాలి ధ్వజము పెట్టినచోఁ గేతనములసంఖ్య నాలుగువేల మూఁడువందల

నిరువదియగును. దీనికిని శాలిధ్వజమనియే పేరు. తొలుత జినుడు మోహమును వర్జించి త్రిభువనోత్సవము సాధించినప్పుడు సాలిధ్వజమును ప్రభుత్వచిహ్నముగ గ్రహించెనట. నాటినుండియు నీ ధ్వజము సామ్రాజ్య చిహ్నముగా గ్రహింపఁబడెను

(అం.సా.ప.ప.సం. 19. సంచిక 5

అష్టాదశావధారణ చక్రవర్తి

నారాయణభట్టాష్టాదశావధారణ చక్రవర్తియని శాసనములో వర్ణింపఁబడెను. ఇది యేదియో పెద్దబిరుదై యుండవలెను. అష్టాదశ స్మృతులు, అష్టాదశవిద్యలుగలవు. వీనిలో నేదైన యుండనోపును. కాని సంస్కృత భాషాపారంగతు లీవిషయమును పరిశోధించిచెప్పినఁగాని నారయణభట్టు ప్రతిభ తెలియదు

ఆంధ్రమహాభారతరచనము

సంస్కృతాంధ్ర కర్ణాట భాషాకోవిదుఁడై, నన్నియభట్టునకు సహాధ్యాయుఁడై, భారతరచనమునందు తాను దోడ్పడై సర్వము నిర్వహించుటచేత రాజరాజీతనికి నందంపూడి గ్రామమును దత్తముచేసి యుండును. అనఁగా నందంపూడి శాసనకాలము క్రీ.శ. 1053 నాటికి నన్నియ గ్రంథనిబంధనమునుబూర్తిగావించి యుండవచ్చును. రాజరాజు పరిపాలన కాలము క్రీ.శ 1060 సంవత్సరముతో నంతమొంది యుండెను. రాజరాజు పరిపాలనాద్యంతకాలములు కష్టపరంపరలతోఁ గూడియుండెను. ఆచరిత్రము వేఱొకస్థలమునఁ జర్పింపఁబడును.

శాసన ప్రతిబింబములు.

శాసనపత్రములలో రెండు లభింపలేదు. స్థలాంతరమునఁబ్రకటింపఁదలఁచితిని.

కుందూరి ఈశ్వరదత్తు.

గ్రంథస్వీకారము:- సమీక్ష

సంక్రాంతి (ప్రథమ భాగము) క్రౌను, పుటలు 24 వెల రు 0-50
సంపాదకులు:- కోగంటి దుర్గా మల్లికార్జునరావుగారు.
కార్యదర్శి:- భారతీసమితి, పామర్రు, కృష్ణాజిల్లా.

భారతీయుల పండువులలోఁ బెద్దపండువని పేరుగొనిన మకర సంక్రమణము, (ఉత్తరాయణ పుణ్యకాల ప్రవేశము,) గూర్చి కొం దఱు పండితులు, కవులునుండి సేకరించిన పద్యగద్య వ్యాసములసంపుటి. యిది ఉత్తరాయణపుణ్యకాలము, మకరసంక్రాంతిఅను పేరితో వరుసగా శ్రీ జటావల్లభుల పురుషోత్తముగారు, శ్రీ పిలకా గణపతిశాస్త్రిగారు రచించినవి రెండుగద్యవ్యాసములు. వీనిలో నుత్తరాయణ పుణ్యకాల ప్రాశస్త్యము, సంక్రాంతిపండుగకు నీ దేశీయులలో జరుగు సంబర ములు, అచ్చట్లు ముచ్చట్లు మున్నగునవి చక్కగా వర్ణింపఁబడినవి. అందఱు చదువఁదగినవి. సంక్రాంతి, సంక్రమణహేల, హిమ జ్వాల, సంక్రాంతిలక్ష్మి, బస్తీసంక్రాంతి, రావేలుగలవాఁడ, సం క్రాంతి గీతి, సంక్రాంతి, మధురదృశ్యాలు అనుశీర్షికలతో పలువురు కవులురచించిన పద్యములు, గేయములు సరసతరముగ, మనోహర ముగ నున్నవి.

మచ్చునకుఁగొన్ని—

(1) ఈచలిలో ఈనిసిలో ఎవ్వతవే బాలా
మంచుకురియు గుండెలలో మండిన ఓ జ్వాలా
చిక్కని నీలాంబరమున చుక్కలశుభమాలా
వలరా జేసిన వెచ్చనివెన్నెల విరికోలా.

(దాశరథి హిమజ్వాలనుండి)

(2) మొన్నటిదాఁక నిర్ఘృణత మోవికట్టార్భటికాయపట్టునై
యున్నకృషీవలాననము లుజ్జ్వలకాంతి వహించె లీలసం
పన్నవినాక్షీవచ్చి గృహమధ్యమునన్ నటియింప ధాన్య మూ
ర్తి న్నవమాధురుల్ వెలువరించుచు గుమ్మడిపూల తెమ్మలై

శ్రీ టి. బి. యం అయ్యవారి
(సంక్రమణహేలనుండి)

(2) గొడగూచిఁ బాలభక్తి కావ్యము క్రౌను పుటలు 46 వెల రు 1-25 కర్త శ్రీవేదాంతము కాశీవిశ్వనాథము B.O.L. ప్రభుత్వ బహుశాస్త్రసాధకోన్నత పాఠశాల కరీంనగరము.

గొడగూచి దాక్షిణాత్య శైవభక్తవర్గమునందలి యొక్క ముగ్ధ బాలభక్తురాలు. ఈమె తండ్రి శివదేవుడు, ఆతనిసతి వారి గ్రామమందలి భోగేశ్వరనామక శివలింగమునకుఁ బ్రతిదినము నొకకోరలో క్షీరములఁ బిదికి యర్పణమొనరించి యింటికిఁ దెచ్చుకొని తామారగించెడి వ్రతముగలవారు. ఒకనాఁడు వారు శ్రీశైలయాత్రకు కేఁగుచు తమనిత్యవ్రతకృత్యమును బాల్యమందున్న తమ ముగ్ధకుమారి గొడగూచి కప్పగించి తాము తిరిగివచ్చువఱకే మఱక తమ వ్రతమును నెఱవేర్పుమని యానపెట్టి వెళ్ళుదురు. ఆమెయుఁ దమయింటి యావుపాలు పిదికి కొంచెము వెచ్చఁబెట్టి కోరలోఁ బోసికొని శివలింగము నెదుటఁ బెట్టి తనసహజముగ్ధత్వమూలమున వానిని శివుఁడు స్వయముగాఁ ద్రావునని నమ్మినదవుటచే నట్టులాతఁడు త్రావకుండుటకుఁ బరిబరి విధములఁ బరితపించి త్రావుమని యాదేవుని బ్రార్థించుచు; తుద కామె దీనాలాపములకుఁ గరఁగి తానుద్రావకున్న నామె ప్రాణముల కలుగుట తలపోసి యాపాల నాతఁడు గుటగుట ద్రావివేయును. దానికి సంతసించి యామె వట్టికోరతో నింటికి మరలి వచ్చుచుండును. తలిదండ్రులు తాము తిరిగివచ్చునాఁడామెను దారిలోఁ దారసిలి యామె చేతనున్న కోరనుజూచి "పాలేమి చేసితివే" యని యామెపై నాగ్రహింతురు. శివుఁడు త్రావెనని యామె మాఱుపలుక వారునమ్మక మఱింత కినిసి యామెయే వానిని దోడిపిల్లలతోఁ ద్రావివేసి తమవ్రతభంగముగావించెనని విచారించుచు మండిపడుదురు. "వలదు చో మఱునాఁడు దేవాలయమునకేఁగి స్వయముగాఁ బరీక్షింతురుగాక" యని వారినామె ప్రార్థించును. అప్పటికామెను శిక్షింపక మఱునాఁడామెతోఁ

శివాలయమునకేఁగి యావింత వీక్షింతమని వారామెవెంట నేఁగ
దురు. గొడగూచియుఁ బాల గొరను దేవునియెదుటఁబెట్టి త్రావుమని
ప్రార్థింప నాతఁడుమిన్నకుండెను. "ఏమియేమఱ్ఱాగ్గరాలా!" ఎట్ల
కల్లలు నేర్చితివే! మానిత్యవ్రతమును మంటపాలు చేసితివే పాపాత్మురాల
అని మండిపడుచు నామెను ఖడ్గముతో నఱుకసంరంభించును. ఆమెయు
"హాలింగ హాలింగ!" యని యంగలార్చుచు లింగసన్నిధి కేఁగ
బరమేశ్వరుఁడు పాలను గుటగుటత్రావి యామెను దనగర్భమున నైక్య
మొనర్చుకొనెను. తండ్రి గొడగూచి కేశములబట్టి యీడ్చి చంపనుద్య
మించినప్పుడామె లింగగర్భమున నైక్యమగుసమయమున నామె
మూర్ధాగ్రముపైఁజిక్కిన శిరోజములిప్పటికి నాశివలింగముపయిఁగాన
వచ్చునని చెప్పుదురు. తమిళభాషయందలి పెరియపురాణములో నీకథ
గానవగును. ఆంధ్రజాతీయ కవిసార్వభౌముఁడు పాల్కురికి సోమ
నాథుఁడు తనద్విపద బసవపురాణము తృతీయాశ్వాసములో ముగ్ధ
భక్తులకథలలో నీకథను ముగ్ధులుగురియునట్లు గొడగూచి ముగ్ధ
త్వము జాలువాఱునట్లు వర్ణించియున్నాడు. ఏలూరు వాస్తవ్యులు
కీ॥ శే॥ శివశ్రీ మల్లంపల్లి మల్లికార్జునశాస్త్రిగా రింతకుమున్ను
భోగేశ్వర మాహాత్మ్యమను పేరిలోఁ బ్రబంధరూపమున నీకథను
రచించి కీర్తిగాంచిరి. నేఁడు కాశీనాథముగారు గూడ సులభశైలిలో
సరసతరముగ రచించి తమ స్వగ్రామమగు వేములవాడలో వెలసిన
రాజరాజేశ్వరస్వామి కంకితమొనర్చి చరితార్థులైరి. పలువురు పండి
తుల శుభాకాంక్షలు, సదభిప్రాయములు ముందుముందు ముద్రితము
లయినవి. అర్ధానుస్వార, శకట రేఫలను గవిగారు బుద్ధిపూర్వకముగ నే
పరిహరించునట్లు కాన్పించును.

మచ్చునకు కొన్ని పద్యములు:-

"కత్తిని పైకినెత్తి పలుగర్చురు కన్నుల నిప్పులొల్కుచున్

తత్తరమంది దారుణపు తామసకేలల పైకి జిమ్మినా
చిత్తవికారితం(క్రి యటబిందులుద్రొక్కటచమూది శంకరుఁ
జిత్తముసందునిల్పి తన చేతులు నెత్తుమనార్చి "శంకరా"
చంపఁజూచెడి నాతండ్రి తెంపుమాచి
కరుణరాదేల నేఁడని గరళకంఠు
గుండెలనొక్కటి యమ్మ కాలునిండి పొరల
గోలుగోలున గోడగూచి గొల్లుమనియె
అగ్గిగురిసెను నాతండ్రి నిగ్గదీసి
సిగ్గుచిమ్మెనే నాకటబుగ్గిసేయ
లగ్గుగా! నమ్మవాకల కెగ్గుసేయ
సాకరావే! కరితుండ! సాంబమూర్తి!
అంతప్రేమల చిన్నాళ్ళు నరయుటేల
వంతగింపఁగ నేడేల పార్వతీశ!
వంతలన్నోర్చి నీవంతసంతసింప
వేమిగొందువో! భక్తులయెగ్గుచూచి.

శ్రీ బండారు తమ్మయ్య.

(3) కవిశిరోభూషణము అహోబలపండితీయము.

ఆచార్య శ్రీ ఖండవల్లి లక్ష్మీరంజనం-శిరోమణి-శ్రీచమర్తి రంగాచార్యులు- భాషాప్రవీణ శ్రీఅమరేశ్వరం రాజేశ్వరశర్మయను మువ్వుర సంయుక్త సంపాదకత్వమున- ఆంధ్రరచయితల సంఘము- విద్యానగరము హైదరాబాదునుండి వెలువడినది. వెల రు. 16 లు డెమ్మీ సైజులో 725 పుటలలో ఈగ్రంథము ముద్రితమైనది. దీనికి ఖండవల్లిలక్ష్మీరంజనంగారు ఆంగ్లములో, బ్రహ్మశ్రీ వేదురాల సూర్యనారాయణశాస్త్రిగారు తెలుగులోను విపులమయిన యుపోద్ఘాతములు, శ్రీ రాజేశ్వరశర్మగారు ఉపక్రమణికను సంతరించిపెట్టినారు.

అహోబలపండితీయమూలము సంస్కృతభాగములు నాగరలిపిలోను వివరణము తెలుఁగులిపిలోను రచించుట జరిగినది. ఆంధ్రానువాదము, సంజ్ఞాప్రకరణాంతభాగమునకు శ్రీ రంగాచార్యులవారును-మిగిలిన ప్రకరణములకు శ్రీ రాజేశ్వరశర్మగారును గావించియున్నారు.

ఇంతకుముందొకమారు శ్రీ కొండి భద్రాద్రిరామశాస్త్రిగారి ఆంధ్రానువాదముతోసహా ఈ అహోబలపండితీయము ముద్రితమై కొంతకాలము ఆంధ్రపాఠకులకు లభించుచుండెడిది. దానిలో ముద్రణస్ఖాలిత్యము లధికముగ దొర్లుటచే, పాఠకులకుఁ జాల క్లేశమేర్పడుచుండెడిది. అదికూడ చాలకాలము లభించుటయే మానివేసినది. అట్టిది నిర్దుష్టమైనది యీనాటికి లభించు నవకాశమేర్పడినది. ఇట్టిగ్రంథమును ఆంధ్రులకు లభింపఁజేయుటకు పూనుకొని కృతకృత్యులయిన ఆంధ్రరచయితల సంఘమువారి కృషి ప్రశంసనీయము.

ఈ అహోబలపండితీయము అప్పటప్పట ఆంధ్రభాషలో విశిష్టజ్ఞానము నార్జింపఁజూచిన విద్యార్థులకు పాఠ్యగ్రంథముగా నిర్ణయింపఁబడినప్పుడు మాత్రమే దీనిని కొందఱీనాఁడు పఠించుట, బోధించుట జరుగుచున్నది. వ్యాకరణశుద్ధమైన భాషనే రచనకుపయోగింపవలెనను దృష్టి రచయితలకేర్పడిననాఁ డిట్టి వ్యాకరణగ్రంథములు వెలువడుటవలన భాషకు విశిష్టమయిన సహకారము లభించుననుట తథ్యము. అట్టిపరిస్థితి సమకూడిననాఁడే యిట్టిగ్రంథములను మిక్కిలి కష్టించి తెలుఁగులోనికిఁ దెచ్చిన వారిపరిశ్రమకు సరిపడినఫలము లభింపఁగలదు. అట్టిశుభదివసములు రాఁగలవని యాశింతము.

ఏ గ్రంథమునయినను ప్రాచీనమయినదానిని, సుసంఘటితము చేసి, అభిరుచిగలవారి కందుబాటులోనికిఁ దెచ్చుట కష్టసాధ్యమైన పని. ఇతరులందఱియభిరుచికి సరిపడినట్లు రచనసాగించుట యెవ్వనికిని సాధ్యముగాదు. దోసఁగుల నెన్నఁదలఁచిన నెట్టివాని రచనకైన నెన్న

వచ్చును. ఉన్నంతలో గుణములనెన్నుకొని, రచయితకు, ఇట్టియుద్గ్రంథములు వెలుఁగుకొనికిఁదెచ్చు సంస్థలకు ప్రోత్సాహమిచ్చుట భావ్యము. ఈగ్రంథపరిష్కర్తలు ముగ్గురును, అహోబలపండితీయ మూలమును చక్కఁగ పరిష్కరించి, ఆంధ్రులకేగాక సంస్కృతభాషా పరిచయముగలిగిన ఆంధ్రేతరులకు సైతము ఆంధ్రభాషాస్వరూప స్వభావములు తెలియుటకై వీలుపడునటు మూలమును నాగరిలిపిలో ముద్రించుట, మూలమునకు అన్వయానాతిరక్తముగ ఆంధ్రభాషలో వివరణముగావించుటయు ప్రశంసనీయములు. అహోబలపండితీయము నందలి విషయములను దెలియఁగోరువారికి, నిర్దుష్టమయిన యీగ్రంథమును ప్రకటించియిచ్చిన, ఆంధ్రరచయితల సంఘమువారు మహోపకారము నెఱపినారని చెప్పకతప్పదు.

చిలుకూరి పాపయ్యశాస్త్రి.

(4) రమణీయము-బాలవ్యాకరణము. రచయిత-సుప్రసిద్ధాంధ్ర వ్యాకరణరహస్యవేత్తలు శ్రీ దువ్వూరి వేంకట రమణశాస్త్రిగారు వెల రు 15 లు. ప్రాప్తిస్థానము- రామనగర్- వాల్తేరు.

ప్రాచీనాంధ్ర వ్యాకరణములలోని విషయముల నన్నిటిని కూలంకషముగాఁ దెలిసికొని, ఆవిషయములన్నియుఁ దనవ్యాకరణములోఁ బ్రవేశపెట్టుపూనికతో, చిన్నయసూరి ముందు సంస్కృతాంధ్రభాషలలో పాణినీయసూత్రక్రమ పద్ధతిని సూత్రములురచించి, తుదకు సిద్ధాంతకౌముది నాదర్శముగాఁ బెట్టుకొని బాలవ్యాకరణమును రచించి 1858 లో తొలుతగఁ బ్రకటించియున్నాఁడు. అది బయలుదేఱిన నాఁటినుండియు దానిని జదివినవారికి ఆంధ్రమున విశిష్టమయిన వ్యాకరణజ్ఞాన మలవడుచుండుటచే నితరవ్యాకరణముల జోలికిఁబోనక్కఱలేని స్థితియేర్పడినది. తన్మూలముగ దానికి విశేష ప్రచారమువచ్చినది.

సూత్రనిర్మాణక్రమమున, వివరణమునందును పాణినీయ వ్యాకరణపద్ధతిని ప్రవేశపెట్టుటచే మిగిలిన వ్యాకరణములన్నిటికంటె నీబాలవ్యాకరణము విమర్శనసహమైయుండుటచే పాణినీయాది సంస్కృతవ్యాకరణమార్గముల నెఱిగిన పండితులనుగూడ నాకర్షించుచు వచ్చినది. సూరిపాణినీయమున విశేషముగ పరిశ్రమించిన ప్రతిభాశాలిగావున, తనరచన నామార్గమున నడిపించి. కృతార్థుఁడు కాఁగలిగినాఁడు. ఈరమణీయనిర్మాతలకు ఆంధ్రవ్యాకరణములను గలిపిన, కీ. శే. వఝ్ఝల చినసీతారామస్వామిశాస్త్రిగారు, సూరి బాలవ్యాకరణ విషయములమీఁద బహుముఖముల విమర్శనము సాగించి, ఆంధ్రవ్యాకరణ విమర్శకులలో నగ్రగణ్యులై, యశోధనములు రెండింటినార్జించి ప్రఖ్యాతినిగాంచినారు. వారి చిట్టచివరి రచన, బాలవ్యాకరణోద్యోతము. దానిలో మాత్రము వారుసూరిసూత్రముల నన్యథాకరించుచు వచ్చినారు. సూరి రచించిన వ్యాకరణము ఆంధ్ర భాషాసమిష్టికి సమగ్రవ్యాకరణము కాఁజాలదని, త్రిలింగలక్షణ శేషమును రచించిన బహుజనపల్లివారుకూడ నంతగ నన్యథాకరింప లేదనవచ్చును.

సూరిహృదయమును, ఆతని వ్యాకరణరచనా విధానమును నిదానముగ బహుకాలము పరిశీలించి, సూరివలెనే విమర్శింపఁదగిన విషయములకు ప్రణాళిక నేర్పఱచుకొని, రచించిన బాలవ్యాకరణ పరిశోధనగ్రంథ మీరమణీయము. దీనిలో మొదటిభాగము సమీక్ష. రెండవభాగము ప్రకరణక్రమమున బాలవ్యాకరణ విషయవివరణము. సమీక్షలో శ్రీశాస్త్రిగారు వ్యాకరణ రచనలో సూరి యెట్లు భావించుచు అక్షరవిన్యాసము గావించినాఁడో, ప్రత్యక్షరనిక్షేపములోను అతఁడెంతటి నిదానమును వహించెనో దానిని నిరూపించుటకు యత్నించి కృతకృత్యులైనారు.తరువాతి వారి ముద్రణములలో సూరి

నిక్షేపించిన యక్షరములనుమార్చి, ఆయా తావులందపార్థములను గల్పించిన స్థలములనన్నిటిని పరిశీలించి, సవరణలను వివరణలను గావించియున్నారు.

బాలవ్యాకరణమునకు వ్యాఖ్యానములు విమర్శనములు చాలబయలు దేఱినవి. వానిలో నేదియు రమణీయమువలె సూరిహృదయావిష్కరణమునకు యత్నింపఁగా వచ్చినవి కావు. విమర్శకుల మధ్య వివాదగ్రస్తమైయున్న విషయములను పరిష్కరించి తెలుపుటలో కూడ శ్రీశాస్త్రిగారు సూరివలెనే మృదునిశిత మయిన పద్ధతినవలంబించియున్నారు. అది రమణీయమను పేరును సార్థకము చేయఁజాలియున్నది. గ్రంథముద్రణమునందుకూడ రమణీయత యుండవలెనని శాస్త్రిగారు ప్రత్యేకశ్రద్ధ వహించి. కృతార్థులైనారు. ఇంతవఱకు బయలుదేఱిన బాలవ్యాకరణ వ్యాఖ్యలన్నిటికంటె నీరమణీయము సర్వవిధముల విలక్షణమైనదనుట తథ్యము. సూరి హృదయము నెఱుఁగఁ గోరువారి కిది కరమోపకార మనుట నిర్వివాదవిషయము.

(5) వసుచరిత్రము–కాళహస్తి కవివిరచితము.

పరిష్కర్తలు ప్రకాశకులు–డాక్టరు. బి. రామరాజుగారు.

వెల నాలుగు రూపాయిలు. ప్రతులు లభించుచోటు–

W. G. C. Unit-Osmania University Hyderabad.

ఆంధ్రభాషలోని కవితామార్గములలో అపూర్వనిర్మాణమైన రామరాజభూషణుని వసుచరిత్రమున కిది సంస్కృతానువాదము. అప్పయ్యదీక్షితులవారికి శిష్యుఁడైన శ్రీకాళహస్తికవి యీసంస్కృత కావ్యరచయిత. తెలుఁగు భాషలో నవతరించిన యీవసుచరిత్రమును, అదిబయలుదేఱిన యచిరకాలముననే సంస్కృతములో కావ్యరూపముననుు, వసుమంగళ, వసుచరిత్రములను పేర సంస్కృతనాటకములుగను, తమిళ కన్నడభాషలలోనికిని పరివర్తనము నొందుట,

ఆంధ్రప్రబంధములలో మఱి దేనికి లేదని చెప్పవచ్చును. దీనినిబ
తెలుగు ప్రబంధమైన వసుచరిత్ర ప్రశస్తి యెట్టిదో స్పష్టమగుచున్న

వెనుకటికాలములో సంస్కృతభాషా పాండిత్యముగలిగి ఆంధ్ర భాషలో కవిత్వము చెప్పనేర్చిన వారెవ్వరు, తెలుఁగుకవిత్వమున నాదరము చూపించుటకే పాల్పడువారు కారు. అట్టివేళ వసుచరిత్ర మునందలి కవితా సారస్యమును గ్రహించి, దానిని గీర్వాణభాషల ననువదించి, ఆసారస్యము చాలవఱకుఁ దననిర్మితిలోఁ బ్రతిఫలింప జేసిన మహాకవి శ్రీకాళహస్తికవి. రామరాజభూషణుఁడు జగన్మాతృ నందన కారుణ్యకటాక్షలబ్ధ కవితాసుధాధారకలవాఁడు కావున, కం కామాక్షీ దాసుఁడైన శ్రీకాళహస్తికవి, తత్సుధాధారాసుస్నాతుఁడై ఆప్రబంధము సంస్కృతభాషలోని వసుచరిత్రముగ వెలార్పఁగలి నాఁడని చెప్పవచ్చును.

శ్రీ రామరాజుగారు సంస్కృతాంధ్రములలో బయలు దేఱి యీరెండు ప్రబంధములను బాగుగఁ బరిశీలించి, రెండింటికిఁగల సామ్యవైషమ్యములను నిరూపించుచు ఆంగ్లభాషలోను, ఆంధ్రభాష లోను ఉపోద్ఘాతములను రచించి, సాహిత్యప్రియులందఱకు ఉభయ వసుచరిత్రములందలి కవితా విశిష్టత వ్యక్తమగునట్లు చేసినారు. సం స్కృత వసుచరిత్రమునందలి పాఠములనుబట్టి తెలుఁగు వసుచరిత్రము నందలి పాఠములను పరిష్కరింపవలసిన వానిని సైతము సూచించి యున్నారు. ఆంధ్రసంస్కృత వసుచరిత్రములందలి కవిత్వములలో నుండెడి వ్యత్యాసములను నిరూపించుచు, రామరాజభూషణుని రచనలోని వ్యంగ్యార్థస్ఫురణ సంస్కృతములోనికి రానితావులను సైతము తమయుపోద్ఘాతమునఁ దెలిపియున్నారు. వీరీగ్రంధపరిష్క రణమునందు ప్రకటనమునందు మిక్కిలి కష్టించి కృతకృత్యులైనారు.

వసుచరిత్రమును కాళహస్తికవి సంస్కృతీకరించెనని యొంద

రెండు శ్లోకములను జూచి, తన్మూలమున రామరాజభూషణుని రచన గొప్పదనుకొనుచుండుటయే గాని, తత్స్వరూపమును సమగ్రముగా నెఱుఁగుట కవకాశమును గల్పించిపెట్టిన శ్రీరామరాజుగారి యీపూనిక, వితద్గ్రంథ పరిచరణమును నిర్దుష్టముగఁ గావించిన వారి కృషి ప్రశంసనీయములు. అమూల్యము పురాతనము నయిన యిట్టిగ్రంథమును ప్రకటించుటకు సహకరించిన, ఉస్మానియా విశ్వవిద్యాలయోపాధ్యక్షులయిన డి. సి. రెడ్డిగారి, యూనివర్సిటీగ్రాంట్స్ కమీషను వారి యౌదార్యము పరమ ప్రశంసనీయము. ఇట్టియుత్తమ గ్రంథముల నితోధికముగఁ వెలుఁగులోనికిఁదెచ్చు సాహిత్యప్రీతి శ్రీరామరాజుగారికి విశేషముగ భగవంతుఁడు ప్రసాదించుఁగాక.

చి. పాపయ్యశాస్త్రి.

విజయనగర సంస్థానము—ఆంధ్రవాఙ్మయ పోషణ.
గ్రంథకర్త:—శ్రీనిడుదవోలు వెంకటరావుగారు. (యూ.జి.సి)
ఆంధ్రభాషాధ్యాపకులు. ఉస్మానియా విశ్వవిద్యాలయము
వెల రు. 3-50

ఈగ్రంథము ఆంధ్రప్రదేశసాహిత్య అకాడమీవారి 1962-63 పోటీలో బహుమతి పొందినది. శ్రీవెంకటరావుగారు ఆంధ్రసారస్వత సముద్ర సాంయాత్రికులు. వీరు సారస్వతమునకు చేసిన కృషి యపారము; అపూర్వము.

విజయనగర సంస్థానము ఆంధ్రసరస్వతీస్థానము. వీరీగ్రంథము మూఁడుభాగములుగా వ్రాసిరి. మొదటిభాగములో క్రీ.శ. 6 మొదలు పదునేనవ శతాబ్దమువఱకు, రెండవభాగములో క్రీ.శ. పదునేనవ శతాబ్దము మొదలు పదునేడవశతాబ్దము వఱకు, మూఁడవ భాగములో పదునేడవశతాబ్దము మొదలు క్రీ॥శకము 1940 వఱకు, విజయనగర సంస్థానాధీశులు చేసిన ఆంధ్రసారస్వత పోషణ వివరింపఁబడినది.

ఈగ్రంథములో నాయాకాలమునాటి రాజకీయసాంఘిక వృత్తాంతములు సంక్షిప్తముగ క్రోడీకరింపఁబడినవి. విజయనగర సంస్థాన చరిత్ర రచయితలకు ఈ గ్రంథముల బహువిధములఁ దోడ్పడఁగలదు.

ఆంధ్రదేశసంస్థాన సారస్వతపోషణ చరిత్రకు శ్రీవెంకటరావుగారు శ్రీకారముచుట్టిరి. ఇట్టిచరిత్రలు తదితర పిఠాపురము, బొబ్బిలి, నూజివీడు, మూడుగుల, వెంకటగిరి, కార్వేటినగరము, గద్వాల, వనపర్తి మొదలగు సంస్థానాధీశు లొనర్చిన నపూర్వమగు పోషణ గూర్చి వ్రాయనవసర మెంతేనికలదు. కె. ఈశ్వరదత్తు.

కుమారసంభవము:-పద్యకావ్యము

డెమ్మీపుటలు 110+32 వెల రు 2-50,

కర్త:-శ్రీజొన్నలగడ్డ మృత్యుంజయరావుగారు. ఎం. ఏ.

ఆంధ్రోపన్యాసకులు ప్రభుత్వకళాశాల రాజమహేంద్రవరము. ప్రాప్తిస్థానము శ్రీమతి జె. శకుంతల భారతి నికేతనము 6-2-1 ఇన్నీసుపేట రాజమహేంద్రవరము. మహాకవి కాళిదాసుని కృతియందలి మొదటియేడు సర్గలకునిది యనువాదము. పార్వతీ పరిణయము చివరిభాగముఁగల కథనే వీరుగైకొనిరి. అట్లవుటచే దీనికి గిరిజాకల్యాణమో, లేక గౌరీకల్యాణమో అని పేరిడిననే బాగుగానుండునని మా యభిప్రాయము-మూలమునందలి ప్రతిశ్లోకమునకు నొకపద్యముగ నెడనెడ మల్లినాథుని వ్యాఖ్యానవిశేషములు గూడ గైకొనుచు వీరీయాంధ్రీకృతిని రచించిరి. ఆంధ్రీకరణము మొత్తముమీద సమర్థముగను సరసతకముగనున్నది. కాళిదాసుని కుమారసంభవము నింతకుమున్నె ఆధునికులలో కీ. శే. ఆదిపూడి సోమనాథరావుగారు గీత పద్యములలోను, తిరుపతి వెంకటకవు లాంధ్రీకరించియున్నారు. వక్కలంక వీరభద్రకవి మున్నగు పూర్వకవులు ప్రబంధఫక్కిగా ఆంధ్రీకరించియున్నారు. గద్యాను

కృతులు గూడ కొమ్మనమంచి జోగయ్యశర్మ, మోచెర్ల రామ కృష్ణయ్య, బండారు తమ్మయ్య మున్నగువారు రచించినవి యున్నవి. కవికులగురుని కృతులు పలువుర నాకర్షించి పలురీతుల యనువాదముల వెలయింపఁ జేయుటలో నాశ్చర్యము లేదు.

ప్రస్తుత కృతికర్త ఆంగ్లసంస్కృతాంధ్ర భాషలయందు సమధిక ప్రజ్ఞావిశేషముగలవారు. శ్రీ వెంపరాల సూర్యనారాయణశాస్త్రి, మధునాపంతుల సత్యనారాయణశాస్త్రి, మల్లంపల్లి శరభయ్య అను పండితులు పీఠిక, సమాలోకనము, ఆమోదము అను పేర్లతోఁ బ్రశంసాపూర్వకముగఁ గావించిన సమీక్షలు గ్రంథమున కలంకారముగనున్నవి. కృతికర్తయు నవతారికయను పేరితో 8 పుటల గ్రంథము పద్యములలోనే రచించి కృతిని హిమవన్నగాధిరాజున కంకితమొనరించి యందుకుఁదగిన యుపపత్తులను జూపియున్నారు. హిమవంతుఁడు తనకన్యను బరమేశ్వరుని కర్పించఁగా వీరు తమకృతికన్యను బరమేశ్వరునకు శ్వశురుండయిన పర్వతేశ్వరున కర్పించుట సరసముగానే యున్నది. ఆంధ్రలోకము గుణవిశిష్టమయిన యీ నవీనాంధ్రకృతికి స్వాగత మొసంగి యానంద మొందునుగాత మని యాశించుచున్నాము. రతివిలాపనామక చతుర్థసర్గమును కాళిదాసు వియోగినీ వృత్తములలోఁ గూర్పఁగ వీరావృత్తములోనే తెలిఁగించుట యొకవిశేషము. మచ్చునకుఁ గొన్నిపద్యములను వాని మూలశ్లోకములతో నుదాహరించుచున్నాము.

చ. వెలయునుదీచియందుఁ బృథ్వీధరుఁడొక్కఁడు దేవతాత్ముఁడై
చెలఁగి హిమాలయం బను ప్రసిద్ధిఁ దవర్చుచుఁ బూర్వపశ్చిమా
బ్ధులఁ జొరఁబాఱి భూవలయముః సకలమ్ముఁ గొలందివెట్టఁగా
గలకొలగఱ్ఱ యోయన క్ష్మాధరలోకమహాధిరాట్ప్రభ (సర్గ1:1)

శ్లో. అస్త్యుత్తరస్యాం దిశి దేవతాత్మా॥
హిమాలయో నామ నగాధిరాజః
పూర్వాపరౌ వారినిధీ విగాహ్య।
స్థితః పృథివ్యా ఇవ మానదండః॥

ఉ. చందురు నాశ్రయించి జలజమ్ముల గుణమ్ములఁ బొందలేకయా
సుందర పద్మమందు శశిశోభను గాంచఁగలేక లోలయై
యిందిర యిందునందుఁ జనియెంతయు వేసరి తద్ద్విసంశ్రయా
నందము నొందె శైలపతి నందన యందము చిందు మోమునన్
(1—43)

శ్లో. చంద్రం గతా పద్మగుణాన్న భుంక్తే
పద్మాశ్రితా చాంద్రమసీమభిఖ్యాం
ఉమాముఖం తు ప్రతిపద్య లోలా ద్విసంశ్రయాం ప్రీతిమవాప లక్ష్మీః

గీ. ఇట్టివన్ని మేఘువృష్టికై తృష్ణాతు
రమ్ములైన చాతకమ్ము లెట్లు
ఋభులరాతివి ప్రకృతులు యాచించిరి

మానులార! యటుకుమారు కొఱకు.

శ్లో. సోహం తృష్ణాతురై ర్వృష్టిం
విద్యుత్వానివ చాతకైః
అరివిప్రకృతైర్దేవైః
ప్రసూతిం ప్రతియాచితః

గీతగీసిన 3వ పాదము వీరి సహజధారాశైలికిఁ గ
కుంటు గలిగించినదని తలంతుము.

మహాన్ భేదఃసందర్భస్య అతిమృదుత్వం నామా సంయుక్త,కోమలవర్ణ బంధత్వం ఽతిప్రౌఢత్వం నామపరుషవర్ణ వికట బంధత్వం సంయుక్త మృదులవర్ణేషు ఈషన్మృదుత్వం అవికటబంధపరుషవర్ణేషు ఈషత్ప్రౌఢత్వం తస్మా దత్యంతసుకుమారా ద్వౌ శృంగారకరుణౌ రసౌ అత్యుద్ధతరసౌ రౌద్రభీభత్సౌ పరికీర్తితౌ, హాస్యశాంతాద్భుతా, కించిత్సుకుమారః పరికీర్తితౌ, ఈషత్ప్రౌఢౌ సమాఖ్యాతౌ రసౌ "సౌ వీర భయానకౌ" యత్ర శృంగారకరుణౌ రసౌ వతికోమలసందర్భేణ వర్ణ్యేతే తత్ర కైశికీ యత్ర రౌద్రభీభత్సౌ వతి.

ప్రౌఢసందర్భేణ నిర్వాహ్యేతే తత్రారభటీ. యత్ర నాతి సుకుమారా హాస్యశాంతాద్భుతా నాతిసుకుమారేణ సందర్భేణసమర్థ్యంతే తత్ర భారతీ. యత్ర నాతిప్రౌఢా వీరభయానకా నాతి ప్రౌఢేన వందర్భేణ ప్రతిపాద్యేతే తత్ర సాత్వతీతి.

వ్యాఖ్యానమ్:—

వైదర్భ్యాదీనా మాసాం చ వైలక్షణ్యవిషయా న్వివిన క్తి వైదర్భ్యాదీనా మితి సుగమ మేతత్.

అథ రీతయః

శ్లో. రీతి ర్నామ గుణాశ్లిష్టపదసంఘటనా మతా॥

వ్యాఖ్యానమ్:—

రీతిసామాన్యలక్షణ మాహ రీతి రితి. గుణాశ్లిష్టపదసంఘటనా మాధుర్యాది పరతంత్రశబ్దసందర్భ ఇత్యర్థః. యద్వా ఓజఃప్రసాదాది విశిష్టపదరచనా.

సా త్రివిధా. వైదర్భీ గాడీ పాంచాలీ చేతి, తస్యా విభాగ మాహ సేతి సా రీతిః

వైదర్భీ

శ్లో. బంధపారుష్యరహితా శబ్దకాఠిన్యవర్జితా
నాతిదీర్ఘసమాసా చ వైదర్భీరీతి రిష్యతే.

వ్యాఖ్యానమ్:—

వైదర్భీం లక్షయతి. బంధేతి. బంధపారుష్యం దుస్సంధి కృతం శబ్దకాఠిన్యం పరుషవర్ణారబ్ధం నఞర్థస్య నశబ్దస్య అతిదీర్ఘసమాసేత్యనేన సుప్సుపేతి సమాసః. విదర్భదేశీయవిదర్భజనపరిగ్రహేణ వైదర్భీత్యన్వర్థసంజ్ఞా. యథా

శ్లో. జితారిమండలస్యాస్య
సూర్యరాయమహీపతేః
భాతి పవిత్రాపకీర్తిర్భ్యామ్
పాటలీవ జగత్రియా॥

వ్యాఖ్యానమ్:—

వైదర్భీ ముదాహరతి. జితేతి, జగత్త్రియా పాటలీవ పాటల వర్ణేవ "శ్వేతరక్తస్తు పాటల" ఇత్యమరః. అత్ర కోమలవర్ణై రల్ప సమాసైర్మృదుబంధేన చ కీర్తిపవిత్రాపవర్ణనా దియం వైదర్భీ.

గౌడీ

శ్లో. ఓజః కాంతిగుణోపేతా గౌడీ యా రీతి రిష్యతే.

వ్యాఖ్యానమ్:—

గౌడీం లక్షయతి, ఓజఇతి. ఓజశ్శబ్దేన సమాసభూయస్త్వ ముచ్యతే. కాంతిశబ్దేన చోద్భటత్వం గౌడదేశీయవిదగ్ధజనపరిగ్రహేణ గౌడీతి సంజ్ఞా.

యథా

శ్లో. ఖేరీ ర్ఝాంకృతివిభ్రమై
గర్భావిర్భవదర్భకాః
సూర్యరాయవిభో ర్వైరి
భామా భూభృద్భువం గతాః॥

వ్యాఖ్యానమ్:—

గాఢీ ముదాహరతి, ఖేరీతి, అర్భకాశ్శిశవః, భూభృద్భువం వనభూమి మిత్యర్థః అత్ర సమాసభూయస్త్వేన సమపరుషవర్ణ సందర్భేణ చ ప్రతిపాదనా దియం గాఢీ.

పాంచాలీ

శ్లో. పాంచాలరీతి ర్వైదర్భీ
గాఢీరీ త్యుభయాత్మికా॥

వ్యాఖ్యానమ్:—

పాంచాలీం లక్షయతి. పాంచాలేతి, పాంచాల దేశీయవిదర్భజన పరిగ్రహేణ పాంచాలీ త్యన్వర్థం సంజ్ఞేయం యథా.

శ్లో. జేతు ర్వేంకటసూర్యరాయనృపతే ర్ధారాధరశ్యామలామ్
చంచత్ఖడ్గలతాం ప్రియుక్తగజతా కాలీభముక్తాఫలామ్
పశ్యంతః పరిపంథిపార్థివభటా స్సంగ్రామకేళ్యుద్భటామ్
దంష్ట్రాకోటికరాళవక్త్రకుహరాం కాళీం స్మరంత్యుద్భ్రమామ్

వ్యాఖ్యానమ్:—

ఉదాహరతి, జేతు రితి. వ్యాఖ్యాతః. అత్ర పూర్వోక్తోదాహృత రీతిద్వయ సాంకర్యే ణాద్భుతరసప్రతిపాదనా దియం పాంచాలీరీతిః.

అథశయ్యా

శ్లో. యా పదానాం పరాన్యోన్య
మైత్రీ శయ్యేతి సా మతా॥

వ్యాఖ్యానమ్:—

రీతీ రుదాహృత్య శయ్యాపాకయో ర్మధ్యే శబ్దధర్మత్వసామ్యా దీరిత్యనంతరం శయ్యాం లక్షయతి. యేతి. పరా శ్రేష్ఠా పదానామన్యోన్యమైత్రీవినిమయా సహిష్ణుత్వ మిత్యర్థః. అత ఏవ రీతిభ్యోమహానస్యాభేదః యథా.

శ్లో. శ్రీసూర్యనారాయనసుధాపతి రేవ నిత్యమ్
భూనాయకేషు సకలైః కవిభి ర్నిషేవ్యః
కల్పద్రుమ రేవ సిఖలేష్వపిపాదపేషు
దేవై రభీష్ట మఖిలై రభిసాదనీయః॥

వ్యాఖ్యానమ్:—

ఉదాహరతి శ్రీసూర్యరాయవసుధాపతి రితి, అయ మపి వ్యాఖ్యాతః. అత్ర పదవినిమయాసహిష్ణుత్వా ద్బంధస్య పదానుగుణ్యా రూపాశయ్యా.

పాకస్వరూపం నిరూప్యతే,

శ్లో. అర్థగంభీరిమాపాక
స్స ద్విధా హృదయంగమః
ద్రాక్షాపాకో నారికేళ
పాక శ్చ ప్రిస్ఫుటాంతరా॥

వ్యాఖ్యానమ్:—

పారిశేష్యాత్పాకస్వరూపం నిరూప్యతే. అర్థేతి. అర్థత్వ శృంగారాదేర్గంభీరిమా అస్వాద్యమానతావిశేష ఇతి షష్ఠీసమాసః. పూరణ

గుణేచ్యాదినా నిషేధస్తు తదశిష్యం సంజ్ఞాప్రమాణత్వా త్తద్వత్ గౌరవం ప్రసజ్యేతేత్యాదిపాణిని శబరస్వామి ప్రముఖమహాపురుష ప్రయోగదర్శనా దసత్య ఇతి పదమంజరీకారః. ఏవం పాకస్వరూప నిరూప్య తద్విభాగ మాహ స ద్వేధేతి.

ద్రా క్షా పా కః

శ్లో. ద్రాక్షాపాక స్స కథితో
బహిరంతస్స్ఫురద్రసః

వ్యాఖ్యానమ్:—

ద్రాక్షాపాకం లక్షయతి ద్రాక్షాపాక ఇతి.

నా రి కే ళ పా కః

శ్లో. స నారికేళపాక స్స్యా
దంతర్గూఢరసోదయః

వ్యాఖ్యానమ్:—

నారికేళపాకం లక్షయతి స ఇతి.

మూ. ఏతౌ ద్వా తప్యుదాహృతేషు ద్రష్టవ్యౌ. మతాంతరేణ పాకాంతరా యథాసంభవమూహ్యాః.

ఏతదుదాహరణే విస్తరభయా దుదాహృతేషు ద్రష్టవ్య మితి మతాంతరేణ పాకాంతరా శ్చ పరతో గ్రాహ్యా ఇతి చాహ. ఏతా వితి.

మ హా కా వ్య మ్

శ్లో. పూరంభోధిధరర్తు చంద్రితపనోద్యానాంబు కేళ్యుత్సవాః
సంభోగో మధుపానపుత్రజననోద్వాహావిసంవాదనమ్
మంత్రిద్యూతసమిత్ప్రయాణ ముదయం నేతా చ సర్వేస్యమీ
వర్ణ్యంతే కవినాయకై ర్యది మహాకావ్యం త దేవ స్మృతమ్

వ్యాఖ్యానమ్:—

మహాకావ్యస్వరూప మాహ పురిత్యాదినా. పుః పురం ధరాః పర్వతాః సమిత్ప్రయాణం యుద్ధయాత్రా

త త్రి వి ధ మ్

శ్లో. తత్తావ త్రివిధం స్మృతం కవివరై ర్గద్యాత్మపద్యాత్మకమ్
తదుభయాత్మక మిత్యపాదపదసంఘాత స్తు గద్యాత్మకమ్
పద్యం పాదయుతం చ తద్ద్వయమయీ చంపూ రితిప్రోచ్యతే
తత్తత్కవ్యభిదా స్తు విస్తరభయా నోదాహృతా మత్కృతే॥

వ్యాఖ్యానమ్:—

మహాకావ్యస్వరూప నిరూపణానంతరం తద్భేదా నాహ తత్తావ దితి. గద్యపద్యతదుభయాత్మకత్వేన కావ్యం త్రివిధ మిత్యర్థః. తత్త్రికం స్వరూప మిత్యత ఆహ. అపాదేతి. ఛందోరహిత పదసంఘాతో గద్యం. పాదబద్ధం పద్యం. తదుభయస్వరూపిణీ చంపూ రిత్యర్థః. ఆఖ్యాయికా మాలిన్యాది భేదా స్త్వస్యతో గ్రాహ్యా ఇత్యాహ తత్త దితి.

ఇతి

సాహిత్యచింతామణి నామ్న్యలంకార శాస్త్రే

కావ్యపరికరణం సమాప్తమ్.

హాలాహలంబు తోడై పుట్టునప్పుడె
ముక్కంటియూదల కెక్కరాదె
తమ్ములసిరిఁ జూడఁ దలఁచనిపని విని
యవనిలోనఁ గళంకి యనఁగరాదె
గీ. యిన్నిగుణముల నెన్నికై యున్నయపుడె
పాంథజనములఁ గడు భంగపఱచరాదె
నీ వశక్తుండ వన మయ్య నీరజారి
మమ్ము దయచేసి వేడిమి మానియున్న 92
గీ. కువలయము మెచ్చ రాజనుకొని నుతింతు
నవని సర్వజ్ఞ మౌళి వీ వని భజింతు
నెలమి సన్మార్గ రతుఁ డని యెంతు నిన్ను
నింత వేఁడిమి చూపకు మింక శశాంక. 93
చం. చక్కెరవింటిరాజ సుమచాపము గైకొని మేరుధన్వివై
నెక్కటివై జయించి తిల నెవ్వరు నీ సము లెంచిచూడ నీ
చక్కనిపాదము ల్దలఁచి సాగిలి మాటికి మానసంబున
మ్రొక్కెద నెక్కిడించు శరము ల్దొనఁ జేర్చి నవేక్షు
చాపమున్. 94
ఉ. రాహుముఖంబునం బ్రతికె రాజల కైరవబాంధవుండు ఘో
రాహవ వృత్తి శూలి నయనాగ్నిహతిం బడి పైఁడిజాడ న
త్సాహముతో జనించి కొనసాగితి వీవును మేనమామతో
నూహ యొనర్పఁ దా సముఁడవో సుమ కార్ముక
మీన కేతనా. 95
మ. కలకుందూపులు నూఱు నేఁటికి రంగద్భృంగ మౌర్వీ ధ్వన
ల్మొరయ న్విల్గొన నేల నీవు జగతి న్మార్గాభిషిక్తుండవై
పలువ న్నీ శుకశారికాది బల శుంభల్లీలకే పాంథులం

దఱుఁ బ్రాణంబు లొసంగుచుండఁ గనియున్ దర్పాంధ
రెట్టింపఁగన్. 96

క. పవనా మలయానిల నిజ
భవనా సన్నిపుడు సత్కృపాబుద్ధని గా
వవనా యబలాళులపై
నవనాహిత బుద్ధిదగు ధుతాఘ్రి పవనా. 97

ఉ. బాలికల న్వియోగినులఁ బాపమెఱుంగక నొంచి యంతనా
భీల కఠీర శైల ఫణిభీషణ దంష్ట్రిల కామిషంబవై
కాలునిపోలెఁ జొచ్చి తిరుగం జవుదెంచియు మమ్ము నేతురా
బాలసమీర మీఱక కృపాకలితాత్మతఁ గావు మేటికిన్. 98

ఉ. జాతికి దూరమై మధుపజాతిఁ దగుల్కొని దర్పకాళియ
ఖ్యాతి వహించి కాంచనము గాంచితి నింతియకా వసంత నీ
రీతి పలాశమండలికిఁ బ్రేమకరంబగు చొప్పు సద్విజ
వ్రాతము లుత్సహించి నను బ్రార్థనసేయుట చిత్ర
మెన్నఁగన్. 99

ఉ. చాల సుజాతిఁ బ్రోచితొ కుజన్మతఁగాంచి చలించకుండు చం
డాలుల నప్పలాశ నివహంబుల డీలుపడంగఁ జేసితో
యేల వసంత మాధవసమాహిత నామము కౌశికాఖ్యచే
వేలుపుఁజేనిఁ బోలఁగలవే జగతీస్థలి ఘూకజాతముల్. 100

వ. అని

క. ఈగతిఁ బలుకుచు నమ్మెల
నాగ మహామోహ జలధి నడుమం దిరుగన్
వేగమె నావ లభించిన
లాగున నొక శారికాలలామం బటకున్. 103

క. చనుదెంచి శాఁ దమాలిక
నని తనపేరుగ్గడించి యబలా ఝా రీ

తిని జంతయేల నన్నుం
బనిచిన నీప్రియునిఁ దెత్తుఁ బ్రియదంబలరన్. 10

చ. అనవిని తత్సభీజనము లందఱు సంతసమంది చూడ న
వ్వనిత తమాలికం బొగడి వాంఛితము ల్సమకూర్చి పోయి
మ్మని యొకలేఖవ్రాసి తనయగ్రమునందిడ వేడ్కతోడఁ గ్రొ
కొని ననుఁగూడవచ్చె నిదిగో నని కీరము శారికామణిన్. 10

క. నమ్మించెను దానున్న క
లమ్మిది యన వాక్షణంబ తమ్మాభరుహ మూ
లమ్మున నున్న నృపాలుఁడు
సమ్మదమునఁ బొదలెఁ గార్యసాఫల్యేచ్ఛన్. 10

వ. అప్పుడు 10

ఉ. మానవభర్తపాలికిఁ దమాలిక వచ్చి నమస్కరించి య
మ్మానిని యున్నజాడఁ బలుమాఱును దెల్లముగాఁగఁ

బలికి - కై

కోనగునంచుఁ బత్రిక నకుంఠితభక్తి నొసంగి నన్మహీ
జాని వినంగఁ దత్సఖుఁడు సంస్కృత వైఖరిఁ జెప్పె
నీ గతిన్. 10

ఆర్యా. ప్రియ ప్రత్యక్షదృష్టభావాప్యస్థిరహృదయా కామినీభవతి
స్వప్నాను భూతభావా దృఢయతి న ప్రియ్యాయం
యువతిః ॥ 10

వ. అట్లు చదివిన 10

క. ఆర్యోదితమగు తత్తా
త్పర్యార్థముఁ దెలిసి రాజు తద్దయుఁ బ్రమదా
శ్చర్యముల తోడ మనసున
ధైర్యము రెట్టింప సుకృతితముఁడై యలరెన్. 11

మ. జితకల్పద్రుమదాన దానవరిపుశ్రీపాద పద్మాంతరాం
చితచేతోలసమాన మానవపతిశ్రేణీ నితాంతాదరా
ర్పిత సౌఖాసన యాన యానకరిణీ శ్రీమల్లతాంగీ మనో
రతిరాజన్యసమాన మానజితకౌరవ్య క్షమాధీశ్వరా ! 111

క. సద్వర్ణనీయ ఘనసం
విద్విశ్రుతచరిత నిఖలవిద్వజ్జనితా
హృద్వాంఛితదాయక భూ
భృద్వరగురుధైర్య జగదభిస్తుతశౌర్యా ! 112

తరళ. సరససత్కవిరాజపోషణ సాధుసూనృతభాషణా
నిరుపమానదయావిభాసుర నిత్యపోషితభూసురా
పరచమూ తిమిర ప్రభాకర భవ్యనవ్య శుభాకరా
సరసిజాతముఖీ మనోభవ సారనాయకవైభవా. 113

గద్య. ఇది శ్రీ వక్కలంక చంద్రశేఖర మహాకవిపౌత్ర
భాస్కరసుకవిపుత్ర విద్వజ్జనవిధేయ
వీరభద్రనామధేయ విరచితంబైన
వాసవదత్తా పరిణయం బను
మహాప్రబంధంబునందుఁ
దృతీయాశ్వాసము.

వాసవదత్తాపరిణయము

చతుర్థాశ్వాసము

శ్రీకర బుధ విభు శుభవిభ
వాకర కరవాల భైరవాఖ్యా పరహ్వా
ద్వీకర పరితాప విదిత ది
వాకర గుణలోల మాధవక్షితిపాలా ! 1

వ. అవధరింపు మనంతర కథాప్రసంగంబు. 2

క. బాల తెలంగంతయును ద
మాలికవివరించి మోక్షమావర రా ర
మాన్యాలస్యము దగదు వృథా
కాలక్షేపమున కేమికారణ మనుచున్ 3

చ. మదకలవాగ్విలాస గరిమంబు నిజప్రీతి మధ్యసీమకున్
ముదమొనగూర్పఁగాఁ బలికి మ్రొక్కుచు శారిక మ్రోలఁ
జేరి వ
న్నదయ మనస్కుఁడై ధరణిజాని తమాలిక పక్షిజాతము
ల్గదియఁగఁ బట్టి దువ్వి కడఁకం దన యక్కువఁ జేర్చె
వేడుకన్ 4

క. శౌరి కటాక్షము గతి నో
శారిక నీరాక మాకు సమకూర్చెఁ గదా
కోరికలెల్లను బద వీ
యూరి కనుచుఁ దత్పరిమితోద్యోగుఁడై 5

వ. అట్లమ్మహీపాలుండు తమాలికా సహాయుండై మకరందుం
డును దానునుఁ గొంతదవ్వేగి చంద్రికామధుపానమత్త చకోర
మత్తకాశిని సంతోషాగమంబును మదన కేళీ పరవశ చ్చోకీ

చూళీభాగ భాగ ఘటిత వికచ విచికల సౌరభ సంపాదన
చాతురీ ధురీణంబును నిశా శశాంక ముఖీ నిశ్వాస నిభంబును
నగు మలయానిలం బధ్వశ్రమం బపనయింపఁ గుసుమపుంజం
బుఁ జొచ్చి ముందటి సతతావగాహన చతుర వనితా కుచ
కుంభ గళిత మృగమద కర్పూర వాసనా వాసిత నీరంబులును
దట ఘటిత స్ఫుట స్ఫటిక శిలా సోపాన తల నిద్రాయమాణ
దుర్జ్ఞేయ రూప శ్వేత పారావత రూపంబులును ఘన సార
తీర భాసుర పులిన తల నినాదానుమేయ మాన రాజహంస
సమూహంబులును సుందరేందీవర బృంద మాధ్వీక నిష్యంద
సేవా పరిభ్రమ ద్భ్రమర విభ్రమాదభ్ర శోభావరంబులునగు
పద్మాకరంబులు దాఁటి యనిల సముచ్ఛలిత వ్యోమ భూమీ
రుహాసిత లతాంత మంజరీ మంజుల పతాకానికర మనోహరం
బులును ననవరత ఘుమ ఘుమాయమాన కృష్ణాగరు ధూప
ధూమాళీక జలధర పటలీ సముద్భూత మురజ గంభీర నినాద
గర్జారవా హూత కృత కావలా గత భుజగ భువహంబులును
నగు ప్రాసాదంబులునుం గడచి తదనంతరంబ, 6

క. భవనందన తుల్యుఁడు వై
భవజిత సురవిభుఁడు పద్మభవనిభ ప్రా
భవుఁడు నృపాలుఁడు తత్ప్రియ
భవనముఁ గాంచెను సుఖానుభవ మలరారన్ 7

సీ. తరళికే తరళయ తలధూప ధూమ సం
ఘాత ముద్యద్గవాక్షస్థలేషు
సహకారమంజర సహకార మంజరీ
మానయ త్యవధియం హాల్ల శేషు

మకరికే మకరికాం ప్రకటయ ప్రియసఖి
వక్షోజ కుట్మలద్వయ తటేషు
కేతకి కేతకీ జాతమూ కల్పయ
మల్లికాలంకృత మంటపేషు
గీ. కుంతలే కుంతలే ప్రజంకింతనోపి
మేఖలే మేఖలే తవమిత్రితాస్తి
యనుచుఁ జతురత భాషించు వనజముఖుల
పలుకులాలించి మతిఁ బొంగి పార్థివుండు 8
మ. కలలోఁ జూచిననాఁటి సోయగము సాక్షాత్కారమై యుండఁగా
వలివేణిం గలకంఠిఁ బద్మకరఁ గల్యాణిం బ్రవాళాధరన్
దళ దిందీవరలోచన న్నవలతా తన్విన్ శశాంకానన
న్గలికిం వాసవదత్త నందుఁ గనియెన్ త్సావల్లభుం డంతటన్ 9
క. వాసవదత్తయు మును దాఁ
జేసిన పుణ్యముల ఫలము చేకూరెఁ గదా
యీ సమయంబుననని కన
కాసనమున నృపతి నునిచి యానందమునన్ 10
క. శ్రీలలిత భాషణములఁ ద
మాలికఁ గొనియాడి సబహుమానంబుగఁ దా
నాలింగనం బొనర్చి మ
దాలస వేషమున నృపతి యండ వసించెన్ 11

మణిగణ నికరము.

ముసిముసినగవులు మురిపము దెలుపం
బ్రినవశరుఁడు తనరసికత నెఱపన్

బిసరుహాముఖి మదిఁ బెనఁగొనుతఱి సి
గ్గెసఁగ విభునిదెస నిటునటు మెలగెన్ 12

ఉ. కాంచన మంచమంచితముగా నపు డిద్దఱుఁ గూరుచున్నచోఁ
పంచశిలీముఖ ప్రదరపాటిత మానసవృత్తిఁ జెంద నే
త్రాంచల చంచలప్రతిభ లవ్వల నివ్వల నివ్వటిల్లఁగాఁ
గాంచుచు నొండొరు ల్ప్రమద గౌరవమొప్పఁగ నుండి
రయ్యెడన్ 13

గీ. సరవి నన్యోన్య మోహాతిశయము కతన
నవమనోభవదశఁ జెంద నలినముఖులు
వారినప్పుడు శిశిరోపచార విధులఁ
దెలుపుచుండంగ నచటికి వెలఁది యొకతె 14

క. చనుదెంచి యోఁ గళావతి
నని తనునెఱిఁగించి యొకరహస్యము రాజా
వినుము వచించెదఁ గడఁకన్
ఘనమతితోఁ జిత్తగించఁగాఁ దగు నెలమిన్ 15

మ. కరుణాసాగర రాజవంశతిలకా కందర్పకేతుక్షమా
వర నీకై వెతఁబొందె నీ చెలియ నేవర్ణింపఁగానోప నీ
శ్వర కారుణ్య విశేషయోగమున యుష్మద్దర్శనానంద మీ
తరుణీ రత్నము పొందె సర్వ శుభముల్ దైవారఁగా
నియ్యెడన్ 16

క. సమయముగా దిప్పుడు కథ
లమితము లెఱిఁగింప నున్నవయ్యా మా భా
గ్యముకతన మీ సమాగమ
మమరెంగాకున్న శక్యమా చెలిఁ దెలుపన్ 17

ఆంధ్రసాహిత్యపరిషత్తు.

అధ్యక్షులు

విమర్శకాగ్రేసర, ఐతిహాసిక సమ్రాట్టు

శ్రీ బండారు తమ్మయ్య

ప్రధాన కార్యదర్శి, కోశాధికారి

అభినవభోజ

శ్రీ దంటు భాస్కరరావు

సహాయ కార్యదర్శి

శ్రీ దువ్వూరి సూర్యనారాయణశాస్త్రి

కార్యనిర్వాహక వర్గ సభ్యులు

1. శ్రీ కోశా శివనాథశాస్త్రి
2. శ్రీ వారణాసి సుబ్రహ్మణ్యశాస్త్రి (బాలవ్యాస)
3. శ్రీ చిలుకూరి పాపయ్యశాస్త్రి (వ్యాకరణ విద్యాప్రవీణ, భాషాప్రవీణ)
4. శ్రీ కాకరపర్తి కృష్ణశాస్త్రి (కవిమూర్ధన్య, ప్రౌఢకవిచంద్ర)
5. శ్రీ. కుందూరి ఈశ్వరదత్తు
6. శ్రీ జయంతి బుచ్చిరామశర్మ
7. శ్రీ చిరువోలు కోటీశ్వరరావు
8. శ్రీ దామెర రాజగోపాలరావు, బి. ఏ.
9. శ్రీ వేదుల రామచంద్రకీర్తి, ఎమ్. ఏ. (ఆనర్సు)
10. శ్రీ ఓలేటి సుబ్బరాయశాస్త్రి (ఉభయభాషాప్రవీణ)
11. శ్రీ కావలి శ్రీరామమూర్తి, బి. ఎ. బి ఎల్.

పత్రికా సంపాదకుడు

శ్రీ కుందూరి ఈశ్వరదత్తు

ఆంధ్ర సాహిత్య పరిషత్ప్రచురణములు

శ్రీ సూర్యరాయాంధ్ర నిఘంటువు

5వ సంపుటము	రు. 15—00
6వ సంపుటము	15—00
7వ సంపుటము	15—00

1-4 సంపుటములు పునర్ముద్రణములు గావింపబడనున్నవి.

ప్రతియొక్కటికి వెల రు 15 లు

కవిజనాశ్రయము

వేములవాడ భీమకవి విరచితము.

పెక్కు పాఠభేదములతోఁ గూడిన వెనుకటి విషయ సూచియుఁ గలిగి తిరిగి తృతీయముద్రణ పీఠికతో ముద్రితమైనది వెల రు 1—50

మాధ్యమిక కారికలు

బౌద్ధాచార్య నాగార్జున ప్రణీతము. కొల్లూరు సోమశేఖర శాస్త్రి విరచిత సుబోధినీవ్యాఖ్యాసహితము మూల్యము రు. 2—50

ఆంధ్రసాహిత్యపరిషత్తు,

కాకినాడ.

Printed by J. Gopalam, B.A.L.T., at Republic Press, Kakinada
Edited by **K. ISWARADUTT**
Published by Andhra Sahitya Parishat, Kakinada.